REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

11-8-67 శుక్రవారం

చెకింగ్ సూపర్ వైజర్
కావాలి
గూడూరు-మద్రాసు, వగైరా లారీసర్వీసు-చెకింగు సూపర్‌వైజర్ కావలెను. వారియోగ్యతలు, కనీస జీతము వగైరాలు యీ క్రింది బాక్సునెంబరుకు వ్రాసేది.
Advt. Box No. 163
Zamin Ryot-Nellore.

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 32

మద్రాసులో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
దిగండి.
★★★
ప్రొప్రయిటరు
మీ మిత్రుడు
కె. లక్ష్మీనారాయణ.

నాగార్జున సాగర్ శిఖర ద్వారాల సమస్య

జలవిద్యుత్‌కమిషన్ అధ్యక్షుడుగావుండిన మహరాష్ట్ర మాజీ చీఫ్ ఇంజనీరువల్లనే అభ్యంతరాలు బయలుదేరాయి!

ముందు ఉపప్రధాని, తర్వాత ప్రధాని నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, కొంతకాలం తరువాతైనా అదనవు ఆర్థికసహాయం ప్రాజెక్టుకు లభ్యమవుతుందన్న ఆశాభావం రాష్ట్రప్రభుత్వానికి కలిగింది.

ఉపప్రధాని మొరార్జీభాయికూడా, పైకి పత్రికా విలేఖర్లువేసిన ప్రశ్నలకు నిర్మొహమాటమితో కఠోరంగా సమాధానం చెప్పినప్పటికీ, ప్రాజెక్టువని స్తంభించిపోయేట్టు చేయబోమని ప్రభుత్వానికి తెలియజేశారట. ఐతే ఇందుకు ఆయనేమీ షరతుకూడా పెట్టారు. ఈ సంవత్సరం ప్రాజెక్టుక్రింద 6 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కలిగిస్తామంటున్నారు కదా, వీరలాగేచేసి మొదటిపంట పండి అదనపు సాగుబడి జరిగిందని నిరూపిస్తే- అంటే అక్టోబరు-నవంబరునాటికి తప్పకుండా అదనపు సహాయం చేస్తామంటూ ఆయన చెప్పారట. ప్రధాని ఇందిరాగాంధీకూడా అక్టోబరు, నవంబరులో ఆర్థిక వనరుల పరిస్థితిని పునరాలోచించి, చేయవలసిన సహాయంకూర్చి పరిశీలిస్తామని చెప్పారు.

కాగితాలమీద ఉత్తరప్రత్యుత్తరాలకంటే వ్యయంగా ప్రాజెక్టును పరిశీలించి నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింది రైతులకు కృష్ణాజలాలలవర్ల హక్కులు పీర్పడిపోతాయని, ఇది ఎగువరాష్ట్రాలైన మహారాష్ట్ర, మైసూరులకు నష్టదాయకమవుతుందని ఆయన సూచించారట. దానాధారంగానే తరువాత మహారాష్ట్రప్రభుత్వం తన అన



తండ్రి పునాదిరాయివేస్తే
తనయ ప్రారంభోత్సవం జరిపింది

మ్మతిని తెలియజేయడమే కాక లీగల్ నోటీసుకూడాయిస్తామని బెదిరించింది.

ఐతే ఈ దశలోనే శిఖరాగ్రద్వారాల 1963 లో ఇచ్చిన తీర్పును ఉల్లంఘించే ఉద్దేశంకాని, రైతులకు-రాష్ట్రానికి కృష్ణా జలాలవిషయంలో కొత్తహక్కులనుపొందాలనే ఉద్దేశంకాని లేదని మహారాష్ట్ర, మైసూరుప్రభుత్వాలకు, ప్రజలకు, కేంద్ర ప్రభుత్వానికి సకాలంలో తెలియజేయలేకపోవడమే మనప్రభుత్వపు ప్రధాన వైఫల్యమని చెప్పవలసివుంటుంది.

అట్లాగే, కేంద్రం నీటిపారుదల విద్యుత్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుపైన మైసూరు ఎసెంబ్లీలో సభ్యులు దుమ్మెత్తిపోసినా, ఆంధ్రప్రభుత్వం కిమ్మనలేదు. డాక్టర్ రావుగారు సవ్యాంధ్రంలోని ప్రధానమైన ప్రాజెక్టులన్నింటికి తండ్రిలాంటివారు కావడమేకాక భారతదేశంలోని ఇతర ముఖ్యమైన ప్రాజెక్టుల కెన్నింటికో ఆయన ప్రగాఢ సాంకేతిక పరిజ్ఞాన ప్రయోజనం లభ్యమైంది. కేవలం ఆంధ్రుడు కావడమే ఆయన చేసుకున్న పాపంలా కనిపిస్తున్నది. ఆంధ్రలో ప్రధానమైన ప్రాజెక్టులున్నాయి కనుక ఆంధ్రుడెవరూ కేంద్ర జలవిద్యుత్‌శాఖతో సంబంధం కలిగివుండకూడదనే వాదన ప్రమాదకరమైనది. దాన్ని హెచ్చనీయకూడదు.

కృష్ణానది నీటివిషయంలో తనవైఖరిని తెలుపకపోవడంలో ప్రభుత్వవైఫల్యం!

దానివలన కలుగగల మహత్తర ప్రయోజనాన్ని తెలుసుకున్నప్పుడు కేంద్రం వైఖరిలో మార్పు అసంభవంకాదని రాష్ట్రప్రభుత్వం, ఇంజనీర్లు మొదటినుండీ ఆశించారు. వారిఆశ నెరవేరవచ్చును.

ప్రాజెక్టు రెండవదశ, అంతకుముందు, డామ్‌పై క్రెస్ట్‌గేట్ల సమర్చడం విషయమై ప్రధానమంత్రి ఢిల్లీలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో, సంతృప్తికరమైన ఒప్పందం కలుగవచ్చునని కూడా ఇక్కడ ఆశాభావం కనిపిస్తున్నది.

ఈ శిఖరద్వారాలకు మొదట అభ్యంతరం చెప్పినవ్యక్తి, ఇటీవలవరకు కేంద్ర జల విద్యుత్ బోర్డుకు అధ్యక్షుడుగానున్న ఒక ఇంజనీయరు. ఈయనీపదవినలంకరించడానికిపూర్వం మహారాష్ట్ర ప్రభుత్వంలో చీఫ్‌ఇంజనీయరుగా వుండేవారట. ప్లానింగ్‌కమిషన్‌కు ఒక ఉత్తరంవ్రాస్తూ ఈ శిఖరాగ్ర ద్వారాల సమర్చినట్లయితే, సమర్చకపోతే, ముందెప్పుడైనా రెండవ దశంటూ మంజూరైతే, అప్పుడు అమర్చడం అసాధ్యమేకాక ఎంతోఖర్చుతో కూడుకొన్నపనవుతుందని, పైగా రెండవ దశమాటయెలావున్నా, మొదటిదశక్రింద చేర్చబడిన 26 లక్షల ఎకరాలకు నీటిపారుదల పూర్తిగా లభ్యంకావాలంటేకూడా ఈ ద్వారాలసమర్చడం అవసరమని, కృష్ణానదిపైగల ప్రాజెక్టుల్లో చివరి రిజర్వాయరు నాగార్జునసాగరమే కనుక, నీటి నిలవకోసం సాధ్యమైనంత హెచ్చుఅవకాశం ఇక్కడే కల్పించవలసిన అవశ్యకత వుందని ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం భావిస్తున్నది. ఏమైనా కృష్ణజలాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 800 టియమ్‌సి అడుగులనీటికి మించి ఉపయోగించుకునే ఉద్దేశ్యం తమకులేదంటూకూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకున్నది. ఐతే, ఏ పరిస్థితులలోనూ హాక్‌జీ మహ్మద్‌ఇబ్రహీం

రెండు వారాలక్రితం శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు హైదరాబాదు వచ్చినప్పుడు విలేఖరులతోమాట్లాడుతూ, ఇలాంటి ఇతర రాష్ట్రాలతో సంబంధమున్న ముఖ్యమైన సమస్యలకు సంబంధించిన వివరాలను తమకు సకాలంలో అందజేసి తమ సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించుకోనడంలేదని తమ విచారాన్ని వ్యక్తంచేశారు. ఢిల్లీలోనున్న ఆంధ్రప్రభుత్వ ఏజంటు, ఢిల్లీకి వచ్చేపోయే రాష్ట్రమంత్రులకు అవసరమైన సౌకర్యాలను కలిగించడంలోనే నిమగ్నమైవుంటారని, అసలు వివరాలను కీలకమైన సమాచారాన్ని ఆయన అందజేయలేక పోతున్నారనికూడా శ్రీ విశ్వనాథ మన్నారు.

మన సమాచారమంత్రిగారు రాష్ట్రంలోపలజరగవలసిన ప్రచారంగూర్చి ఆలోచించడం కానంతమాని, రాష్ట్రం వెలుపల జరగవలసిన సమాచార వితరణగూర్చి ఆలోచించటానడం అత్యంత అవశ్యకం.

—

గూడూరు - నెల్లూరులలో

ఆరోగ్యవంతుడై హైదరాబాదు పోతుండిన ఏ. సి. కి గొప్పవీడ్కోలు

ఆరోగ్యాన్ని పొంది, 10 తేది సాయంత్రం మద్రాసునుండి హైదరాబాద్‌కు పోతుండిన ప్రధానమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి గూడూరు, నెల్లూరు, బిట్రగుంట స్టేషనులలో వేలాదిప్రజలు జైజై ధ్వానాలతో, పుష్పవర్షంతో, ప్రేమాభిమాన శుభాకాంక్షలతో హార్దికమైన వీడ్కోలిచ్చారు. వ్యక్తిగతంగా సుబ్బారెడ్డిగారు ఎందరి హృదయాలను ఎంతగా చూరగొన్నారో, ఆ వ్యక్తిగతాభిమానం ఎంత సుస్థిరంగా నిల్చివుందో నిన్న గూడూరు-నెల్లూరు దృశ్యాలు చూచినవారికి వ్యక్తమవుతుంది. నెల్లూరుస్టేషనులో రైలు కదలబొయ్యేటప్పుడు ఎవరో ఒక వ్యక్తి 'నాయనా' అంటూ బిగ్గరగా బాధితహృదయంతో సంబోధించడం చిన్నవారి హృదయాలను ఆర్ద్రం చేసింది.

గూడూరు స్టేషనుకు నాలుగైదువేల మంది వచ్చారు. ఆ డివిజనులోని అన్ని తాలూకాలనుండి వచ్చినట్లున్నారు. పంచాయితీ అధ్యక్షులు, అభిమానులు, అనుచరులు వచ్చినవారిలో వున్నారు. ప్లాట్‌ఫారం ఆ చివరనుండి ఈ చివరవరకు జనం క్రిక్కిరిసిపోయారు. గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి ప్రత్యేకకృషి చేసినట్లున్నారు. పనుపులేటి సిద్దయ్యనాయుడు, వేమారెడ్డి శ్రీనివాసులరెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, గొట్టిపాటి సుబ్బులునాయుడు, వులి వెంకటరెడ్డి, సి. వి. కృష్ణయ్య, ఎస్. సుందరరామయ్యనాయుడు, రాపూరు-వెలిగండ్ల సమితి అధ్యక్షులు స్టేషనుకు వచ్చినవారిలో వున్నారు.



ఏ. సి. రైలుదిగి, ప్లాట్‌ఫారం అంతా కలయదిరిగి, అందరినీ పలకరించి, కుశల ప్రశ్నలు వేశారు. మా గూడూరు విలేఖరితో మాట్లాడుతూ, తాను ఆరోగ్యంగా వున్నానని, ఇంకా విశ్రాంతి తీసుకోవలసి వుందని, ఐదువారాలపాటు హైదరాబాదులో వుండగలనని శ్రీ ఏ. సి. చెప్పారు. ఏ. సి. నీరసంగా కనుపించినా, ఉత్సాహంగా వున్నారు.

నెల్లూరులోకూడా వారి అభిమానులు అధికసంఖ్యలోనేవచ్చారు. పొదలకూరు వెంకటాచలంసమితి అధ్యక్షులు, గునుపాటి రామచంద్రారెడ్డి -అల్లూరు రామరెడ్డి ప్రఖ్యాత కంట్రాక్టర్లు, హెడ్మాస్టరు రామలింగారెడ్డి వి. ఆర్. హైస్కూలు -కాలేజి అధ్యాపకబృందము, ఇంకా టవునులోని అనేకమందివచ్చారు. ఏ. సి. రైలుదిగి అందరినీ పరామర్శించారు.

బిట్రగుంటలో అయ్యపరెడ్డి తదితర కావలిముఖ్యులు ఏ. సి. ని చూచారు.

—

తిరుగుబాటుదార్ల హడావిడి

హైదరాబాదు సమావేశం: జిల్లాలసంచారం

కాసనసభ కాంగ్రెస్‌పార్టీలోని తిరుగుబాటువర్గం — అంటే, సూకల రామచంద్రారెడ్డి వగైరాలు — హడావిడి, సంచలనం కాస్త ఎక్కువైనట్లేవుంది. ఈ గ్రూపువాళ్ళందరూ గుంపుగా అన్నిజిల్లాలు తిరుగుతారట. ప్రభుత్వవర్గ అధికారదుర్వినియోగం వగైరాలను స్వయంగా పరిశీలిస్తారట. ఇందులో సూకల, పిడతల, అప్పారావు, లక్ష్మీనరసయ్య ప్రఖ్యాత మాజీమంత్రులు, వెంగళరావు వగైరా ముఖ్యులు పాల్గొంటారట. ఇటీవల కేంద్రమంత్రి రఘురామయ్యగారు హైదరాబాదు వచ్చినప్పుడు వెంగళరావుగారు ఏర్పాటుచేసిన అల్పాహారవిందులో వర్గ రాజకీయచర్చలు జరిగినట్లు వార్త. ఈ పీసాపార్టీ సమావేశంలోనో, లేక వేరే సమావేశంలోనో ఏ. బి. ఎన్. పదిమంది సభ్యులు-పాపిరెడ్డిగారితోసహ-కొండయ్యకూడా పాల్గొన్నట్లు, అనంతం సంజీవరెడ్డిగారుకూడా పోయినట్లు ఒకవార్త. మొత్తానికి మధ్యప్రదేశ్ పద్ధతిలో వీరిప్రయత్నాలేవో ప్రారంభమైనట్లేవున్నాయి!

జమీన్‌రైతు

శ్రీ ప్లవంగ శ్రావణ శుద్ధ షష్టి శుక్రవారం 11-8-1967

సోమశిల ఆశలేదా?

ఎప్పటికప్పుడు ఆశలు చిగురింపజేస్తూ, ఆశాభంగాలు కల్గిస్తూ, నెల్లూరు మండలీయులను వేధించుకతింటున్న అనాది సమస్యలలో సోమశిల ప్రధానమైంది. ఇది ఏనాటికీ వచ్చే ఆశకనపడదు; పరిష్కారమయ్యే సూచనా గోచరం కాదు.

ముఖ్యమంత్రి మొన్న శాసనసభలో చెప్పిన దానినిబట్టి నాల్గవ ప్రణాళికలో కూడా సోమశిల చేర్చబడలేదు. కారణం మామూలుదే- ధనలోపం! ఇక ఏ ప్రణాళికలో చేరుతుందో, ఎప్పుడువస్తుందో చెప్పగలిగే వారెవ్వరూలేరు.

సోమశిలకు తీవ్రమైన ఆందోళన ప్రారంభమై రెండు దశాబ్దాలైంది. నాలుగు సాధారణ ఎన్నికలు జరిగిపోయ్యాయి. ప్రతి ఎన్నికలో సోమశిల ప్రచారానికి వుపయోగపడింది. ఒకటి రెండుసార్లు ప్రజలు ఆశపడ్డారు, మోసపోయారు. ఎంతకాలం నిలుపుకోగలరు వారి ఆశలు? వాగ్దానాలకు ఎంతకాలం మోసపోగలరు? ప్రచారాలకు ఎంతకాలం భ్రమించగలరు? అందువల్లే రాజకీయ వాదులకు, అంటే కాంగ్రెస్ వాదులకు, సోమశిల విషయం చెప్పడానికే ముఖం చెల్లకుండాపోయింది. దొంగకు తేలు కుట్టినట్లుగా, నోరుమూసుకొని వుంటున్నారు. ప్రజలూ నిరాశతో, నిస్పృహతో, నిరుత్సాహంతో సోమశిల విషయం మరచిపోవడం మంచిదనుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చింది మళ్ళీ ఈ ప్రస్తావన.

సోమశిలప్రాజెక్టువంటి తక్కువఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్నికూర్చే ప్రాజెక్టు మరొకటిలేదని కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టరు కె. ఎల్. రావుగారే చెప్పారు. అంత సత్ఫలితాన్నిచ్చేప్రాజెక్టు మరొకటి లేదనికూడా రావుగారు వుద్ఘాటించారు. సోమశిలపట్ల వారికి సానుభూతి, శ్రద్ధ వున్నాయి. ఈ విషయం వారు నెల్లూరుకొచ్చినపుడు జరిగిన చర్చలలో వ్యక్తమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రిత్వాన్ని, కేంద్రమంత్రిత్వాన్ని నెరపిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి సోమశిల అవసరమూ తెలుసు; ప్రజల ఆందోళనా తెలుసు. ఇరిగేషన్ శాఖమంత్రిగా శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారికి దీనిని సాధించాలనే పట్టుదల, సాధించగలననే విశ్వాసము వుండినవి. పార్లమెంటుసభ్యుడుగాను, సోమశిలప్రాజెక్టు సంఘాధ్యక్షుడుగానూ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు దీక్షకై కృషి చేశారు. త్రివేది, హాతీవంటి ప్రముఖులు ఈ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. అందరూ దీని ప్రాముఖ్యతను గుర్తించారు. అంగట్లో అన్నీ వున్నాయి, అల్లుడినోట్లో శని వున్నదన్నట్లు; సోమశిలపట్ల అందరికి సానుభూతివుంది; దీనిని సాధించగల పలుకుబడి నాయకులూ నెల్లూరుకు వున్నారు, కాని కార్యరూపం పొందే అదృష్టంమాత్రం సోమశిలకులేదు! ఇంతకంటే ఏమి నంజాయిషీ చెప్పుకోగలం?

సోమశిల తొలిరూపాన్ని, తొలి అంచనాలనుమార్చి, ఖయపు ఖారాలు తగ్గించి, ధనవసతి కలిగినపుడు పెంచుకునే అవకాశముండునట్లు సవరించిన పథకం ఒకటి గూడా ప్రతిపాదింపబడింది. అప్పుడు పదికోట్లరూపాయల ఖర్చుతోనే సోమశిల నిర్మాణానికి అవకాశమున్నది; ఇప్పుడు ఆమొత్తము పెరగవచ్చు. దాని తర్వాత మరొక ప్రతిపాదన వచ్చింది. మద్రాసు నగరానికి సోమశిల రిజర్వాయరునుంచి నీరు సరఫరా చేయునట్లు; ఆ దామాషా సోమశిల నిర్మాణం ఖర్చు మద్రాసు ప్రభుత్వం భరించునట్లు-ఒక సూచన చేయబడింది. ఇది ఎ. సి. సుబ్బారెడ్డిగారి ఇరిగేషన్ మంత్రిత్వ హయాంలో వెలుగులోకివచ్చినా; అసలు ఆలోచన కృష్ణా పెన్నారు బృహత్ పథకంనాటిదే. మొన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారుకూడా శాసనసభలో ఈవిషయాన్ని ప్రస్తావించారు.

సోమశిల ప్రాజెక్టు గతచరిత్రను చూస్తే, మనకై మనం సంపాదించుకోవడంగాని, మన ప్రభుత్వం దానిని మంజూరు చేయడంగాని కలలోని విషయమని తేలిపోతుంది. నాగార్జునసాగర్ పేరుచెప్పి, సోమశిలవంటి ప్రాజెక్టులను సున్నా చుట్టడం జరుగుతున్నది; ఇకముందూ జరగబోతుంది. అటు నాగార్జున సాగరం సిద్ధించావు; ఇటు సోమశిలా రాదు. రెంటికీచెడినరేవడ లైనారు నెల్లూరు ప్రజలు. అందువల్ల మద్రాసునగరానికి నీళ్ళిచ్చే ప్రతిపాదనలోని లాభనష్టాలు, మంచిచెడులు, తదితర అన్ని విషయాలు అన్ని కోణాలనుండి పరిశీలించి, దానిపై ఒక నిర్ణయానికి రావడం మంచిది. ప్రభుత్వస్థాయిలో ఎటూ జరుతుంది; జిల్లాకు సంబంధించి పార్టీ వర్గ రహితంగా ఒక కమిటీ ఏర్పడి; లేక, పాత కమిటీయే పునరుద్ధరణపొంది -నెల్లూరుజిల్లాకు సంబంధించి సంతవరకు ఈ ప్రతిపాదనను సాకల్యంగా పరిశీలించి, తగినవారి సలహాపొంది, ఈ కొత్త మార్గంలో సోమశిలకొరకు ప్రయత్నించడం ప్రయోజనకరంగా వుండగలదేమో చూడవలసివుంది. మద్రాసుతో కలసినప్పుడుతప్ప సోమశిల వచ్చే అవకాశం లేదని, ఆ ప్రాజెక్టువల్ల జిల్లాలోని దక్షిణ తాలూకాలు లాభపడే అవకాశంలేదనే నమ్మకం కలుగుతున్నది.

——

పదికోట్ల రూపాయల వజ్రం!

ఒక వజ్రం కోటిరూపాయలు చేస్తుందంటే నమ్ముతారా? నమ్మండి, నమ్మకపోండి; నిజాంనవాబువద్ద 375 వన్నెల వజ్రం ఒకటి వుందట. వందసంవత్సరాలక్రితమే దీనివిలువ 30 లక్షలని అంచనా అట. ఇప్పుడు పదికోట్ల రూపాయలు చేస్తుందని సంవత్సరక్రితమే మదింపు వేశారట. ఇలాంటి వజ్రాలు, వైఢూర్యాలు ఇంకెన్ని వున్నాయోమరి! బంగారు, బంగారు నగలు సరే బస్తాలు బస్తాలు!! ప్రాసాదాలు, పొలాలు చెప్పనే అక్కరలేదు. విదేశాల నిధుల లెక్క తెలియదు. అలాంటి నిజాం దొరనుకైన ముఖరంజాకు సంవత్సరానికి 25 లక్షల రూపాయల భరణం దొరికట!

ఈ వారం విశేషాలు

ప్రధాని ఇందిరమ్మ ప్రభుత్వానికి ఒక చిన్న ఓటమి సంభవించింది. ఓటమిలో చిన్నదేంది, పెద్దదేంది; ఓటమి ఓటమే! ఈ ఇరవైసంవత్సరాలలో పార్లమెంటులో ఓటమిమెరుగడు కాంగ్రెస్!

ప్రతిపక్షంవాళ్ళు ప్రవేశపెట్టిన సవరణవొకటి పాస్‌అయింది. సవరణకు అనుకూలంగా 91 ఓట్లువస్తే, వ్యతిరేకంగా 89 ఓట్లువచ్చాయి. వెంటనేజరిగిన మరో ఓటింగులో 7 ఓట్ల మెజారిటీతో ప్రభుత్వం గెల్చింది. అంటే బయట షికారుకొడుతుండిన సభ్యులు ఓటింగులోవచ్చి కలసుకున్నారన్నమాట!

ఏమైనా పార్లమెంటులోకూడా కాంగ్రెస్ దివాల్తు నమీపిస్తున్నాయా అనిపిస్తున్నది. లేకుంటే ఏమిటి; ఒకదానివెంబడి ఒకరాష్ట్రం చెయిదాటిపోవడం, పార్లమెంటులోకూడా ప్రమాదకరపరిస్థితికలగడం ఏమిటి? పూర్తిగా గాకపోయినా, విశాలంగా కాంగ్రెస్‌తో పీకిళవించేవారిని దగ్గరకు చేర్చుకొని, జాతీయ ప్రాతిపదికమీద ప్రభుత్వాన్ని ఏర్పరచి, కాంగ్రెస్ నాయకత్వం వహించుటకు సమయంకాదా ఇది? రాగల గడ్డురోజులను ఎదుర్కొని, దేశాన్ని-దేశప్రజలను కాపాడాలంటే కాంగ్రెస్ ఈ ధర్మాన్ని నెరవేర్చకతప్పదు!

, , ,

బెంగాల్, కేరళ, హరియానా రాష్ట్రాల్లో కలగూరగంపపార్టీ ప్రభుత్వాల స్థితి అల్లకల్లోలంగావుంది. అతుకు బ్రతుకు నేరదని సామెత. ఈ పార్టీల అతుకులు కూడా అట్టే కాలం నిల్చేట్టులేదు. నేడో రేపో ఒకరికొకరు జుట్టుజుట్టు పట్టుకొని వీధినపడే పరిస్థితి దగ్గరకొచ్చినట్లే కనబడుతుంది.

పశ్చిమ బెంగాల్‌లో, లెఫ్టుకమ్యూనిస్టు మంత్రులు ఒకటిగా-ముఖ్యమంత్రి ముఖర్జీతోసహా తక్కిన అన్నిపార్టీల మంత్రులు ఒకటిగా ప్రత్యక్షంగా చీలిపోయారు. మంత్రిమండలిలో కొట్లాడుకోవడమే గాకుండ, బహిరంగ వాగ్వాదాలకుకూడా దిగారు. సర్వీస్‌కమిషన్ సభ్యుల నియామకం తదితర సమస్యల్లో ముఖ్యమంత్రి వర్గము- ఉపముఖ్యమంత్రి (లెఫ్ట్‌కమ్యూనిస్టు) వర్గముమధ్య సంఘర్షణ జరుగుతున్నది. రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ మంత్రి రాజీనామా యిచ్చేస్తున్నాడు. లెఫ్ట్ కమ్యూనిస్టులు మధ్యంతర ఎన్నికలు కోరుతున్నారు. తక్కినవారు వ్యతిరేకిస్తున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్‌వాళ్ళు ముఖర్జీకి సహకారమిస్తే, ముఖర్జీ లెఫ్టుకమ్యూనిస్టుల పీడ వదిలించుకోంటాడు. అంత వివేకవంతమైన పనిని కాంగ్రెస్ చేస్తుందా?

హరియానాలో రావు వీరేంద్రసింగ్ ప్రభుత్వం దావుబ్బతుకుల్లో పడిపోయింది. సింగుకు అండగానిలిచి, మొన్నటివరకు వుపముఖ్యమంత్రిగావుండి తొలగించబడిన చాంద్‌రాం ఎదురుతిరిగాడు. అయనతో కూడా 6 మంది వున్నారు. మరో 12 మంది తనతో చేరుతారని అయన ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్‌వాళ్లు వీరేంద్రసింగు మంత్రివర్గాన్ని క్రిందకు తోయడానికి, ఎవరితోనైనా సహకరిస్తామంటున్నారు. 81 మందిగల శాసన సభలో వీరందరూకలిస్తే దాదాపు 50 మంది అవుతారట. శాసనసభను సమావేశపరిస్తే, ప్రతిపక్షాల ప్రభుత్వం వుండడమా వూడడమా అనేది తేలిపోతుంది.

కేరళలో ఆహార సమస్య పెద్దదైపోయింది. ప్రజలందరూ తిరగబడే పరిస్థితి ఏర్పడింది. తప్పంతా కేంద్రం మీదతోసి తప్పించుకుందా మనుకుంటే, అదంతా నంబూద్రిపాద్ ప్రభుత్వానికేవచ్చి చుట్టుకుంది. విద్యార్థులు మళ్ళీ సమ్మె ప్రారంభించారు; అల్లరి చర్యలకు దిగారు; ఒక్కోమంత్రిని పట్టిచూస్తున్నారు; ఇప్పటికి ముగ్గురు మంత్రులకు దావుదప్పి కన్ను లొట్టబోయినంత పనైంది. కేంద్ర ప్రభుత్వంమీద తిరుగుబాటు లేవదీయుండాలని; ప్రజల అసంతృప్తిని ఆవిధంగా మరలించాలని లెఫ్టుకమ్యూనిస్టుల్లో ఒక వర్గం -ఎ. కె. గోపాలన్‌వర్గం -అంటున్నది. అక్కడే తిష్టవేసివున్న సుందరయ్య ఇంకో మార్గం ఆలోచిస్తున్నట్లున్నది. ముఖ్యమంత్రిగా పరిస్థితులను ఎదుర్కోలేక, పార్టీకి పూర్తిగా తలవొగ్గలేక నంబూద్రిపాద్ తికమకలాడి పోతున్నారు. ఇక్కడా ప్రతిపక్షాల మిశ్రమమంత్రివర్గమూ విచ్ఛిన్నమైపోతు-దా అనిపిస్తున్నది.

ఇదీ ప్రతిపక్షాలు అధికారంలో వున్న కొన్ని రాష్ట్రాలస్థితి. కాంగ్రెస్ తెలివిగా, దాకచక్యంగా మెలిగితే రాజకీయంగా లాభం కలుగగల రోజులు!

, , ,

ప్రతిపక్షరాష్ట్రాలస్థితి ఇట్లావుంటే; కాంగ్రెస్ రాష్ట్రమైన గుజరాత్ గతి చూడండి:

మొన్న వున్నట్టుండి ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపక్షస్థానాల్లో కూర్చొని ఆశ్చర్యం కల్గించాడు. అంతకుముందు సౌరాష్ట్ర విశ్వవిద్యాలయ కేంద్రం విషయంలో విభేదాలుకలిగి ఐదుమంది సభ్యులు కాంగ్రెస్‌ను వదిలిపెట్టేశారు. 168 మంది గల గుజరాత్ శాసనసభలో మొదట 93 గావున్న కాంగ్రెస్‌బలం-ఇప్పుడు స్పీకరుతో గూడా 87 అయింది! అంటే దాని బ్రతుకంతా నాలుగు ఓట్లమీద ఆధారపడివున్నదన్నమాట. 36 మంది ఒక్కసారి సంస్థకు నామంపెట్టిన రోజుల్లో, నలుగురిది లెక్కా!

, , ,

అధికారము, పదవీ వ్యామోహం దగ్గరకు వచ్చేవరకు కాంగ్రెస్‌వాళ్ళే మేలనిపిస్తారు - ప్రతిపక్షాలవారితో పోలిస్తే!



మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను పగబట్టి గద్దెదింపిన ఆడకూతురు, గ్వాలియర్ రాజమాత శ్రీమతి విజయరాజ సింధీ

కాంగ్రెస్ అధికారం ఎక్కువై, ఎక్కువకాలమై మత్తుఎక్కిపొయ్యారు! ప్రతిపక్షాలవారు అదిలోనే ప్రాకులాడుతున్నారు; కీచులాడుకుంటున్నారు!


మధ్యప్రదేశ్‌లో మొత్తం 32 మంది మంత్రులు ప్రమాణ స్వీకారాలు చేశారు! 15 మంది క్యాబినెట్ మంత్రులు, 8 మంది స్టేట్ మంత్రులు, 9 మంది వుప మంత్రులు. ఎక్కడైనావుందా ఇంతసంఖ్య? దీనితోనే వెలిబడింది 'ఎస్. వి. డి' అనే సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గం!

మిశ్రామంత్రివర్గాన్ని పడదోయడంలో చూపిన పట్టుదలను, ప్రజ్ఞను; మంత్రివర్గ నిర్మాణంలోకూడా చూపింది నాయకురాలు గ్వాలియర్ రాజమాత శ్రీమతి విజయరాజ సింధీ. ఈ విజయరాజమ్మ అసాధ్యురాలే!

, , ,

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ఠలేవాడంట! "మీరు నన్ను నా బంధువులను అవమానపరచారు. నా ఆరోగ్యాన్ని దెబ్బతీశారు. సంఘంలో నా పరువు తీశారు. కాబట్టి పరిహారంగా 21 వేల రూపాయలు ఇప్పుకోండి" అంటూ ముఖ్యమంత్రి సాదిక్, తదితర కొందరు కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వాధికార్లమీద హైకోర్టులో సివిల్‌సూట్ ఒకటి వేశాడట! బాగుంది గదా పరువు!

——



పోగో అనేది ఇద్దరు మనుషులువెళ్ళే ఆకాశం బాక్సీ అమెరికాలోని బెల్ ఏరోసిస్టమ్స్ కంపెనీ తయారుచేసిందిది. నయాగరా జలపాతంమీద పరీక్ష దృశ్యం ఇది. ఈ బాక్సీ అనేక రకాల పనులకు చాలా ఉపయోగం.

లోకవృత్తం
లోక సంచారి

ఒకరిసాయంతో తనస్థితిని భద్రపరచుకున్నది-
ఆ ఒకరి వైరి మైత్రిని పొందింది-
జిపా ఈచరిత్ర ఒక వింతదృశ్యంకాదా?

నాజర్ త్రోవకువచ్చాడు. ఇజ్రాయిల్ వశ్యమాసియాలో ఒక ప్రభుత్వం. దాని స్థిరత్వాన్ని కదిలే ప్రయత్నం చేసేది లేదు. ఈ గర్జయానికి అరబ్ రిపబ్లిక్ వచ్చింది.

ఐశే ఆల్జీరియా -సిరియాలు గెరిల్లా యుద్ధాలుగావింది ఇజ్రాయిల్ రాజ్యాన్ని తిప్పులుపెట్టే సూచనలు చేసినవట. ఇక మీద అటువంటి ప్రతిపాదనలకు నాజర్ అదరించడు.

మంది పాఠం నేర్చుకొన్నాడు. సోషలిస్టయిన నాజర్ సోషలిస్టు దోరణిగల ఇజ్రాయిల్ సాయంతోనే అరేబియాలో సోషలిస్టు మార్గాన్ని వ్యాప్తిచేయగలడు. అట్టి ప్రయత్నంలోనే ఇరాక్, సిరియా సీమలు కలిసిరాగలవు. ఆల్జీరియా అల్లంత దూరానవుంది యిచ్చే నలహాలను విని సిరియా తక్కాలంగా పెడదారి తొక్కినా త్వరలో మేల్కొంటుంది.

రష్యా ప్రభావం యిదంతా.

రంగంలోకి పాపసింది దూకవద్దని రష్యా అరబ్బులకు తెలియజేసింది.

వీల్నాంలో వీమి జరుగుతున్నదో వరిశీలింది నాజర్ నెమ్మదిగలవాడై వుండవలసినది.

రష్యా వద్దన్నాయాడి శృంగభంగం పొందిన అరబ్బులను ఓదార్చేటప్పటికి సమయం వట్టింది.

ఇజ్రాయిల్ – అరబ్బీ సీమలమధ్య సామరస్యం కుదిరితే అమెరికా – రష్యాలు రెండూ సాయపడగలవు. ఈ సాయం తమ ప్రతిష్ఠ, వలుకుబడులకోసం ఆ రాజ్యాలు చేయగలవు. ఇదిదంబర రహస్యం.

' ' '

పశ్చిమాసియారంగంలో యుద్ధం మళ్లీ రాకూడదని అమెరికా – రష్యాలకు నిశ్చయమైన అభిప్రాయం కలిగినప్పటి, ఆవల చైనా ప్రమాదాన్ని గుర్తించి రష్యా -ఇపాక్ సీమలు పొత్తును వచ్చినవి. కొంతకాలంగా ఈ ప్రయత్నాలు సాగిన చైనం చదువరులెరుగుదురు.

ఇపాక్‌లో అమెరికా ఆశ్రయాలు కొన్ని వున్నవి. అది పోయినరోజున రష్యా స్వాధీనం చేసుకునివుండిన నాలుగు జాపానీదీవులను తిరిగి యిస్తానని వల్కింది. అందువలన ఆ తగాదా వదలివేసి విగిలిన విషయాలలో రష్యా -ఇపాన్లు కలసి వర్తించడానికి ఒప్పందం కుదిరిందనవచ్చును.

గత కొలది సంవత్సరాలుగా ఇపాక్ -రష్యాలమధ్య ఆర్థిక సంబంధాలు వృద్ధికి వచ్చినవి. వ్యాపారం ఎక్కువైనది. రెండు రాజ్యాలు కలిసి ఆ దూరప్రాచ్యాన ఒక వైమానిక సేవానంస్థను నడుపుతున్నవి. సైబీరియాలో విశేషంగా ఇపాక్ శక్తి వహించవలెనని రష్యా కోరుతున్నది. అక్కడ కావలసినవి చాలా పెద్ద పారిశ్రామిక గిలయాలు. వ్యయివేట్ కాపిటలిస్టుల పెట్టుబడిదాలదు. ఐహళా ఇపాక్ కంపెనీలు రష్యా వ్యభుత్వపు కంపెనీలు సహకరించవలసి వస్తుండేమో?

ఇపామకు రష్యా అయిల్ (చమురు) నవ్వయి దే స్తా న న్న ది. అరబ్ అయిల్ వస్తుండెను గనుక ఇపాక్ ఈ వ్యవహారంపై ధ్యానం వుంచలేదు. మొన్నటి గొడవతో రష్యానుంచి పైప్‌లైన్‌ద్వారా అయిల్ పొందడమే క్షేమకరమని ఇపాక్ భావిస్తున్నది.

సైబీరియా అటవీ సంపదను, బైకాల్ సరస్సువద్దగల ఉద్యోగాలు రాగి సంపదను వినియోగించడానికి 900 కోట్ల రూపాయల పెట్టుబడికావలెను. ఓడరేవులను, ఓడలను నిర్మాణం చేయడంలో ఇపాక్‌సాయం రష్యా కవసరమైనది.

ఆ ప్రాంతంలో అమెరికా కంపెనీలు కూడా ఒకటి రెండు కాంత్ర సాయపడడానికి ఎంతవరకుపిలుస్తుందో మున్ముందు వరిశీలిస్తారేమో? లేదా ఇపాక్‌ద్వారా అమెరికా ఎంత్రైనా, ఎవరికీ తెలియకుండా సాయవడవచ్చును.

వ్యవహారం ఇపాక్ అమెరికాతో ఒక విధంగా అనేక పరిశ్రమలలో భాగస్వామి. ఇది జగద్విదితం. అట్టి ఇపాక్ సాయాన్ని రష్యా ఆసేక్షిస్తే పీమవుతుందో ఊహించవచ్చును. —కొరవ 11వ పేజీలో



ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇటీవల మద్రాసును వచ్చిన అమెరికన్ ఉపాధ్యాయుల బృందాన్ని కలుసుకొన్నారు. ఇండియాలో అమెరికన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (యు ఎస్ ఫ్) దక్షిణ ప్రాంతీయ అధికారి డాక్టర్ వి. ఎన్. రావు (ఎడమనుండి రెండవవ్యక్తి) శ్రీ గిరిగారికి స్వాగతంచెప్పి అమెరికన్ టీచర్లను వారికి పరిచయము గావించారు. ఈ ఉపాధ్యాయులు భారతదేశంలో రెండునెలలు పర్యటించారు.

మనదేశ సమస్యలు-
ప్రధాని రోగనిదానం: ప్రతిపక్షాల వైద్యం

మన ప్రధానమంత్రికి వైద్యంలో ప్రవేశమున్నట్టున్నది. మన రాజకీయ శరీరపు రోగనిదానం అమి చక్కగా చేయగల్గినది. దేశాన్ని యిదుర్కొనే సమస్యలను వరిశీలించినతర్వాత కాంగ్రెస్‌పార్టీని పునఃతేజోవంతంచేయడం అవసరం అని అమె వల్కినది. అక్షరలక్షలీయవచ్చును ఈ నిజాయితీమాటలకు! ఈ శీర్షికలో ఎన్నోవర్యాయాలు, కాంగ్రెస్‌మహానంస్థలో జీవంఅనేది తిరిగి రాకపోతే, దీక్ష అనేది రన్పించక పోతే, దేశాన్ని ఆనంస్థ గుప్పిట్లో పెట్టుకోజాలదని, మా వ్యాఖ్యలో నూదించివుంటిమి.

ఈవిషయంలో మాకూ ప్రధానికీ ఒక అంశంలో తేడావున్నది. అమె అవసరం అన్నతావున అత్యవసరం అని మేమంటాము.

కాంగ్రెసునెదిరించేవక్షాలన్నీకలిసి కాంగ్రెస్‌వలెనే తయారవుతున్నవి. అందుకే నుందరయ్యకంతకోవం!

దోషం కాంగ్రెస్ నిర్మాణంలోలేదు. అందులోకిదూరిన జనంలోవున్నది. వారిని కదిమి, నిజాయితీకాంగ్రెస్‌వారిని యువజనమండలినుంచి దానిలోనికిరప్పిస్తే ఆ నంస్థలో చైతన్యం మళ్లీవస్తుంది. కాని ఆ పిల్లిమెడలో గంటకట్టేదెవరు?

' ' '

నదీజలాలవిషయంలో మన ప్రధాని అవలంబించినవైఖరి ప్రశంనీయం. యుద్ధాలకుదిగిన రాష్ట్రాల ముఖ్యులను తిట్టికిరప్పించి అమె వీదోఒకతీర్పుచెప్పించి వంచుతుంది. ఆ తీర్పు ఒక శానవబద్ధమైన వరవడిలోవుంటుంది.

ఎందుకంటే వ్రస్తుతం ఈ వహిల్యాన్ను అందరు కాంగ్రెస్ వారు. కేంద్రంలో కాంగ్రెస్ వున్నదిగనక వీదోఒక విధాన ఈ సమస్య వరిష్కారం కావచ్చును. కాని ఈ జగడమాడే రాష్ట్రాలలో ఒకటిగాని రెండుగాని కాంగ్రెసేతర ప్రభుత్వాలను భవిష్యత్తు గైకుంటే? అప్పుడుకూడా యిప్పుడు కేంద్రమిచ్చే తీర్పుకు అవిధ్దులై వుండదగిన రీతిని ప్రస్తుతం ఉదయించిన ఈ నదీజలాల వరిష్కారానికి పూనుకోవడం సరియైన మార్గం.

' ' '

మన ప్రధాని వచ్చే కాలవేసింది జాతీయవభుత్వంవట్ట!

వారం వారం
తన్నీరు దిగ్మూర్తి

కాంగ్రెస్ పార్టీ నెదిరించేవారికుండే జ్ఞానం కాంగ్రెస్‌పార్టీకి ఇంతటి దురవస్థలో కూడా లేకపోవడం శోచనీయం. కాంగ్రెస్ వ్యతిరేకులందరూ– కుడి, ఎడమ కలిసి– ఒక కార్యక్రమంమీద ఒవ్వందానికి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దాని సారాంశమేమి? దుష్పరిపాలన మినహాయింది, రమారమి కాంగ్రెస్ కార్యక్రమాన్ని కొన్ని మార్పులతో అ వక్షాలు స్వీకరించగలవు.

కాంగ్రెస్ ఇన్నాళ్లూ చేసిందేమిటి? వర్గ వ్యర్థరాకుండా, వర్గ పామరన్యం పేరిట ద్రిందివర్గాల నణచకుండా, వర్గాలన్నిటికీ నంతృప్తికరంగానూ (అంటే కొంతవరకు అనంతృప్తికరంగానూ అనికూడా అర్థం) కార్యకలాపం సాగిస్తూ కాంగ్రెస్ నెట్టుకవచ్చింది. వరిపాలనలో చెడుగులు లేకపోతే, విదేశీసాయంమీద ఆధారపడి వర్తించకపోతే కాంగ్రెస్‌రాజ్యం మరి వదికాలాలు పాటుసాగేది. దేశంలోని కుడి-ఎడమ వక్షాలన్నీ కాంగ్రెస్‌లోకే ప్రవేశించి అందులోనే తమ వాగ్యుద్ధాలు చేసుకుంటూ వుండేవారు.

ఎవ్వడు పరిపాలన అన్నవ్యవస్థ పోయిందో, విదేశీసాయం స్థానంగుమ్మరిస్తే

—కొరవ 11 వ పేజీలో

RAMCO సిమెంటు రేకులు

అతిశ్రేష్ఠమైనవి

⊕

—. స్టాకిస్టు :—

యం. పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట – నెల్లూరు

వింజమూరు గ్రామపంచాయతి పనులకు
టెండరు నోటీసు

వింజమూరు గ్రామవంచాయతీ కార్యనిర్వాహక అధికారిచే దిగువ నుదహరింపబడిన వనులకు సీల్డు టెండర్లు కంట్రాక్టుదార్లవద్దనుండి 19-8-67 సాయంకాలము 4 గంటలలోగా తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు వనివేళలు కాలములో అడిగితెలుసుకొనవచ్చును.

వనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1. నడిమివూరు పార్కులో రేడియోరూము నిర్మింది అభివృద్ధిచేయుట	రూ. 1500	రూ. 37-50
2. వెలమ బజారురోడ్డుకు మెటలు, గ్రావెలు వేయుట	రూ. 1700	రూ. 42-50
3. నడిమివూరు వడమటిబజారు మొదలు గ్రావెలు వేయుట	రూ. 1750	రూ. 43-75
4. పాతవూరు నందుపీధులకు గ్రావెలువేయుట	రూ. 500	రూ. 12-50
5. పాతవూరు మెయిన్ బజారుకుమొదలు గ్రావెలువేయుట	రూ. 4500	రూ. 112-50
6. యర్రబల్లిపాలెం వీధులకు గ్రావిలవేయుట	రూ. 1000	రూ. 25-00

—ఎన్. రాధాకృష్ణారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ అధికారి, వింజమూరు గ్రామవంచాయతి.

★★★ గూడూరును జన్మధన్యం జేసిన ★★★

ధర్మరాజస్వామి తిరునాళ్ళ

పేడుకల వివరాలు : నమ్మకాల నిదర్శనాలు

"బింకే కారతం బినాలి
తింతే గారెలు తినాలి"

అన్నారు పెద్దలు.

ఈరోజుల్లో, నాగరికత కాగాబలిసిన యీరోజుల్లో మెనూ గారెలు తినడం మాన లేదుగాని; కారతం బినేవారి, లేదా కారతం బినే ఓపిక వున్నవారి సంఖ్య బహు తక్కువైపోయింది; ఆహారకరువు, అధికధరలు వచ్చిపడ్డాయి కాబట్టి గారెలు తినడం అనేదికూడా సామాన్యుడికిదూరమై పోయిందనే చెప్పాల్సివుంటుంది.

మన ప్రాచీన గ్రామీణ జీవితంలో సామూహికంగా కారత కాగవకాదులు బినడంఅనేది వొక భాగంగా వుంటూ వుండేది సామాన్యానికి హృదయ రంజకంగా వుండే ధోరణిలో పైకం అది బరుగుతుండేదనేదానికి కార్యాణంగానే గూడూరు ధర్మరాజుల తిర్నాళ్ళను పేర్కొనవచ్చు. ఎప్పుడో మొదటిసారిగా 1806వ సంవత్సరంలో యీ వుత్సవాలు బరిగాయట. అప్పట్నుంది వ్యతి 18 సంవత్సరాలకు గూడూర్లో క్రమం తప్పకుండా యివి బరుగుతుండేవని పెద్దలంటుంటారు. మనకరంవారికి తెల్సి 1932లో వొకసారి, 1949లో మరొకసారి బరిగాయి. ఆ తర్వాత ఈ 1967 సంవత్సరంలో బరిగాయి.

మొన్న జూలై 9 తేదినుంది ప్రారంభమై 31 తేది దాకా గూడూరు ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాలు 21 రోజులు విశిష్టంగా బరిగాయి.

ఈ బ్రహ్మోత్సవాల వుద్దేశ్యం—ఒక్కొక్కరోజు వొక్కొక్కపర్వం దొప్పున మహాభారతంలోని 18 పర్వాలు ప్రదానీకానికి వుత్సవరూపంలో బాగ వెల్లడయ్యేటట్లు చేయడమే. అయాపర్వాల్లో అయా వేషాలు, అలంకారంతో దృశ్యరూపంలో ప్రతిపర్వాన్ని కళ్లముందు చిత్రించేటట్లుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. దేవస్థానంవద్ద బ్రహ్మాండమైన పందిరివేసి, వివిధరకాల విద్యుద్దీపాలంకరణలతో

****
*** మా ప్రత్యేక విలేఖరి ***
*** సమీక్ష ***
****

చూసేదానికి 'వైకుంఠం'గానే తయారు చేసారు. రోజూ అభిషేకాలు, అర్చనలు, హోమాది కార్యక్రమాలు బరిగాయి.

కమిటీలు — సభ్యులు

గూడూరులో గ్రామదేవతగా 'ద్రౌపది'ని కొలుస్తారు. 'ద్రౌపది అగ్నినుండి వుట్టిన దేవత' కాబట్టి శక్తిగాకూడా కొలుస్తారు. మామూలు బ్రాహ్మణ వుత్సవాల్లాగకుండా, ఇందుకై ప్రత్యేకంగా అగ్నికుల క్షత్రియులే వుత్సవాల్లో పూజారులుగా వుంటారు. మొన్నటి ఈ జాతర-తిర్నాళ్లల్లో అగ్నికుల క్షత్రియులైన శ్రీ వూటారి పాపయ్యగారే వూజలు వగైరాలకు అధ్వర్యం వహించారు.


దేవస్థాన మేనేజింగ్‌ట్రస్టీ అయిన శ్రీ వేమిరెడ్డి రామరామవరెడ్డి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎ. ఎల్. నరసింహయ్యగారు తొలుత యీవుత్సవాల నిర్వహణకు చందాలకోసంగా కార్లకు బలవంతబట్టుకొని తిరుగారు. వార్లకు ఇద్దరేసి దొప్పున మొత్తం 60 మందితోకాబోలు వొకవుత్సవ కమిటీకూడా ఏర్పాటుచేశారు. అందులో పేర్లు చాలవున్నాయికాని, కడకు శ్రద్ధగా పనిచేసినవారు—పి. రన్నయ్య, తుమ్మూరు లక్ష్మయ్య, బండి రాధాకృష్ణారెడ్డి, గండవరం రాధాకృష్ణారెడ్డి వగైరా 7, 8 మందిమాత్రమే కనపడ్డారు. బొమ్మిరెడ్డి రమణారెడ్డి, సిద్దారెడ్డి వెంకట్రామిరెడ్డివ. వీరాదులుకూడా కొంతశ్రద్ధ చూపుతూవచ్చారు.

చందాలు — వుభయాలు

కమిటీ ఏర్పాటు తర్వాత చందాల వసూళ్ళు అన్నారు. పట్టీలోమాత్రం అందరూ ధారాళంగా చందాలు వేశారు. తీరా డబ్బుచెల్లించవచ్చినరికి చాలమంది జారుకున్నారు. అంతపెద్ద గూడూరు పట్టణంలో, అంతమంది మారాజులున్నా ఐదువందలరూపాయలు యిచ్చినవారు యిద్దరే— శ్రీయుతులు నన్నపరెడ్డి కృష్ణారెడ్డి, పొన్నలూరు కోటారెడ్డి, ఐదువందల తర్వాత వసూలైన పెద్ద మొత్తం రెండువందల మాత్రమేనట. రెండువందలిచ్చినవారు పదిమందికంటే మించలేదట దీన్నిబట్టి చూస్తే గూడూరు వారికి దైవభక్తి సంగతేమోకాని, దైవభీతికూడా వున్నట్లులేదు. ఎట్టయితేనేం అంత పెద్ద గూడూర్లో చందాల రూపంలో వసూలైన మొత్తం 14 వేలరూపాయలు మించలేదట.

ఇదిగాక ఆ 21 రోజుల వుత్సవంలో వొక్కొక్కరోజు వొక్కొక్కరి వుభయంగా

—కొరవ 8 వ పేజీలో



గూడూరు ధర్మరాజస్వామి తిరునాళ్లలో ఉత్తర గోగ్రహణం నాటిదృశ్యం- అర్జునుడు అవులను మందోలుటకు రథములో వెల్తున్నాడు.
(ఫోటో: పి. వి. సుబ్బారెడ్డి బి. ఎ., బి. ఎల్.)

రసాయనిక ఎరువుల ప్రసక్తిలేకుండా అధికోత్పత్తిని సాధించవచ్చు!

భూసారాన్ని పెంపుజేసే సరసమైన సులభమార్గం

ఈమధ్య స్కాట్‌లెండ్‌లో బరిగిన అంతర్జాతీయ భూవిజ్ఞానశాస్త్ర ప్రవీణుల సమావేశంలో అలహాబాద్ యూనివర్సిటీ అధ్యాయులు శ్రీ ఎన్. ఆర్. ధర్‌గారు భూసారాన్ని అభివృద్ధిచేసేదానికి అవలంబించాల్సిన సయమైన సులభమార్గాలను గూర్చి కొన్ని అనక్తికర విషయాలను వెల్లడించారు.

శ్రీ ధర్‌గారు 'సాయిల్ సైన్సు'కు సంబంధించి పెక్కు పరిశోధనలు కొన సాగిస్తున్నారు. నేల సత్తువమీద అయన సాధించిన పరిశోధనా ఫలితాలు ప్రపంచ స్కాట్‌లెండ్ సభలో విశదంచేశారు. అయన మాటలు పూర్తిగా కొత్తవిగాక పోయినా, వొక నూతనమార్గం గోచరిస్తున్నదనే అంగీకరించాలి. అయన ప్రసంగిస్తూ—మామూలు రసాయనిక ఎరువుల తోలికి అతిగాపోకుండా కొన్ని చిట్కాలతో అధికోత్పత్తి సాధించవచ్చు—అనిచెప్పారు.

నత్రజని లేదు (వరిచేనైతే గడ్డి వరవాలి) మొదలైన పైర్లకంకులు కోసినతక్షణమే కాని, తర్వాతగానీ సిరుపెట్టి కొంత కామన్ పాస్ఫేటు లేక బేసిక్‌స్లాగ్‌ను (ఉక్కుకర్మాగారాలనుంది త్రోసివేయబడిన మడ్డి-ఇందులో నున్నం 'కాల్షియం కార్బనేటు' 72.32 శాతం; కాన్వరికామ్లం 3.06 శాతం; ఇనుము 'ఐరన్ ఆక్సయిడ్' 17 శాతం వుంటుంది) చల్లి దున్ని వేరే పైరుపెడితే మూడునెల్లకు బొప్పాగిప్పా గడ్డిగేదం పూర్తిగాకుళ్ళి భూమి సహజంగా పారవంతమై రసాయనికఎరువులతో ఎక్కువప్రమేయంలేకుండా పైర్లకు కావల్సిన నత్రజని, కాన్వరం, పొటాష్, సున్నం — [illegible] లభ్యమవుతాయి అని అయనచెప్పిన ప్రధానాంశం.

కటక్‌లోని కేంద్ర వరి పరిశోధనా కేంద్రంలో ఈ బేసిక్‌స్లాగ్‌ను వరిపైరుకు వేయగా దిగుబడి 6 నుండి 14 శాతం వరకు పెరిగింది. ఈ ఎక్కువ దిగుబడి

శ్రీ ఆల్తూరు కోటారెడ్డి బి. ఎస్‌సి.

బేసిక్‌స్లాగ్‌లోవున్న సున్నంవల్లగాకుండా అందులోవున్న కాన్వరం, మాంగ్ల అపార పదార్థాలవల్లనని శాస్త్రజ్ఞులు తేల్చిచెప్పారు. కేవలం పైర్లకుగాకుండా సేంద్రియ వుపదార్థాలకుకూడా వేసిచూశారు. ఈ బేసిక్ స్లాగ్‌ను సేంద్రియవుపదార్థాలైన వరిగడ్డికి, పశువులఎరువుకు, ఇదుగ కాంపోస్టుకు కలిపితే గడ్డిలో 6 శాతం, పశువులఎరువులో 10 శాతం, ఇదుగకాంపోస్టులో 14 శాతందాకా ఎరువు వృద్ధిఅయినట్లుకూడా స్థూలంగా తేల్చారు.

ధర్‌గారు మరోవిషయంకూడా చెప్పారు. వచ్చీరాయల్లను ఈ కామన్ ఫాస్ఫేటువేసి దున్ని పైర్లుపెడ్తే రసాయన నిరవు నత్రజని లేశమైనా వేయకుండా పంటలు పుష్కలంగా పండించవచ్చునని అన్నారు. ఇది అవరణయోగ్యమైతే ఒక విప్లవాత్మకమైనమార్పే వస్తుందిమరి!

కుళ్లనిఎరువులు వేస్తే చిత్తనాలు సరిగా మొలకెత్తవు

సామాన్యంగా ఎరువువేస్తే తూడు సారవంతమై నేలలోని నెమ్మును వదిలవర్చి మొక్కలకు పోషకపదార్థాలను అందిస్తా

—కొరవ 8 వ పేజీలో



ఇటీవల హైదరాబాదులో అంధ్ర వదేశ్ దాన్యోత్పత్తిదార్ల మహానభ జరిగింది. గవర్నర్ శ్రీ చేగిరెడ్డి కాశిరెడ్డి వుపన్యసిస్తున్నారు. వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ప్లానింగ్‌మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, వుద్‌కార్పొరేషన్ మాజీచైర్మన్ శ్రీ బి. వి. పాయ్ ఆసీనులైవున్నారు.

THE CANARA BANKING CORPORATION LIMITED
(Estd: 1906)
Regd. office: UDIPI
Adm. office: MANGALORE

"MY BANK"

It is better to give away than to lend, and it is about the same that costs.

—

In matters concerning money. NEVER BE A BORROWER NOR A LENDER—

Evidently the best course is to be a bank depositor.

When you are a bank Depositor

† Your money is always behind steel-bars.
† Your money is insured at our cost,
† Interest rates on deposits do not fluctuate,
† Your money instantly repaid in whole or in parts when-ever you ask,
† For safety and security, be a depositor - do not carry cash - make payments through bank cheques.

But, especially if you love instant, accurate banking transactions and services come to us—That is how every body calls, The Corporation Bank,

"MY BANK"

Our Nellore Office:
Lal Bungalow, 16/526 Kasikala Agraharam, Trunk Road, NELLORE.

—K. Ramadas Nayak.
General Manager.

పల్లెల వార్తావళి

- కావలిలో పెద్దపెద్దచోరీలు పెరిగిపోతున్నాయి— పాత పదివేలు చోరీగాక; కొత్త పదివేల గుడ్డల దొంగతనం!
- వెంకటాచలం సమితి సమావేశంలో ప్రశ్నోత్తర పవనాలు!
- జూన్, జులై నెలల జీతాలురాని పొదలకూరు సమితి ఉపాధ్యాయులు గోడుగోడువుమంటున్నారు!
- జిల్లాలో రెండుదిగజారి, క్రొత్తగా ఒక హైస్కూల్ వెలసింది!
- ఉలవపాడు సమితిలో ఆర్పిన దీపాలను వెలిగించిన కొత్త అధ్యక్షుడు: ఉపాధ్యాయులహర్షం: బి. డి. ఓ. బిరుసు

కావలి చోరీ

అదేమిటో కావలిలో ఇటీవల పెద్ద చోరీలు ఎక్కువైపోయాయి. ఆమధ్య డాక్టరు పాన్నూరు వెంకటరామయ్య సోదరుని ఇంట్లో 10 వేల రూపాయల విలువజేసే అస్తి దోరగ్రస్తమైంది. పోలిస్ కుక్కలను పిలిపించాలని, అచూటీ తియాలని అనుకున్నారు. కుక్కలూరాలేదు; అచూటీ దొరకలేదు.

ఇటీవల శ్రీ ఎండ్రవల్లి కోటీశ్వరరావు ఇంట్లో మమూరైన మొత్తాన్నే దొంగల మొహాన పెట్టుకున్నారు. అయనా రిపోర్టు చేశాడు. ఇంతవరకు అంతులేదు.

ఇక మాదవది మొన్న 6 తేదిరాత్రి ట్రంకురోడ్డులోని రామకృష్ణ శిల్కు ప్యాలెస్‌లో దాదాపు 10 వేల రూపాయల గుడ్డలను దొంగలెత్తుకొనిపోయారు. పాపం! సోమవారం వుదయం మామూలుగాపోయి అంగడి తలుపులు తెరిచారు. ఏముంది? ర్యాడల స్సీ ఖాళీ! పెర్లిన్లు, నైలాన్లు, పెరీకాట్లు... ఒక్కటేమిటి విలువైన వస్త్రాలతానులన్నీ అంతర్ధానమయ్యాయి. క్యాష్‌బాక్సు వగులగొట్టారుగాని, పోస్టుబిళ్లలుతప్ప అందులో పైసాలు లేవు. తాములు వ్రాసుకోడానికైనా వని కొస్తాయని కాబోలు, అ బిళ్లలనుకూడా ఎత్తుకొని పోయారట! అంగడి స్వంతదార్లు తమ ధర్మాన్ని తాము నిర్వర్తించారు—పోలిస్ రిపోర్టుచేశారు. అ రిపోర్టులో ఏ రకం ఎన్ని తానులు పోయింది, వాటి విలువ ఎంతైంది వుదహరించారు. మొత్తం నష్టం రూ 10315-00 లని పేర్కొన్నారు.

వరునగా పెద్ద చోరీలు జరగడం, ఒక్కటీ అంతుదొరక్కపోవడంతో కావలి పౌరులు భయాందోళితులై పోయారు. పోలిస్ అశక్తతమీద అవ్యాజ నైరాశ్యం వ్యాపించింది. తమ అస్తిపాస్తులకు రక్షణ ఇవ్వగలదనే విశ్వాసమూ నశిస్తున్నది. కావలి పోలిస్ ఈ చోరీలను తమ ప్రతిష్టా నమస్యగా తీసుకోవాలి! దొంగలను, చోరగ్రస్తమైన ధనకనక వస్తువులను పట్టుకోవాలి!! కావలి పౌరులకు కంటినిండా నిద్రపోయే అదృష్టం కల్గించాలి!!! —ఒ.వి.

వెంకటాచలం సమితి

ఇటీవల జి. ప. లో తప్ప, సమితుల్లో ఎక్కడా గొడవలు గలకాల నంగతి పోనిండి, ప్రశ్నోత్తర సంవాదాలుకూడా వున్నట్లు వినబడడంలేదు. ఎవరు ఎక్కడ అధికారంలో వుంటే కంతశోషతప్ప వారిని అడిగే లాభంలేదని గమ్ముగుండిపోతున్నారు. కటువంటిది—అవసర సమయాల్లో ఎటు మొగ్గినా, తక్కినప్పుడు వుభయ మిత్రుడుగా మెలగాలనే అకాంక్షగల శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారి వెంకటాచల సమితి సమావేశంలో మొన్న 7 తేది నులివెచ్చని ప్రశ్నోత్తర పవనాలు వీచాయి! మల్లారు, చెర్లోపాళెం ప్రెసిడెంట్ల ప్రశ్నలు అజెండాలో వుండినందువల్లనేమో, ఇటీవల ఎప్పుడూ రానంత మంది సభ్యులు హాజరయ్యారు. కనువర్తిపాడు అధ్యక్షుడు, బహుశా ఆ సమితిలో ప్రతివక్షనాయకుడు అనదగిన శ్రీ నల్లం రెడ్డి చంద్రారెడ్డి స్వల్పవ్యవధి ప్రశ్నలతో తగులుకున్నాడు. సమితి అధ్యక్షుడు దశయ్య తక్కువైనవాడా?— హుషారుగానే జవాబులు చెప్పాడు. అవాబులివ్వడంలో అధ్యక్షుడు— వి. డి. ఓ. పోటీలు వద్దారా అనిపించింది! మడమ నూరు—కనువర్తిపాడు అధ్యక్షుల వాగ్వాదం ఖాన్తవీనికూడా కల్గించింది. లోక్‌నాథ్‌లో, శాననసభల్లో లోపిస్తున్న పార్లమెంటరీ డెమోక్రసీ, వెంకటాచలం సమితి సమావేశంలో ప్రతిబింబించింది!

ఇంతకూ ప్రశ్నలేమంటారా? ఏముంటాయి సమితుల్లో? —అయ్యా! విత్తనాలు ఎక్కడకొంటున్నారు? ఎవరినవద్ద కొంటున్నారు? అవ్వి లెవరికి ఇచ్చారు? ఏమాత్రం వసూలు జేశారు? ఎవరిని అడిగారు? ఎవర్ని అడగలేదు? ఇంతకంటే ఏముంటాయి!జీవర్మవనక్తి కూడావద్దిన్నట్టే!

ఈ మాత్రమైనా ఉప్పకారంలేకుంటే, సమితి సమావేశాలెందుకూ అనిపించింది.

—ఒ. వి.


పొదలకూరు గోడు!

పొదలకూరు సమితిలోని ఉపాధ్యాయులలో అందోళన, అసంతృప్తి ఎంత గాఢంగా వ్యాపించివుందో ఆ సమితిలోని జీవర్మనుండివచ్చిన అసంఖ్యాక పత్రికలు చాటుతున్నాయి.

ఒక ఉపాధ్యాయుడంటాడు: "వట్టి కూడు తిన్నమ్మకు మొగుడు అలవి తెలియదన్నట్టు, ఒకటో తేది వచ్చే వరకు

—కొరవ 12 వ పేజీలో

ధర్మరాజులు తిరునాళ్ల : మరి రెండు చిత్రాలు



గూడూరు ధర్మరాజస్వామి తిరునాళ్లలో ఉత్తరగోగ్రహణం. అర్జునుడు గోవులను మలదోలుకొని రథంలో వెళ్లిపోతున్నాడు.



21 అడుగుల పొడవుగల బ్రహ్మాండమైన అగ్నిగుండాన్ని దీక్షాపరులయిన భక్తులు తొక్కుతున్నారు.

కుంచరగాలు 'లోకలిస్ట్'

వార్తాఖండికలుమాత్రమే!

విచిత్రమైన దొంగతనం!

గతశనివారంనాడు కావలి నెల్లూరు బృందావనం కాంక్రీట్‌హోటల్ ముందు వొక మక్తావురం గ్రామరైతు నడిచివస్తున్నాడు. సరిగా అ ముసిదగ్గర, ముందుగా వొకతనువచ్చి తన గడ్డానికి అతని చేతిని తగిలించాడు; సరిగ్గా అ సమయంలో తన వెనుకనే మరొకతనువచ్చి గుద్దుకున్నాడు; తనవ్రక్కగా అదేసమయంలో మూడవఅతనుఒకడువచ్చిగతుకుతట్టుకొని వడ్డట్టుగా రోడ్డుప్రక్కనవడ్డాడు. పావం యీరైతు 'అయ్యోవడ్డావే' అని వాలివడి వెళ్లిపోయాడు. ఇదేమిటి వొక్కతడవగా ముందొకరు, వెనుకొకరు, వ్రక్కనొకరు తనమీద వడ్డమేమిటి అనే అనుమానం అరైతుకు కలగనేలేదు. వదడుగులువేసి ఎందుకో కేకు చూదుం దామా అని! ఏముంది? వున్నడబ్బుకొట్టేశారు!

విత్రంగా వుందికదూ యాదొంగతనం!

కస్తూరిదేవి విద్యాలయం హెడ్‌మిస్ట్రెస్ ఇంట్లో వడ్డదొంగలనంగతి గతవారం చదివారు. కస్తూరిదేవి విద్యాలయం యివతల్నే దర్గామిట్ట పోస్టాపీసు వ్రక్కనే కొత్తగాకట్టిన శ్రీ బత్తెన వెంకటకృష్ణారెడ్డిగారింట్లో కిటికిక్కమ్మలు వంచేసి దొంగలోవల వ్రవేశించాడుకాని, వీరువా, గీరువా తాకకుండా వొక్కవస్తువు, కసీనం వొక్క వస్తువైనా తీసుకొనిపోకుండా వెళ్లిపోయాడు! ఆశ్చర్యంగానే వుందికదూ! తామలో దొంగలెక్కువయ్యారు.

* * *

వ్రభుత్వఖర్చా నా దివాలా తీసిందనడానికి తార్కాణం— అపీసు తీకతత్తేలకు మీనమో, ఖర్చుచేయమని నర్దివిశేష్ యిస్తే తప్ప ట్రెజరీల్లో బిల్లులు పాసుచేయొద్దని వ్రభుత్వవుత్తర్వు అట! జీతాలుతింటూ వని బాటాలేకుండా కూర్చోవడమేనా యిక మన వ్రభుత్వాపీసుల వద్ద!

నైట్ కాలేజి బాధలు

దీటీలు ఎక్కువయ్యేకొద్దీ వి. ఆర్. కాలేజీలో సీట్లు యొక్కువచేయుడం మామూలైపోయింది! సీట్లిచ్చేకొద్దీ అందర్నీ నైట్ కాలేజీలోకి తోయడం యెక్కువైంది. నైట్ కాలేజీఅంటే కేవలం వ్రభుత్వోద్యోగులుగావుండేవారికోసంగా నిర్వహించబడేది. కాని నెల్లూరు వి. ఆర్. కాలేజీలో మాత్రం రెక్కమొడేవన్లతో సీట్లిచ్చినవారి నందర్నీ ఈ నైట్‌కాలేజీలో కుక్కుతున్నారు. పేరుకు వుద్యోగస్తులుగా వుండేవారుమాత్రం ఒకరిద్దరు!

అయితే ఘనతవహించిన మన ఆంధ్ర వ్రభుత్వం ఒక రూలు పాసుచేసిందట. ఏమని? వగటికాలేజీల్లో చదివేవారికితప్ప, నైట్‌కాలేజీల్లో చదివేవారికి అర్డతీతం వగైరా సౌకర్యాలులేవట! ఇకమీ నర్దివిశేషాలున్నానరే నైట్‌కాలేజీవారికి ఆ సౌకర్యం లేదట! వ్రభుత్వం పాసుచేసే కొన్ని అర్డరులుయున్నంతే వొక్కోసారి వ్రభుత్వమున్నాడే అన్పించదు!

అరవభాష ముందంజ

మొన్నీమధ్య 'లోకలిస్టు' మద్రాసులో మనియార్డరు చేయవల్సివచ్చి ఎం. ఒ. పారం తీసుకోగా ఆశ్చర్యంతో గుండెలు కాదుకోవల్సివచ్చింది! అరవ కాపీలో అక్కడ ఎం. ఒ. పారాం ముద్రించబడివున్నాయి. అరవం, ఇంగ్లీషుతప్ప మరో

—కొరవ 11 వ పేజీలో

60 యేండ్లకు పైగా
ప్రఖ్యాత ఔషధము
జమ్మివారి నివర్‌క్యూర్
చిర్రల యొక్క నివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్. మద్రాస్-4.
గమనింపు:- ప్రతినెల 6-వ తారీఖున మా డాక్టరు గారు ఉదయం 9 నుండి 12 గంటలవరకు.
అజంతా హోటలు
ట్రంకురోడ్డు — నెల్లూరులో
పిల్లలను పరీక్షచేసి సలహా ఇస్తారు.

వాడండి—జమ్మివారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా" లేనైన సుఖవిరోచనానికి,
"హూకో" కక్కాయ దగ్గుకు,
"నూట్రోటోన్"—శీర్ణానికి మంచి టానిక్.

నెల్లూరు వార్తావళి
విశ్వకర్మ

హోటల్ రేట్లు— విద్యార్థుల ఆందోళన

హోటళ్లలో భోజనం, ఫలహారాలరేట్లు అందుబాటులోకూడా పెరిగిపోతున్నాయని, వాటిని తాము భరించలేమని, కావున వాటిని 1964 సంవత్సరం రేట్లకు తగ్గించి, ఆగస్టు 15 తేది మొదలుకొని అమలు జరపవలసిందని, లేనిపక్షంలో తాము శాంతియుత వుద్యమానికి పూనుకోవలసి వుంటుందని, విద్యార్థులు హోటల్ అసోసి యేషన్ అధ్యక్షుడికి ఒక నోటీసు జారీ చేశారు. దాని నకళ్లను కలెక్టరుమొదలు ముఖ్యమంత్రివరకు, శాసనసభ ప్రతిపక్ష నాయకులకు పంపారు. అందులో 1961-63, 64-66, 1967లో హోటళ్లలో వివిధపదార్థాల రేట్లు వివిధంగా వుండినది పేర్కొంటూ, 1961తో పోలిస్తే రెట్టింపు అయ్యాయని నిరూపించారు.

విద్యార్థులు ఒక కరపత్రంకూడా వేశారు. అందులో పోరాటపు పిలుపు ధ్వనిస్తున్నది. నెల్లూరులో హోటళ్ల మీద ఆధారపడిన విద్యార్థులసంఖ్య రెండు వేలని పేర్కొన్నారు.

రేట్లైతేమో పెరిగిపొయ్యాయి. మధ్య తరగతివాడికి ఎగిరినా అందకుండా పెరిగి పొయ్యాయి. హోటళ్ల భోజనంతో పిల్లలను చదివించడం మామూలు జరుగుబాటున్న కుటుంబాలకు సాధ్యంకాకుండా పోయింది. అందువల్ల హోటల్ రేట్లు పెరిగి పొయ్యాయని విద్యార్థులు ఆందోళనచెందడంలో అసహజత్వమేమీలేదు. వారు రేట్లు తగ్గించమని కోరడంలోకూడా తప్పులేదు.

అయితే ఈ సమస్య కేవలం హోటల్ యజమానుల దురాశవల్లనేనా, లేక ఇతర కారణాలుకూడా వున్నాయా అనేది నిష్పాక్షికంగా, రాగద్వేషరహితంగా, సాకల్యంగా పరిశీలించవలసిన అవసరమున్నదని మేము అభిప్రాయపడుతున్నాము. నిత్యజీవితావసర వస్తువుల ధరలన్నీ పెరిగాయి, పెరుగుతున్నాయి. హోటల్ పదార్థాలరేట్లు 1961 నుండి పరిసగా ఇద్దారు. బాగుంది. అదేవిధంగా నిత్యజీవితావసర వస్తువులరేట్లు, హోటల్‌వాళ్లకు అవసరమైన వస్తువుల ధరలుకూడా పరిశీలించడం సముచితంగా వుంటుంది. చక్కెర, మైదా, రవ్వ, గోధుమలు -ఇవీ హోటల్ వాళ్లకు కంట్రోలుధరకు సరఫరా కాబడే వస్తువులు. కంట్రోలుధర అని పేరేగాని, వాటిధరా ఎంతగా పెరిగిపోయింది? గోధుమధర గత సంవత్సరం వున్నట్లు ఈ సంవత్సరంవుందా? చక్కెరధర గత మాసంలో వున్నట్లు ఈ నెలలో వుందా? మినుములు తూము గత సంవత్సరం ఆగస్టులో 60 రూపాయలైతే, ఈనాడు 115 రూపాయలు! చిల్లరగా మినపపప్పు కిలో 3 రూపాయలు! అట్లనే కందిపప్పు, తక్కిన అన్ని పప్పులూను. కాఫీగింజల ధరా పెరిగింది. మంచి బియ్యం శేరు రూపాయకు తక్కువలేదు. ఈ విధంగా రెండింతలుగా ఏ వస్తువుధర పెరగలేదు? ఇదంతా హోటల్ యజమానుల పక్షంగా 'వకాల్తా' తీసుకొని వాదించడం కాదు, ప్రతి సంసారికీ నిత్య జీవితంలో అనుదినం ఎదురవుతున్న అనుభవం.

ఈ ధరల సమస్య అనేది ఒక విషవలయంగా తయారైంది. ఈ ధరలు ఎట్లా అదుపుకువస్తాయో, ఎప్పుడు అదుపుకు వస్తాయో తెలియని అయోమయస్థితి. ప్రతి ఒక్క సామాన్యుని జీవితమూ దావలేక చితికడంగా వుంది. అందువల్ల హోటల్ రేట్లు విషయంలో ఈ సాధకబాధకాలనుగూడా గమనించవలసి వుంది. వీటిని పరిగణనకు తీసుకొని, అప్పటి రేట్లకంటే కొంతకు కొంతైనా తగ్గించేదానికి వీలుంటే మో హోటల్ యజమానులతో ప్రత్యక్ష సంప్రదింపులద్వారా ప్రయత్నించడం బాగుంటుంది. కలెక్టరుగారు మధ్యవర్తిగా తక్షణం ఈ సమస్యను చేపట్టి, ఇరువురి ప్రతినిధులను సమావేశపరచి, చర్చలు జరిపి సామరస్య పరిష్కారానికి పూనుకోవడం అవసరం. విద్యార్థులు తొందరపడకూడదు; యజమానులు మూర్ఖం వహించకూడదు; కలెక్టరుగారు ఆలస్యం చేయకూడదు.

యజమానులు ఈరోజు సమావేశమవుతున్నారట. విద్యార్థులతో మెలగడం, సివృతో మెలగడమేననేవిషయాన్ని యజమానులు గుర్తించగలరనుకుంటాము. సంప్రదింపులకు, సామరస్య పరిష్కారానికి అనుకూలంగావుండటకు విద్యార్థులు ఆగస్టు 15 అనే షరతును వుపసంహరించు కోవడం బాగుంటుందని ప్రత్యేకంగా విజ్ఞప్తిచేస్తున్నాము.

బదలీ రద్దు?

ఆర్. టి. ఓ. శ్రీ శేషపిళ్ళెగారి బదలీ రద్దుఅయినట్లేనా? ఇంకా వుత్తరువులు రాలేదుగాని, దాదాపు రద్దుఅయినట్లేనని వూహింపబడుతున్నది. వీరిబదులువేసిన శ్రీ వుల్లారెడ్డిగారు అక్కడ రిలీవ్‌అయినా, చార్జితీసుకోడానికి ఇక్కడకు రాకపోవడం-ఈబదలీ రద్దయినదనడానికి నిదర్శనంగా భావింపబడుతున్నది.

శేషపిళ్ళెగారి మార్పు రద్దుగావడం సంతోషదాయకమైన విషయం. ఓవర్ లోడును అరికట్టడంవల్ల, ప్రయాణీకులు సీట్లు దొరకక యాతనపడిపోతున్నారు. జిల్లాఅంతటా గగ్గోలుగావుంది. తక్షణం అదనపుసౌకర్యాలను కల్గించకుంటే, ఆర్. టి. ఓ. గారు ప్రజల ఆగ్రహానికి గురి యవుతారు. ఆ విషయాన్ని వారు గమనించగలరని ఆశిస్తాము.

డాక్టర్ల బదలీ

టి. బి హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టరు ఏ. వి. రామచంద్రారెడ్డిగారు, రాష్ట్ర వైద్యశాఖాధికారి కార్యాలయంలో క్షయవిభాగం ఎ. డి. ఎం. ఎస్. గా నియమింపబడి, మొన్ననే హైదరాబాదు పోయారు. వారిబదులు సూపరింటెండెంటుగా ఇంకా యెవ్వరూ నియమింపబడలేదు.

డాక్టరు రామచంద్రారెడ్డిగారి హయాంలో క్షయాసుపత్రి ఒక సుందరమైన రూపాన్ని పొందింది; రోగులకు సాదర ఆశ్రయమైంది; 174 గా వున్న పడకలు 264 కు పెరిగాయి. రామచంద్రారెడ్డిగారు అందరితో, అన్నిరకాలవారితో, అన్ని వర్గాలవారితో, అన్నిపార్టీలవారితోకూడా చాకచక్యంగా మెలగి, రంజకులయ్యారు. రామచంద్రారెడ్డిగారు నెల్లూరుకువచ్చి ఐదేళ్లయింది. మార్పు అభిలషిస్తుండినారు. అందువల్ల వారిని మరవలేకపోతుండగా, వారి మార్పుకు సంతోషిస్తాం.

* * *

పేదసాదసుకూడా సిఫారసులతో నిమిత్తంలేకుండా ఆదరంగాచూచే పెద్దాస్పత్రి డాక్టరు పి. మధుసూదనశాస్త్రి (M-8-)ని నరసారావుపేటకు మార్చారట. సమర్థులైన సర్జనుగా ఆస్పత్రిలోను, బయటకూడా శ్రీ శాస్త్రిగారు మంచిపేరుదెచ్చుకున్నారు. అటువంటి డాక్టరు బదలీ నెల్లూరుకు-అందులో పెద్దాస్పత్రికి-నష్టదాయకమే.

మంత్రి రామస్వామి

సాంఘిక సంక్షేమశాఖామాత్యులు శ్రీ జరిగె రామస్వామి 8 తేది నెల్లూరుకువచ్చి హరిజనబాలికల వసతిగృహంలో సంఘోష్టిని, 9 తేది కోట సమితి -హరిజనవాడలలోపాల్గొని, వాకాడు-విద్యానగర్ సంస్థలను చూచి తిరుపతికి పోయారు. తిరుగా రేపువచ్చి దినసెలవుకు రుకు పోతారట.

సైన్సుటీచర్ల సంఘం

16 తేది సి. ఎ. యం. హైస్కూలులో జిల్లాలోని సైన్సుటీచర్ల సమావేశం జరిగింది. డి. ఇ. ఓ. శ్రీ ఎ. నాగభూషణరావుగారు అధ్యక్షత వహించారు. సైన్సు విషయాలకుసంబంధించిన స్వేచ్ఛావేదికగా ఈసంఘం పనిచేస్తుందట. అన్ని స్కూళ్లలో సైన్సు బోధనను అభివృద్ధిపరచే మార్గాలను అన్వేషించడంకూడా ఈసంఘ లక్ష్యాలలో ఒకటి.

ఈ సంఘానికి జె. పి. జేసుదాస్ (సి. ఎ. ఎం. హైస్కూలు) అధ్యక్షుడుగ; సి. శేషగిరిరావు (సెంట్ పీటర్సు), ఎన్. గోపాలన్ (కోట), ఆర్. రాధాకృష్ణయ్య (దొనకొండ)-ఉపాధ్యక్షులుగ; బి పాండురంగం (ఆర్. ఎస్. ఆర్-నెల్లూరు) కార్యదర్శిగ; బి నాగరాజకుమారి (చెన్నవల్లిపాళెం) ఉపకార్యదర్శిగ; ఏ. సూర్యనారాయణయ్య (సైన్సుటీచర్సు వర్క్‌షాప్-నెల్లూరు) మెంబరుగా ఎన్నుకోబడినారు.

ఈ సంఘ నిర్మాణంలో శ్రద్ధాసక్తులు ప్రదర్శించిన అమెరికన్ పీస్‌కోర్ వలంటీర్లు డేవిడ్‌బెల్, జేమ్సు ఒ. రూకేగారలు కూడా సమావేశంలో ప్రసంగించారు.

11 వేలు చోరీ!

చిన్నబజారు రాజా కేఫ్‌యజమాని రాజా మణి ఇంట్లో 8 తేది 11 వేల రూపాయల రొక్కం చోరీపోయింది!

ఈ హోటల్‌లో నెలరోజులక్రితం సర్వర్‌గా చేరిన సుబ్బారావు, ఆ వుదయం వణతులవారివీధిలోని రాజామణి ఇంటిలోని మిద్దెమీదిగది శుభ్రంచేయడానికి పోయాడని, ఆతనికార్యగదితిసి తాళాలు అక్కడే పెట్టేసిపోయినట్లు, ఆ గదిలోని గోడ బీరువాలో చేసంచిలోవుండిన వుండిన 11 వేల రూపాయల రొక్కం అదృశ్యమైనట్లు తెలుస్తున్నది. పెట్టిన తాళాలు పెట్టినట్లున్నాయని, సంచీ పెట్టినచోటే వున్నదని; డబ్బు, సదరు సుబ్బారావుమాత్రం అదృశ్యమయ్యారని యజమానివల్ల తెలుస్తున్నది. ఈ సుబ్బారావుని కడపజిల్లా వుల్లంపేట అట. అతను పరారు కావడంతో, ఆ డబ్బు అతనే అపహరించివుంటాడని అనుమానింపబడుతున్నది.

సిమెంటుధర— సోమయాజులుగారి నిశిత పరిశీలన

సివిల్ ఇంజనీరు శ్రీ ఎస్. సోమయాజులుగారు సిమెంటు ధరలనుగూర్చి ఒక వివరణ వ్రాశారు-

అమ్మేవూరు	ఫ్యాక్టరీనుండి దూరం	చిల్లరధర
కోవూరు	162	రూ 9-79
నెల్లూరు	165	10-24
ఇందుకూరుపేట	171	9-80
గూడూరు	189	9-89

దీనినిబట్టి ఈ ధరలను నిర్ణయించేవారు ఎంతగుడ్డిగా, అన్యాయంగా నిర్ణయిస్తున్నారో విశదమవుతుంది. నెల్లూరు కంటే 24 మైళ్లు దూరమైన గూడూరు ధర బస్తాకు 35 పైసలు తక్కువకావడం; 6 మైళ్లు ఎక్కువదూరమైన ఇందుకూరుపేటలోకూడా 44 పైసలు తక్కువకావడం అన్యాయంకాదా? కోవూరు, గూడూరు, ఇందుకూరుపేట వీటన్నిటినీ కలిపినా, సిమెంటుఖర్చు నెల్లూరంత వుండదు. అలాంటప్పుడు ఈ ధరల వ్యత్యాసంలో నెల్లూరు ఎంత నష్టపోతున్నదో ఆలోచించండి.

ఇప్పుడైనా ఈ గుడ్డి నిర్ణయాన్ని సవరించి, నెల్లూరుకు న్యాయం కల్గించమని కోరుతున్నాము.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి (8½ క్వి.)		480-00
బి. కె. ఎం.	,,	420-00
దొంగసంబర్లు	,,	410-00
తెల్లకేసర్లు	,,	400-00
గరికెలు	,,	400-00
పుల్లకేసర్లు	,,	380-00
ఎర్రకేసర్లు	,,	380-00

—తరువాయి 12 వ పేజీలో

తల్లిని కత్తితోపొడిచి తాటాకులేసి తగులబెట్టి పారిపోయిన తనయుడు!

ఇదేం కాలమోగాని, మనుషులకు విపరీతబుద్ధులు పుడుతున్నాయి. మానవులు దానవులై పోతున్నారు. పద్మిశపాయిలుగా తయారవుతున్నారు. ఆస్తులకోసం చంపుకోవడం, ఆవేశంలో హత్యలు చేసుకోవడం కొత్తేమీకాదు. అదీ అన్నదమ్ముల మధ్య, భార్యాభర్తలమధ్య, లేక పరాయివారిమధ్య ఈ వైష్యమ్యాలుంటాయిగాని; తల్లిదండ్రులను కొడుకు చంపడమనే ఘాతకకృత్యం అసాధారణమైనది.

అమధ్య కావలిలో కాబోలు తండ్రిని కొడుకు చంపినదారుణ సంఘటన విషయం విన్నాం. ఇప్పుడు కోవూరు తాలూకా కామన్నపాళెంలో; తల్లినే, నవమాసాలు మోసి కని అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసిన తల్లినే; కొడుకు కత్తితోపొడిచి, పొడవడమేగాకుండా ఆమెను తాటాకులేసి తగులబెట్టి పరారైపోయిన కసాయికథను వింటున్నాము.

దురదృష్టవంతురాలైన ఆ తల్లి పేరు కోడూరు కమలమ్మ. వయస్సు 50 ఏండ్లు. ఆ తల్లిని చిత్రవధచేసిన ఆ సుపుత్రుని పేరు పుల్లారెడ్డి. ముగ్గురు బిడ్డలతండ్రి. దుర్వ్యసనాలకు లోనై, దారితప్పినమనిషి. ఎప్పుడూ అమ్మను డబ్బులకు బాధించేవాడు. ఒకేకొడుకు కావడంవల్ల ఆమే ఇస్తుండేది. ఆరోజు- 5 తేది- అడిగాడు. ఆమె లేదన్నది. అంతే; కత్తితీసుకొని ఆమె ముఖాన పొడిచి, తాటాకు లేసి ఆమెను తగులబెట్టి, పారిపోయాడు. ఈ దారుణ సంఘటన జరిగినప్పుడు ఇంట్లో ఎవ్వరూ లేరు. కమలమ్మ భర్త, అంటే పుల్లారెడ్డి తండ్రి, బాలకోటారెడ్డి పొలంపోయి వుండినాడు. పుల్లారెడ్డిభార్య అతని దుర్వర్తనకు రోసి మానంరోజులక్రితమే కాబోలు తల్లిగారింటికి పోయింది. పొడిచి, తాటాకులేసి తగులబెట్టేసరికి కమలమ్మ పెద్దగా అరచిందట. చుట్టుప్రక్కలవాళ్ళువచ్చారు; ఆమెను నెల్లూరు పెద్దాసుపత్రికి తీసుకొనివచ్చి చేర్పించారు. ఆమె 10 తేది రాత్రి హాస్పిటల్‌లోనే ప్రాణాలు విడిచింది- ఈ వివరాలన్నీ పోలిస్ సేకరించిన వర్తమానం వల్ల తెలిసినవి.

పుల్లారెడ్డిమీద ఇం. పి. కో. 302 క్రింద కేసు రిజిష్టరు చేయబడి, కోవూరు పోలిస్ దర్యాప్తు చేస్తున్నది. పుల్లారెడ్డి పరారీలోనే వున్నాడట. —మా వి.



శతాయుష్మాన్‌భవ!

గుంటూరుజిల్లా నిడుబ్రోలువాసి, కళాకాలదాత, గంభీర హృదయుడు, పెద్ద మనిషి- అన్నిటికీ మించి 'జమీన్ రైతు' స్థాపనాది శ్రేయోభిలాషి శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారి షష్ట్యబ్ది పూర్తిమహోత్సవం 10 తేది నిడుబ్రోలులో శాస్త్రీయంగా, గొప్పగా జరిగింది.

నాయుడుగారికి శతాయువును, ఇంకా అనేక సంస్థలకు దాతకాగలట్టి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని సర్వేశ్వరుని ప్రార్థిస్తూ, వారికి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

పి. వి. రమణారెడ్డిగారి

టెలిఫోన్ మార్పు

నెల్లూరు అడ్వొకేటు, గవర్నమెంటు ప్లీడరు శ్రీ పి. వి. రమణారెడ్డిగారి టెలిఫోను నంబరు మారింది. వారి కొత్త నంబరు

668

గమనించ గోరుతాము.

ప్రకటన

తెడ్డుపాడు కాపురస్థుడు గోనుగుంట సుబ్బరామయ్య అను అతను నన్ను దత్తత తీసుకొని వ్రాతముకూడ వ్రాయించి రిజిష్టరు చేసినాడు. ఆయన తాలూకు ఆస్తి నాకు సంక్రమించియున్నది. ఆయనకు వృద్ధాప్యమువల్ల మనస్థిమితములేకుండా వుంటున్నాడు. ఆ ఆస్తిని ఎవరైనా కొనినయెడల అది చెల్లనేరదని యీ నోటీసుద్వారా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు,
—గోనుగుంట సుబ్బరాయుడు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. S. 135 of 51 E. P. 14 of 61

అరవపల్లి రంగనాయకులు — డి. హో.

నర్రా హనమయ్య — జె. డి.

డి హో. తరఫు షెడ్యూలు: గుంటూరు డి. చీరాల సబ్ డి. లో చేరిన స్వర్ణ గ్రామంలోని జె. డి. తాలూకు ఇప్పుడయి వేలం కావలసిన స్థిరాస్తి వివరం: డి. నె 540/2 కు వూ. 18-7-0 శిస్తుగల యె 9-84 ట్లలో యె 1-25 ట్లకుహద్దులు: [తూ] గంగవరపు కోటయ్య భూమి [ద] క్కారపాటి సుబ్బయ్య భూమి [ప] గంగవరపు కోటయ్య భూమి [ఉ] నర్రా రంగమ్మ భూమి యీహద్దులలో ఎ 1-25 ట్లు మాగాణిసర్కారు పాట రూ. 1000 లు. వేలం వాయిదా 21-8-67 తేది.

— వెలగపూడి వెంకటరత్నం,
డిక్రీహోల్డరు వకీలు.

మునిసిపల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి— నెల్లూరు, గూడూరు పట్టణాలు స్తబ్ధంగా వున్నాయి!

ఎంతోకాలంనుండి ఎదురుచూస్తున్న మునిసిపల్ ఎన్నికలు ఎట్టకేలకు వస్తున్నాయి. ప్రజలు— నెల్లూరు, గూడూరు పౌరులు— మరొక ఎలక్షన్ తతంగాన్ని చూడబోతున్నారు.

అక్టోబరు 1 తేదినాటికి కొత్త కౌన్సిళ్ళు అధికారస్వీకారం చేయాలికాబట్టి, సెప్టెంబరు 28, 29 తేదులనాటికైనా ఎన్నికలు పూర్తికావలసివుంటుంది. ఆ తేదీలలో పోలింగు జరగాలంటే ఆగస్టు నాల్గవ వారంలో— అంటే పోలింగుకు ఒక నెల రోజులముందు— నామినేషన్లు దాఖలుకావలసివుంటుంది. అనధికారికంగా తెలుస్తున్న సమాచారాన్నిబట్టి; ఎలక్టొరల్ రోల్సు ప్రకటన ఆగష్టు 15, 16 తేదులలోను, నామినేషన్లు 24 తేదీ వుండవచ్చునంటున్నారు. నేడో రేపో ఎలక్షన్ కార్యక్రమ ప్రకటన వెలువడవచ్చు.

24 తేది నామినేషన్లంటే, ఇంక పన్నెండు రోజులేనన్నమాట! ఇంత సమీపానికివచ్చినా ఇటు నెల్లూరులోగాని, అటు గూడూరుగాని ఎలక్షన్ వాతావరణమేలేదు, ఆ కదలికలేదు, ఆ సంచలనమేలేదు. ఎన్నికలనుగూర్చి అనుకునే వారుకూడా కనబడడంలేదు; అంతా స్తబ్దంగా, చప్పగావుంది. జనానికి జనరల్ ఎన్నికల అలుపు తీరలేదా? జిల్లారాజకీయ ధోరణులు నిరాశా నిస్పృహలను కల్గించాయా? కారణమేమోగాని, పూర్వపు వుత్సాహం దుర్భిణీవేసి చూచినా దృశ్యమానం కావడంలేదు.

నెల్లూరులో మునిసిపల్ ఎన్నికలు ఏ ధోరణిలో జరగబోతాయో చెప్పలేము. ఎవరెవరు ఏకమవుతారో, ఏఏ పార్టీలు చేతులు కలుపుకుంటాయో, ఏఏ వర్గాలు సన్నిహితమవుతవో చెప్పే పరిస్థితులు లేవు. నామినేషన్ల తర్వాతగాని ఒకరూపం ఏర్పడకపోవచ్చు.

నెల్లూరులో మునిసిపల్ ఎన్నికలంటే, ఆనంవారు ప్రధానపాత్ర వహిస్తారు. అన్ని వార్డులలో వీరి అభ్యర్థులనేవారు వుండి తీరుతారు. అయితే ఈసారి వీరు స్వంతంగా అభ్యర్థులను పెట్టుకుంటారా? లేక ఇతరులతో ఒక అభిప్రాయానికివచ్చి ఎన్నికలరంగంలో దిగుతారా? అనేది చూడవలసివుంది. జనరల్ ఎన్నికలలో జనసంఘానికి —వీరికి ఏర్పడినపొత్తు, మున్సిపల్ ఎన్నికలలోకూడా కొనసాగవచ్చుననే వూహాగానాలు జరిగాయి. ఈ విషయంలో ఆ పార్టీకూడా సమైక్యంగా వుండకపోవచ్చు ననుకునేవారుకూడా లేకపోలేదు. కాంగ్రెస్‌లోని వర్గాలపట్ల ఆ పార్టీలోని వ్యక్తులు కొందరికి అనుబంధాలువున్నాయి. అసలు ఆమధ్య వ్యాపించిన వదంతుల ప్రకారం మునిసిపల్ ఛేర్మెన్ పదవి ఆ పార్టీవారికి వాగ్దానం జరిగిందనేది. ఇది ఎంతవరకు నమ్మతగివుందోచెప్పలేము. అప్పటికిప్పటికీ మార్పులేమైనా వుండగలవేమోకూడా చెప్పలేము. ఇక కమ్యూనిస్టుపార్టీల్లో ఒకటి ఇటు చేస్తే ఇంకొకటి అటు చేస్తుంది. వాళ్ళిరువురూ మాత్రం ఒకవైపు వుండరు. మొన్న అర్బన్‌బ్యాంకు ఎన్నికల్లోనే హోరాహోరీగా పోటీచేసుకున్నారుగదా! అయితే ఎవరు ఏ పక్షం వహిస్తారో ఇప్పుడే చెప్పలేము. ఈ వర్గంలో —అంటే ఆనంవారి వర్గంలో— ఛేర్మెన్ అభ్యర్థి ఎవరో, దాన్నిబట్టికూడా ఈ కలయికలు ఆధారపడి వుండవచ్చు గతపర్యాయం ఎన్నికలన్నప్పుడు శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు అభ్యర్థి అని వినబడింది. ఇప్పుడు వారి అభ్యర్థిత్వం అట్లనేవుందో, మార్పేమైనావుందో తెలియదు.

ఇక కాంగ్రెస్‌లోని విప్లవవర్గం ఒకటుంది. గతపర్యాయం ఎన్నికలన్నప్పుడు ఈ వర్గం కాస్త హంకరిస్తుండినది. వాళ్లను వీళ్లను కలుపుకొని, ఆనంవారి వర్గంతో ఢీకొనాలనే ప్రయత్నంలో వుండినది. కమ్యూనిస్టు పార్టీలు రెంటి సహకారాన్ని పొందుటకుకూడా కృషిచేసినట్లుంది. ఇప్పుడు ఆ వర్గీయుల ఆలోచనలు ఎట్లావున్నాయో తెలియదు. అప్పటి వాతావరణం వేరే, ఇప్పటి పరిస్థితి వేరే. అప్పటి పూపువేరే, ఇప్పటి పూపువేరే. జనరల్ ఎన్నికల తర్వాత రాజకీయంగా మార్పు వున్నదనేది గుర్తించక తప్పదు.

విప్లవవర్గ నాయకత్వంలో మునిసిపాలిటీ! నలభైయేండ్లు చరిత్రవరకు కొంత సంబంధం కలిగినవారు, చేయగలవారు, వివిధ శక్తులను సమీకరించగలిగినవారు ఒక్క కొండయ్యగారు మాత్రమే. మునిసిపల్ రాజకీయాలలో, ఎన్నికల విద్యలో ఆరితేరిన పి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులుకూడా కొందరున్నారు వీరికి తప్ప మిగిలినవారికి మునిసిపాలిటీలో దొరవలేదు, సంబంధాలులేదు. అందువల్ల ఆన వారి వ్యతిరేకవర్గానికి వీరే నాయకత్వం వహించవలసివుంటుంది. దానికి వీరు ఎంతవరకు సిద్ధంగా వున్నారో, ఎంతవరకు అరమరలులేకుండా ముందుకు నడవగలరో చెప్పలేము.

ఇవన్నీపోతే, ఇటీవల జిల్లాలోని ఇరువర్గాలమధ్య సామరస్యమంటూ ముఖ్యమంత్రిగారు ఒక ప్రయత్నంచేసివున్నారు. ఇరువర్గాలవారూ సర్దుకొని, జిల్లాలో కాంగ్రెస్‌ను పటిష్ఠం చేయాలనేది వారి ఆదేశం. ముఖ్యమంత్రి వర్గీయులుగా విప్లవ వర్గంవారు; పి. సి. బ్రహ్మానందరెడ్డిగారితో సర్దుకున్నారుకాబట్టి ఆనం వర్గీయులు— ఇప్పుడు ముఖ్యమంత్రి సామరస్య ఆకాంక్షకు క్రియారూపం ఇవ్వవలసివుంటుంది. ఆ సామరస్యానికి రాబోయే మునిసిపల్ ఎన్నికలు ప్రత్యక్షంగా ఒక సదవకాశాన్ని కల్గిస్తున్నాయి. ఆ అవకాశాన్ని వీరుగా వుపయోగించుకోగలరా? లేక జిల్లా నాయకత్వం అప్పగించబడిన నాయుడుగారు దీన్ని సాధించగలరా? ఇవి అడగతగిన ప్రశ్నలు. ఇందులో ఎవరు విఫలులైనా, సామరస్యాన్ని వాంఛించే ముఖ్యమంత్రి గారు తామగా పొరపడీనుకొని ఇరువురినీ ఏకవేదికమీదకు చేర్చగలరా?— ఇదీ అడగదగిన ప్రశ్నే.

సామరస్యానికి, సర్దుబాటుకు ఇంతకంటే మంచిఅవకాశం మరొకటి రాబోదనేది గమనించవలెను.

*

గూడూరులోగూడా మునిసిపల్ ఎన్నికల సంచలనం బొత్తుగాలేదు గత పర్యాయం నెల్లూరుకంటేగూడా తీవ్రంగా, పుద్రేకంగావుండిన మునిసిపాలిటీ యిది. పొన్నలూరు కోటారెడ్డి, పసుపులేటి సిద్దయ్య నాయుడు ఒకేవార్డులో పోటీకి తలపడిన మునిసిపాలిటీ. అటువంటిచోట యిప్పుడు స్తబ్ధ వాతావరణం అలముకొనివున్నదంటే ఆశ్చర్యమేమరి!

తాను ఈసారి మునిసిపల్ ఎన్నికలలో దిగబోవడంలేదని శ్రీ సిద్దయ్యనాయుడు గారు మాతో అన్నారు. పోటీ విరమించుకుంటున్నారో, లేక అసలు మునిసిపల్ ఎలక్షన్లకే దూరంకాదలచుకున్నారో తెలియదు. సిద్దయ్యనాయుడుగారు వైదొలగినప్పుడు, ఇక పోటీలనేవి నామమాత్రంగానే వుండగలవేమో! వున్నా వ్యక్తిగతమైనవిగా వుంటాయేగాని, ఒక బలమైన వర్గపరంగా వుండవు.

ఇక్కడ జనసంఘం ఒకటున్నది; కమ్యూనిస్టులూ వున్నారు. గూడూరుకు సంబంధించినంతవరకు ఇవీ వుపగ్రహాలుగా పరిభ్రమించేవిగా వుంటున్నవేగాని, స్వతంత్ర ప్రతిపత్తితో నిలబడిన సామర్థ్యం లేదేమోననిపిస్తుంది.

నామినేషన్లు పడినతర్వాతగాని వాతావరణంలో, పోటీలస్వభావంలో యిదమిద్ధమైన పరిస్థితి ఏర్పడకపోవచ్చు.

—— —మా రా. వ.

లెఫ్ట్ కమ్యూనిస్టులు రైతు-కూలీలమధ్య చిచ్చు పెడుతున్నారు!

—దామరమడుగులో ప్రారంభమైంది!

కోవూరుతాలూకాను ఒక 'నక్సల్‌బరీ' చేయడానికి లెఫ్ట్‌కమ్యూనిస్టులు పూనుకున్నారా అనే సందేహం కలుగుతున్నది. నక్సల్‌బరీలోవలె భూములాక్రమించుకోవడం, రైతులనుతరమడం, తిరుగుబాటు చెయడంవంటి విప్లవవిధ్వంసక కార్యక్రమాలను ఇప్పుడే తలపెట్టినట్లులేదుగాని; రైతులమీద కూలీలను రెచ్చగొట్టి, వ్యవసాయపనులను స్తంభింపజేసి, గ్రామాలలో చిచ్చుపెట్టాలనేప్రయత్నం వున్నట్లున్నది.

తాము కాస్త బలంగావున్నచోట్ల లెఫ్టు కమ్యూనిస్టులు ఈ వుద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లుంది. కోవూరుతాలూకా దామరమడుగు ఒక లెఫ్ట్ కమ్యూనిస్టుకేంద్రం. ఒక ముఖ్యుడైన లెఫ్టు కమ్యూనిస్టునాయకుడు, అండర్‌గ్రౌండు వుద్యమంలో ప్రత్యేకశిక్షణ పొందుతున్నాడని చెప్పబడే గాయకుని స్వగ్రామం. కేవలం వరే గాకుండా, కూరనార పండించేగ్రామం కాబట్టి, సంవత్సరంపొడవునా వ్యవసాయ కూలీల అవసరముండేగ్రామం. అందువల్లనే, ఆ గ్రామంలోనే చిచ్చుపెట్టదలచుకున్నట్లుంది; తద్వారా అన్నిగ్రామాలను భయకంపితం చేయదలచుకున్నట్లున్నది.

రోజుకు 5 రూపాయల కూలి ఇవ్వాలని, బయటకూలీలెవ్వరినీ రప్పించుకోగూడదని కమ్యూనిస్టులు వుందుపెట్టారు. తమ ఈకోర్కెలను అంగీకరించకుంటే పనులకు రాబోమని చెప్పేశారు.

మంచి నారువేతలసమయం. ఇప్పుడు తప్పితే చిచ్చుపెట్టేవీలులేదు. అందువల్లనే ఇప్పుడు ప్రారంభించినట్లున్నారు. దామరమడుగులో లెఫ్ట్‌కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువగా వుంటేవుండవచ్చు గాని; కమ్యూనిస్టు వ్యతిరేకులు, లెఫ్ట్‌కమ్యూనిస్టు విధానాలతో ఏకీభవించలేనివారుకూడా వున్నారు. గత జనరల్ ఎన్నికలలో లెఫ్ట్ కమ్యూనిస్టు ఎన్నిక గుర్తుతో పోటీచేసిన బస్వారెడ్డి శంకరయ్యకు 911 ఓట్లువస్తే; బెజవాడ పాపిరెడ్డిగారికి 579, విమలాదేవికి 132 ఓట్లువచ్చాయి. అంటే కమ్యూనిస్టులకు 900 వస్తే, కమ్యూనిస్టేతర అభ్యర్థులకు 700 వచ్చాయన్నమాట. అందువల్ల వీళ్ళది విశృంఖల విహారంగా సాగేదిలాలేదు. ఇప్పుడు రైతులపై కూలీలను రెచ్చగొట్టడంలో, రైట్ కమ్యూనిస్టులను కునేవారుకూడా వీరితో ఏకీభవించడం లేదని తెలుస్తున్నది. రైతు అనేవాడు, అతను ఏపార్టీకి చెందినవాడైనా, ఒకటే. రైతు సాధకబాధకాలు, సమస్యలొకటే. అందువల్ల దామరమడుగులోని రైతాంగమంతాకూడా ఐక్యంగా నిలబడి, లెఫ్ట్ కమ్యూనిస్టుల సవాలును స్వీకరించుటకు సిద్ధపడినట్లు తెలుస్తున్నది. నారువేతలు ఆలస్యమైనా, చనిపాటలునిలబడిపోయినా లొంగగూడదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. నిన్న బయట కూలీలతోనే రైతులు నారువేత కొంత సాగించినట్లు, ఘర్షణేమీలేనట్లు తెలుస్తున్నది. కానన నప్పుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు రైతులకు అండగా నిలిచినట్లేవున్నారు. దామరమడుగులోని రైతు కూలి సమస్య సర్దుబాటవుతుందో, పెద్ద సంఘర్షణగా రూపొందుతుందోతెలియదు. మరిపాడులో కూడా ఇలాంటిఘర్షణే తలెత్తి, సమసిపోయినట్లుంది.

లెఫ్ట్‌కమ్యూనిస్టుల ఈ రైతు-కూలి సంఘర్షణోద్యమం ఒక్క కోవూరు తాలూకాకు, నెల్లూరుజిల్లాకు పరిమితమైనదిగా కనపడదు. కృష్ణజిల్లా దివితాలూకాలో ఇలాంటి సంఘర్షణను లేవెత్తించ ప్రయత్నించారట. చల్లపల్లి రాజావంటి పెద్ద రైతులు వ్యవసాయపనులు కొన్నిరోజులు వాయిదా వేసుకునేటప్పటికి, చిన్నరైతుల పనులు పూర్తియై, వుద్యమం విఫలమైపోయిందట.

ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలోని తంజావూరుజిల్లా అంతటా ఈ రైతు-కూలి సంఘర్షణ వ్యాపించి, నారువేతలు స్తంభించిపోయాయి. ఇక్కడకూడా లెఫ్టు కమ్యూనిస్టులదే నాయకత్వం. సర్దుబాటుకు అధికార్లు తంటాలు పడుతున్నారుగాని, ఇంకా కుదరలేదు. "పనిచేసే కూలీలకు పావలాల్ని లెక్కించివ్వడానికి అక్షేపణలేదు. కాని మధ్యలో కమ్యూనిస్టు ప్రమేయమేమిటి?" అంటారు ఆరైతులు. బయట గ్రామాలనుండి కూలీలు రాకుండా నిరోధించేవారు, తాముమాత్రం రైతువూరికిపోయి తక్కువకూలికే పనులు చేసుకుంటున్నారట.

కమ్యూనిస్టుల యీ వుద్యమం అన్ని గ్రామాలకు వ్యాపించవచ్చు. ఈ సమయంలో రైతులే అప్రమత్తంగా వ్యవహరించి, ఘర్షణలు నివారించుకోవడం మంచిది. లేకుంటే కమ్యూనిస్టులుమారి పరిస్థితులు విషమింపజేస్తారు. అసలు ఇప్పుడు కూలీల పెంపకానికి పోరాటమే అవసరం లేదు. పనిచేసుకునేవాడికి మంచి జీతము, కూలి గిట్టుబాటవుతున్నది. లోజనంతో కూడా లెక్కేసుకుంటే, మనిషికి రోజుకు రూ. 3-50 లవరకు కూలి ముట్టుతున్నది. ఆడమనిషికూడా ఆరుగంటలవరకే రెండురూపాయల కూలి పొందుతున్నది. కమ్యూనిస్టు వ్యవసాయకూలి సంఘాలు సూచించిన కనీసకూలిరేట్లకంటే ఇది ఎక్కువేకాని తక్కువకాదు. అటువంటి సందర్భంలో కమ్యూనిస్టులు కూలీలను రెచ్చగొడుతున్నారంటే, అది హెచ్చుకూలీకోసంగాదు, రాజకీయ ప్రయోజనం కోసమేనని స్పష్టమవుతున్నది. అందువల్ల రైతులే మెలకువగా వుండడం, కూలీలతో పేచీలురాకుండా జాగ్రత్తపడడం వివేకవంతమవుతుంది.

—



గూడూరు ఎస్. బి. ఓ. హోం శంకుస్థాపన సందర్భంలో వాణిజ్య మండలి పక్షంగా వీహారు జామనిధికి రూ. 1500, కాలేజి భవన నిధికి రూ. 500 లు ఇవ్వగా, ధన్యవాదాలు చెప్తున్న ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం. కలెక్టరు శ్రీ మురళీధరరావు, వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ పేపేటి వెంకటరమణయ్య గారలను చిత్రంలో చూడవచ్చు.



485 మార్కులు పొందిన ఒంగోలు విద్యార్థి

మొన్న ఎస్. ఎస్. ఎల్. సి. లో హిందీగాక 485 మార్కులు సంపాదించిన ఒంగోలు పి. వి. ఆర్. మునిసిపల్ హైస్కూలు విద్యార్థి చిరంజీవి జయంతి శంకరప్రసాద్‌శర్మ. ఇతనికి హిందీలో కూడా 90 మార్కులు వచ్చాయి.

ఈ శంకరప్రసాద్ ఒంగోలు న్యాయవాది శ్రీ జయంతి వెంకటరామశాస్త్రి కుమారుడు. ప్రసాదును, హెడ్మాస్టరు శ్రీ సి. కోటీశ్వరశర్మను అభినందిస్తున్నాము.

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు. 12-00
6 మాసములకు	,, 7-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

Mine Surveyor

Do you want a part time or full time qualified Mine Surveyer for your mine or mines? Apply with full particulars to:

Advt. Box No. 162
Zamin Ryot, Nellore.

మాగాణి భూములు మక్తాకు యేలం

*

నెల్లూరుతాలూకా రేబూరు గ్రామంలో వేంచేసివుండే శ్రీ కుంకాళమ్మ దేవస్థానము తాలూకు మాగాణి భూములు.

రేబూరు బిట్టు II సర్వే నె 1101 రుయ 1-27 ట్లు కొమ్మువారి మాన్యము.

డిటో సర్వే నె 596-597/2-2 రుయ 1-98 ట్లు తొందిమాని దిబ్బ.

రేబూరు I బిట్టు సర్వే 434 రు ఎ 4-34 ట్లు నిత్య నైవేద్య మాన్యము ఈ భూములను మక్తాకు 1377 ఫసలీ మొదలు 1382 ఫసలీ ఆఖరువరకు 6 సంవత్సరములు-

1967 సంవత్సరము ఆగస్టు నెల 15 తేది మంగళవారము మధ్యాహ్నము 3 గంటలకు రేబూరు కోఆపరేటివ్‌సొసైటీ వద్ద మక్తాకు పబ్లికు వేలము జరుపబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

—అల్లూరు గోవిందరెడ్డి,
శ్రీ కుంకాళమ్మ దేవస్థానము ధర్మకర్త,
8-8-67.

కాకినాడ ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

S.C. 319 of 66 E.P. 911 of 66

పుణ్యమంతుల నాగన్న
—ట్రాన్సుఫరు డిక్రీహోల్డరు.
గండి బ్రహ్మరాజు వగైరా
— ప్రతివాదులు (జె. డి.).

ఈ నెంబరు ప్రతివాదులు తాలూకు దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తి పైకోర్టు వారియెదుట 22-8-67 తేదిన పగలు 10 గంటలలగాయతు బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు: తూర్పుగోదావరిజిల్లా కాకినాడ తాలూకా, కాకినాడ సబ్ రిజిస్ట్రారులో చేరిన గొర్రిపూడి గ్రామం తాలూకు ప్రతివాదులు తాలూకు ప్రతివాదులు స్వాధీనంలోవున్న అస్తివివరం సర్వే నె 317/2రు పట్టా నె 27 రులో వుత్తరంవైపు ఎ 1-84ట్లు 8448-22చ. మీ. తిరాయితీ మెరకభూమికి హద్దులు:- [తూ] పుణ్యమంతుల లక్ష్మయ్య బ్రహ్మన్న తాలూకు భూమి [ఉ] గండి బుచ్చెయ్యభూమి [ప] పుంత [ద] పుణ్యమంతుల గురయ్య నదరు హద్దులమధ్యస్తమయిన యీ 1-84 ట్లు 8448.22 చ.మీ. తినలాకులోబర్చి వాదికిమ్మత్తు రూ. 300, అమీనాకిమ్మత్తు రూ. 552 లు.

—దామరాజు కృష్ణారావు,
ట్రాన్సుఫర్ డి. హో. అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
తయపడవనిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకుల పేట.—నెల్లూరు.

ధర్మరాజుల తిరునాళ్ల

(4 వ పేజీ కొరవ)

విరజిమ్ముకున్నారు. ఒక్కొక్కరు తమ సొంతు వుభయానికి, తమకు కేటాయించిన వుత్సవదిన కార్యక్రమానికి సగటున 2 వేల రూపాయలదాకాపైన ఖర్చుచేశారట. నలుగురైదుగురుమాత్రం తమ వుభయాల రోజుల్లో 3, 4 వేలకుమించి ఖర్చుచేసిన వారుకూడా వున్నారట. మొత్తంమీద దగ్గరదగ్గర ఈ వుత్సవాలపేరుతో లక్ష రూపాయలకుమించే ఖర్చయివుంటుంది.

మున్సిపాల్టీమాత్రం బాగా లాభపడింది!

ఇంత భారీఎత్తునజరిగే వుత్సవంకాబట్టి; లక్షలాదిజనం విరగబడి చూసేందుకు వస్తారుగాబట్టి, ఆకర్షణీయంగా అంగళ్లు పెట్టుకునేందుకు మున్సిపాల్టీ వారికి పుత్త పున్యాలకి 11 వేలు వసూలైందట! స్థలం బాడుగలక్రింద 8 వేలు; లైసెన్సులు-గియిసెన్సులు క్రింద మరో 3 వేలు మున్సిపాల్టీకి వసూలై వుంటుందని వొక అనధికారి అంచనా.

నిజానికి జనంకూడా విరగబడేవచ్చారు. బ్రహ్మోత్సవాల ప్రధాన కార్యక్రమాలైన తపసుమాను, ఉత్తరగోగ్రహణం, అగ్నిగుండం వగైరా రోజుల్లో 1½ లక్షకు మించే జనం వచ్చారని అన్నారు. గూడూరు పట్టణం కిటకిటలాడిపోయింది. మంచినీళ్లకు కూడా జనం తకతకలాడిపోయారు. మున్సిపాల్టీ డబ్బు వసూలు చేసుకునే దాంట్లో ప్రదర్శించినశ్రద్ధ; ఈ వచ్చిన యింతమందిజనానికి వసతులు సమకూర్చడంలో కనపర్చలేదని ప్రారంభంలో పిర్యాదు వినబడింది. తర్వాత తర్వాత కొంచెం కలదెల్చుకుని కొన్ని వసతులు చేయకతప్పలేదు. అక్కడక్కడా చలవ పందిళ్లు పెట్టించి మంచినీళ్లు గ్లాసులతో అందిచ్చారట. దేవస్థానానికి దగ్గర్లో అక్కడక్కడా అదనంగా బుడకాయిలు పెట్టించారట. ఏమైతేనేం జనం త్రాగేదానికి నీళ్లు దొరక్క సోడాలు త్రాగవల్సి వచ్చిందట. సోడాలవాళ్ల లాభాలు పాపం తగ్గిపోతాయనే మున్సిపాల్టీవారు యీ వచ్చిన జనానికి మొదట్లో అదనపు నీటివసతిని యేర్పర్చలేదేమో!

ఆర్. టి. ఓ గారి మంకుపట్టు

ఇంతమందిజనం లక్షలమంది బయట ప్రాంతాలనుంచి గూడూరుకు వస్తుంటే ఆర్. టి. ఓ. గారు ససేమిరా సావ్యంలో లేవట బస్సుల్లో ఓవర్‌లోడింగ్‌చేసేందుకు రూలురూ లేవన్నారు. కడకు అగ్నిగుండం ఉత్తరగోగ్రహణంనాడు బాలోలు కోట, పొదలకూరు, రాపూరు, పిరూరు, నాయుడుపేట వగైరా ప్రాంతాలకు తాత్కాలిక అదనపురూట్లు గాకపోయినా అదనపు ట్రిప్పులు శాంక్షన్‌చేశారు. రైల్వేవారు, ముఖ్యంగా సదరన్‌రైల్వేవారు గూడూరు తిర్నాళ్ళ ప్రాముఖ్యతను గమనించి రెండురోజులు మద్రాసునుండి రెండు స్పెషల్ రైల్వేకోచ్‌లు నడిపారంటే ఆశ్చర్యంగానే వున్నది. ఇంతమంది జనాన్ని ఇన్ని రోజులపాటు గూడూరు ఎట్లాభరించగల్గిందా అనేది చాలామందికి ఆశ్చర్యంగానే వుండిపోయింది.

పోలీస్ కట్టడి

అంగళ్ళపేరుతో ముందుముందు డైమండ్ డబ్బాలు, లాటరీ బావతుబి కట్టలు కట్టలుగా వెలిశాయి. దీటిన్యాసెన్సు సకళ్లారా చూసినతర్వాత డి. ఎస్. పి. గారు వీటిని తీసివేయించారు. అయితే మున్సిపాల్టీవారు 'స్కిల్ గేమ్సు' పేరుతో కొన్నిటికి లైసెన్సులు ఇట్లనే వుంచారు. స్కౌట్‌బాయిస్, పోలీస్ బలగం జనంతొక్కిడ్లి చాలా శ్రద్ధగానే కంట్రోలు చేయగల్గారనే చెప్పాలి.

స్థూలంగా తిర్నాళ్ల

ముందు మూడు రోజులు శాస్త్రోక్తంగా జరిగిన తిర్నాళ్ల శ్రీ పి. కన్నయ్యగారి వుభయం ఎల్లత్రొక్కుడు (కథారంభం)తో శాస్త్ర హంపారు పుట్టింది. తర్వాత శ్రీ సి. ఆర్. రావుగారి వుభయం ద్రౌపది స్వయంవరం; శిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారి వుభయం అర్జునుని తపస్సు (తపసుమాను); నెలబల్లి సుందరరామరెడ్డిగారి వుభయం అలుగునిలపడం (కాశీపూజ); కృష్ణా మైనింగ్ వారి దుర్యోధనవధ; ముత్యాలపేట వర్తక బృందం వారి అగ్నిగుండం; బి. కె. నాయుడుగారి రథోత్సవం; నర్వేపల్లి రామారావుగారి పట్టాభిషేకం వుభయాలు - ఇవన్నీ బాగా అట్టహాసంగా, ఆకర్షణీయంగా జరిగాయి. రోజూ హరికథలు, భగవద్గీతపారాయణాలు, బుర్రకథలు, హిందూమతోపన్యాసాలు వుండినాయి.

రామాయణంలో పిడకలవేట

ఐదవరోజు బస్టాండు యువజనసంఘంవారి వుభయం రామాయణంలో పిడకలవేటగానే తయారైంది. బస్టాండులోను, చుట్టుప్రక్కల రోడ్లమీదకు ఆక్రమించుకుని బహుకాలంగా నడుపుకుంటున్న బంకులు, అంగళ్లు పీకేయాలని కొందరు; కాదు వుండాల్సిందేనని కొందరు; స్వామివార్ని యీ లక్షలాదిజనం సరిగ్గా చూడాలంటే యీ బంకుల్ని తీసేయాలని కొందరు; అమ్మా! స్వామిపేరుమీదుగా వీళ్ల కడుపు కొట్టడం బాగుండదని దయజూపినవారు కొందరు-యిట్లా మలగులాలు పడినమీదట కడకు యీ బస్టాండు వుభయాన్ని మేము చేసేదిలేదు పొమ్మన్నారట.వారి బదులుగా మరొకరు ఆ వుభయాన్ని జరిపించారు.

కొన్ని నమ్మకాలు- వాటి ఋజువులు

ఈ తిరునాళ్ళజాతర జరిపించేదానికి ముందుగా అమ్మవార్ని అనుమతి కోరతారట. అమ్మవారి చేతిలో మల్లెమొగ్గలువేసి వాటిమీద నిమ్మపండు పెట్టి జాతరకు అనుమతికోసం ప్రార్థిస్తారట. నిమ్మపండు క్రిందపడితే అమ్మవారు అనుమతించినట్టు లెక్కట. అట్లనే జులై 2 తేది సాయంత్రం అమ్మవారి అనుమతికోసం పడిగాపులు గాశారట. రాత్రి 10 గంటలుదాకా నిమ్మపండుపడనేలేదట. ఈలోగా ఎవరికో ఆవేశం పూనడం, శివమెక్కి మాట్లాడడం జరిగిన తర్వాత 10 గంటలమీదట నిమ్మపండు కిందపడ్డదట. నిమ్మపండు కిందపడకుండావుంటే అమ్మవారు అనుమతి యివ్వనట్టే లెక్క అట. అప్పుడు జాతర జరపకుండానే ఆపేయాలట. కాని శాస్త్రంమీద గురివున్నవారు చెప్పేదేమంటే-ఆ మల్లెమొగ్గలు క్రమంగా విచ్చుకోవడంవల్లనే నిమ్మపండు క్రిందపడ్డం జరుగుతుందని అంటారు. ఎట్లయితేనేం యిదొక నమ్మకం!

అగ్నిగుండం ముందు అలుగు నిలపడం (కుండమీద కత్తి నిలవడం); అమ్మణ్ణి వొడిలో నిప్పులుపోయడం వగైరా కంతు జరుగుతుంది. ఇదంతా సవ్యంగా జరిగితేనే అగ్నిగుండంలో దుమకడం; లేకుంటే లేదు. ఇదీ వొక నమ్మకం!

కుండను చెర్వులోముంచి నిండా నీటితో తీసుకొచ్చారు నిష్ఠగా. శివకొచ్చి దేవస్థానం గర్భగుడిలో ధాన్యరాశిపోసి దానిమీద ఈ కలిశాన్ని పెట్టారు. ఆ కలిశం అంచున 4 అడుగులు పొడవువున్న పట్టాకత్తిని ఏ ఆధారంలేకుండా పూజారి నర్వేపల్లి పావయ్య నిలిపారు. దీనికి కారణం అమ్మణ్ణి ప్రభావమేనంటారు! మరి శాస్త్రజ్ఞులు ఏమంటారో? అగ్నిగుండం అయిపోయేదాకా యీ కత్తి అట్లనే నిరాధారంగా నిటారుగా నిలబడివుండాలట. అగ్నిగుండం తొక్కి, అమ్మణ్ణికి కర్పూరహారతి యివ్వగానే యీ కత్తి దానిపాటికదే పడిపోతుందట! మున్ను అట్లనే జరిగిందటకూడా.

అగ్నిగుండంరోజు వుదయం పూజారి పావయ్యగారు ద్రౌపదిని ధ్యానించి హోమగుండంలోని నిప్పును చేత్తో తీసుకొనివచ్చి అమ్మణ్ణి వడిలోవుంచగా కాలిపోకుండా అట్లనే వుండిందట! దీనికి మన శాస్త్రజ్ఞులేమంటారో! ఆతర్వాత గుండంలోమల్లెపూల చెండ్లువేసినాకూడా అవి వాడనేలేదట దీని తర్వాతనే నిప్పులు త్రొక్కడం జరిగింది రాత్రి 11 గంటలకు. ఈ అగ్నిగుండానికి 60 లారీలకట్టె ఖర్చైందని వొక అంచనా.

ఇక్కడకూడా మరొకచిన్నపిడకలవేట జరిగింది. పాపం పూజారి నర్వేపల్లి పావయ్యమీద వొకచిన్నసైజు దుమారం రేగింది. ఈ పావయ్యకు పూజాగీజలు తెలవ్వని, అలుగు నిలవదని, అమ్మణ్ణి వొడికాలిపోతుందని, ఇంకా అనేక అపశకునాలు జరుగుతాయని, అగ్నిగుండం ఫెయిలవుతుందని అదనీ యిదనీ పుకారు రేపి ఆయన స్థానే మరొకర్ని పూజారిగా నియమించడమే దీనికి విరుగుడని యీ అగ్నికుల క్షత్రియుల్లోనే వొకవర్గంవారు యీ ప్రచారం లేవనెత్తారట.

ఎట్లయితేనేం ఏ అపశకునాలు జరక్కుండా అన్నీ ఋజువులుగా సవ్యంగా జరిగినట్టేలెక్క.

అపర అర్జునుని విలువిద్యావైదుష్యం

మరొక్క విశేషం -అర్జునుని వేషం వేసిన శ్రీ బి. కె. మూర్తిగారు తన విలువిద్యా ప్రదర్శనలతో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తి పారేశారు. పైన వొక స్తంభయంత్రానికి వేలాడగట్టిన మత్స్యాన్ని అడుగున అద్దంలోచూసి అలనాడు అర్జునుడు కొట్టినట్టుగానే కొట్టి చూపించాడు. ఇదొక్క టేగాకుండా విలువిద్యకు సంబంధించి అనేకంచేసి చూపారు. మహనీయమైన ప్రజ్ఞావిశేషం మొత్తానికి!

ఏమైతేనేం నిర్విఘ్నంగానే పూర్తయింది ధర్మరాజుల తిర్నాళ్ల. బి. రామరాఘవరెడ్డి, ఎ. ఎల్. నరసింహయ్య గారల శ్రద్ధానక్తులు ప్రశంసింది శ్లాఘనీయాలు.

— —

రైతులోకం

(4 వ పేజికొరవ)

యని మనకుతెల్సు. అయితే యిందులో కొన్ని మెళకువలు పాటించాల్సివుంటుంది. ఫిలిప్పైన్స్, యు. పి. వ్యవసాయ కళాశాలలకు సంబంధించిన యిద్దరు కూరగాయల స్పెషలిస్టులు నారుమళ్ళలో ఊళ్ళం ఎరువుల్ని వాడకూడదని హెచ్చరిస్తున్నారు.

పచ్చిపేడ లేక పూర్తిగా తీకుడుపడని ఎరువును ఎటువంటి పరిస్థితిలోకూడా నారుమడిలో వేయకూడదు- అని వీరిద్దరూ అంటున్నారు. ఆగ్రానమీ డిపార్టుమెంటులో చేసిన పరిశోధనలనుబట్టి-ఊళ్ళం ఎరువును బాస్తిగా నారుకయ్యల్లోవేసి దున్నడంవల్ల మొలకెత్తిన విత్తనాలశాతం తగ్గుముఖం పట్టిందని తేలింది. టొమేటో నారుమడికి బాగా పచ్చిపేడపెంట తోలినందువల్ల విత్తనాలు మొలకెత్తడం 18 రోజులు ఆలస్యం గావడమేగాకుండా, మొలకెత్తిన విత్తనాల గింజలశాతంకూడా చాల తగ్గింది.

అదే గింజలను వొక భాగం ఇసక, యింకోభాగం చిలికిన కంపోస్టు, మరొక భాగం సాదామట్టికల్పినట్టితే 3, 4 రోజులలో మొలకెత్తడం జరిగింది.

ఎర్రిసపోసే వరి, వజ్జ, జొన్న, మిరప మొదలైన నారుమళ్లకే ఇట్లాంటి యిబ్బంది జరుగుతుంది. నీరు పెట్టి ఎరువుపట్టి వారం రోజులు నీటిలో దున్ని వరినారు పోసే విధానంలో చాలవరకు అప్పుడే నేలలో బాగా మురుగుడు వస్తుంది కాబట్టి అంత ఇబ్బంది వుండకపోవచ్చు.

కొత్తరకం హైబ్రిడ్‌సజ్జ

గుజరాత్ రాష్ట్రం జామ్‌నగర్‌లోని ఒక బిరుదాన్యపు ప్రవీణుడు మెట్టప్రాంతాలకు పనివచ్చే సరికొత్త సంకరసజ్జ విత్తనాన్ని రూపొందించాడట. ఇప్పుడు మనకున్న హెచ్. బి-1 రకానికంటే యిది యే విషయంలోను తీసిపోదట. ఈ విత్తనాన్ని గుజరాత్ రాష్ట్రంలోని చాల ప్రాంతాల్లో విడుదల చేశారట. మనరాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విత్తనాన్ని మన రైతులపొలాల్లో పరిక్షించడం మంచిది.

దేశవ్యాప్తంగా యిప్పుడు రైతులమన్ననలను విశేషంగా అందుకున్న హెచ్. బి-1 హైబ్రిడ్‌జాతి సజ్జ విత్తనాన్ని పంజాబ్ వ్యవసాయ విద్యాలయం, లూధియానాలో ఎన్నో సంవత్సరాలుగా పరిశోధనలు జరిపిన పిమ్మట డాక్టరు డి. ఎస్. అత్వాల్ గారిచే రూపొందించబడిందన్న విషయం చాలమందికి తెలియకపోవచ్చు. ఆదరణలో యిప్పుడీ కొత్తవిత్తనం ఎట్లా వ్యాప్తిపొందుతుందో వేచిచూద్దాం.

— —

పంచాంగం

వృష్టి

ఆగస్టు 12 తేది మొదలు 20 తేది లోగా వృష్టియుండును.

మఘ కార్తె

ఆగస్టు 17 తేది పగలు 4-34 గం.కు మకర జలరాశిలో ప్రవేశం. పూర్ణజల. సువృష్టి.

ఆగస్టు తిథులు

12 శని	సప్తమి	సా. 5-51	గం.వ
13 ఆది	అష్టమి	మ. 3-02	గం.వ
14 సోమ	నవమి	మ. 1-04	గం.వ
15 మంగళ	దశమి	మ. 11-00	గం.వ స్వాతంత్ర్యదినం.
16 బుధ	ఏకాదశి	ఉ. 9-18	గం.వ
17 గురు	ద్వాదశి	ఉ. 8-05	గం.వ
18 శుక్ర	త్రయోదశి	ఉ. 7-21	గం.వ లక్ష్మీవ్రతం.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

వడుగుపాడు గ్రామపంచాయతీ ప్రకటన

నెల్లూరు జిల్లా, కోవూరుతాలూకా, వడుగుపాడు గ్రామపంచాయతీ తీర్మానం నెం. 44 తేది 26-7-67ది మేరకు. వడుగుపాడు గ్రామపంచాయతీలో, పంచాయతీపనులు నిర్వహించుటకు, రిజిష్టరు కాంట్రాక్టుదారులుగా చేరగోరువారు, పంచాయతీనందుగాని, లేక కోవూరు సబ్ ట్రెజరీలోగాని, పంచాయతీ లెక్కలకు రూ 25/-లు జమకట్టి రూ 5000/-లకు తక్కువలేకుండా సాల్వెన్సు సర్టిఫికేటు తహశీల్‌దారువారి వద్దనుండి పొంది, అప్లికేషను వడుగుపాడు పంచాయతీ కార్యనిర్వాహణాధికారివారికి పంపుకొనవలెను.

(సం.) యస్. వెంకటచలం
స్పెషల్ ఆఫీసర్.

గ్రామపంచాయతీఆఫీసు,
వడుగుపాడు 3-8-67.

చిత్ర జగత్

★★★ శార్వరి ★★★

★ పన్నులు: ఫిలిం నిర్మాతల మొర- మొరార్జీ దేశాయి ఆలకింపు
★ వీధినపడ్డ నాట్యకత్తె జయలలిత
★ కుటుంబరావు ఆకస్మిక మరణం
★ అందాల రాజ్ఞిత్వాన్ని వదులుకొంది- హాలివుడ్‌తార అవుతుందా?
★ హైదరాబాదులో కొత్త స్టూడియోలు
★ సారథిలో రెండు కొత్త చిత్రాలు

అదాయంపన్ను విషయంలో, ఎక్స్ యిజ్‌పన్నుల విషయంలో సినిమావారు చేస్తున్న ఆందోళన శ్రీ మొరార్జీభాయి చెవికెక్కింది అనడానికి వారు యిచ్చిన హామీలే నిదర్శనం. అదాయపుపన్ను విషయంలో వివరాలు అందజేయమని దక్షిణ భారతఫిలిం వాణిజ్యమండలికి వారు సూచించారు... ఎక్స్‌యిజ్ పన్ను విషయంలో ప్రభుత్వం ఆదాయానికి లోపంరానివిధంగా చిన్న బడ్జెట్ చిత్ర నిర్మాతలకు సౌకర్యం కలిగిస్తామని ఆయన అన్నారు.

ఈ వారంలో శ్రీ దేశాయ్ మద్రాసు వచ్చిన సందర్భంలో ఛేంబర్ ప్రతినిధి వర్గం వారినికలుసుకున్నది. అయితే వినోదంపన్ను కేవలం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారమనీ, ఆ విషయంలో తానేమీ చేయజాలననీ వారన్నారు. ప్రభుత్వం ఏదైనా సహాయం చేయాలని నిర్మాతలు కోరేముందు తమ చిత్రాల ప్రమాణాలు పెంచాలని సూచించారు.

చిక్కడు — దొరకడు

ఇటీవల జయలలిత వీధిగాయనిగా, నాట్యకత్తెగా బజారున పడ్డది. లక్ష్మీనారాయణ ప్రొడక్షన్సువారు వాహినిలో అదృశ్యం చిత్రీకరించారు. ప్రధాన పాత్రలలో ఎన్. టి. రామారావు, జయలలిత గల ఈ చిత్రంలో విజయలలిత, కాంతారావు, కృష్ణకుమారి, బాలకృష్ణ, మిక్కిలినేని, కాశీనాథ్, గణేష్, ఛాయాదేవి, రాజేశ్వరి నటిస్తున్నారు.

దర్శకుడు విఠలాచార్య.

కుటుంబరావు కన్నుమూత

హాస్య నటుడుగా దాదాపు నూరు చిత్రాలలో నటించిన చదలవాడ కుటుంబరావు, ఆకస్మికంగా మరణించారు. ఆ క్రితంరాత్రివరకు షూటింగులో పాల్గొన్నాడు.

—కొరవ 10వ పేజీలో



హైదరాబాదు రాఘవ కళాకేంద్రంవారు నెల్లూరులో ప్రదర్శించిన "స్వప్న సౌధాలు" నాటకంలో ఒక స్వప్నసన్నివేశం. అందులో దేవకన్యనుదూది కలవర పాటులోవున్న వై.వవి రాధాకృష్ణ, అతనిభార్య, కూతురు. (ఫోటో:ఎవిరాజ్)

★ ప్రశ్నోత్తరావళి ★

జి. రమ — కావలి

ప్ర: ఈనాడు అందరికీ సినిమా నటీనటులపై మోజుకు కారణం ఏమిటంటారు?

జ: తెరమీద నున్నగా, బాగా కనిపించడం.

ప్ర: నాకు సినిమాలలో నటించాలనివుంది. కాలేజీలో చదువుకుంటున్నాను. అవకాశం వస్తుందా?

జ: అందమైన ఆడపడుచులకు అవకాశాలు వస్తూనేవున్నాయి మరి!

ఎం. బాపురెడ్డి — కాళహస్తి

ప్ర: సినిమాలో ముద్దులు మంచిదా?

జ: ఇప్పుడొస్తున్న సినిమాల్లో కనిపించే లెక్కలేని కావిలింతలు చూస్తే, కాస్త ముద్దులే మేలనిపిస్తోంది.

కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు

ప్ర: వాణిశ్రీ మా వూరి అమ్మాయి అని విన్నాను. నిజమేనా?

జ: అహా! అమ్మాయిగా మీవూళ్ళోనే పుట్టి పెరిగానంటుంది. ఇప్పుడు మద్రాసు సినీవనిత.

విజయ — సూళ్ళూరుపేట

ప్ర: మన నటీమణుల్లో నిజమైన అందగత్తెలు ఎవరండీ?

జ: పెద్దవాళ్లలో జమున, కొత్తవాళ్లలో విజయనిర్మల, కొంతవరకు రాజశ్రీ... ఏమైనప్పా అందరూ అందంగానే వుంటారు కొందరికళ్ళకు!

లక్ష్మీప్రసన్న — తిమ్మసముద్రం

ప్ర: వాసంతి ఏమైందండీ- కనిపించడం లేదు?

జ: అమద్య ఇల్లుమారింది. స్థానచలనంతో అవకాశాలు వెనక్కుమళ్లాయి.

ఎం. టి. ప్రసాద్ — కోవూరు

ప్ర: కొత్తనటుల్లో దీటైనవారు ఎవరు?

జ: కృష్ణ కనిపిస్తున్నాడు మెరికలాగా. మిగతావారిని అప్పుడే నిర్ణయించలేం.

ప్ర: తొలిచూపులో ప్రేమ నిజజీవితంలో సాధ్యమేనా?

జ: ఏం, ఎందుకురాదు? ఎప్పుడూ ప్రేమ అన్నది తొలిచూపులోనేఏర్పడుతుంది.

ఎస్. రాధాకుమారి — నెల్లూరు

ప్ర: ఒకచిత్రంలో తల్లిగా, మరొకచిత్రంలో భార్యగా నటించాలంటే ఎలా వుంటుంది?

జ: నర్గీస్, సునీల్‌దత్తుల ప్రణయంలా!

రవిశ్రీ — గుంటూరు

ప్ర: నాదగ్గర సినిమాకు పనికొచ్చే కథలున్నాయి. ఎవరికైనా రికమెండ్ చేస్తారా?

జ: సినిమావారు కావాలంటారు కానీ, తీరా చూపించాక తీసుకోరు. వృథా శ్రమ.

——

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

సినిమా ఎడిటర్,
జమీన్‌రైతు,
12 బి. సుబ్బారెడ్డి స్ట్రీటు,
మద్రాసు—33.

తాజావార్తలు

జగ్గయ్యకు ఒక పదవి

ఇటీవల బెర్లిన్ ఫిల్మోత్సవాలకు ప్రత్యేక ప్రతినిధిగా వెళ్లిన శ్రీ కె. జగ్గయ్యను భారతప్రభుత్వం విదేశాంగశాఖ పార్లమెంటరీ సలహామండలిలో సభ్యులుగా నియమించినట్లు తెలుస్తున్నది. వారు జర్మనీపర్యటనలోవుండగానే ఈ సమాచారం అందింది.

శ్రీ రంగారావు స్థానంలో శ్రీ గుమ్మడి

బి. ఆర్. ఫిలిమ్స్ అనే సంస్థ నిర్మిస్తున్న చిత్రంలో శ్రీ ఎస్. వి. రంగారావు ద్విపాత్రాభినయం చేస్తారని లోగడ చెప్పారు. కానీ ఇప్పుడు ఆ పాత్రకు గుమ్మడిని బుక్ చేశారు. శ్రీ రంగారావు తన స్వంతచిత్రంలో ద్విపాత్ర అభినయించాలని అనుకున్నారట. ఆ అవకాశం మరొక నిర్మాతకుయివ్వడం యిష్టంలేదేమో!

మరపురాని పరమచెత్త చిత్రం

మరపురాని కథ

మన తెలుగువారు ఎందుకిట్లా తెగులు బట్టిన చెత్తరకం దర్భాగ్యచిత్రాలుతీసి జనం మీదకు వదుల్తారో అర్థంకాదు. కళపేరు పెట్టి, పోసింది లలితకళలతో ప్రమేయం వున్న పరిశ్రమపేరుచెప్పి, ఎందుకిన్ని లక్షలు తగలేసి తుక్కురకం సినిమాలుతీసి పారేసి తెరమీదకు వదుల్తారో అంతకన్నా అర్థంకాదు. నిర్మాతలు సుందరలాల్ నహతాడూండీ అట. దర్శకుడు వి. రామచంద్రరావుఅనర్హుడట. తెలుగుసినిమావుట్టి యింతకాలం అయినా, క్షమించరాని చెత్తరకంగా యింత పరమనాసిరకం చిత్రం తీశారంటే వారి ఆత్మవిశ్వాసానికి ఆశ్చర్య పోవల్సివుంటుంది.

ఆగ్రపేకి సంబంధించిన ఎలిసిడి. ల విజ్ఞానంకూడా లేదనిపిస్తుంది యీచిత్రం తీసినవారికి. తెనుగుదేశంనుండి అమృతసర్‌కు పారిపోయి అక్కడ వొక కంపెనీలో జవాను వుద్యోగం చేస్తున్న కృష్ణకు చపాతీలు తినడంమినహా అంతా అచ్చం తెలుగు వాతావరణమే కనపడుతుంది.

బం. గో. రె.
భరాటా!

ఆయన వుద్యోగం వెలగబెట్టే కంపెనీ క్యాంటీన్‌లో అంతా తెలుగువారే కనపడ్తారు. ఆ కంపెనీ వుద్యోగస్తులంతా అచ్చం తెలుగే మాట్లాడుతుంటారు. అచ్చం తెలుగు మొహాలే కనపడుతుంటాయి. అమృతసర్ సినిమాహాళ్లలోని ప్రేక్షకులు కూడా అంతా తెలుగుభాషే మాట్లాడుతుంటారు. కడకు తన ఫ్రెండ్ చంద్రమోహన్ 'లా' చేసి, పార్కుల్లో వొత్తుకుని, హత్తుకుని పెళ్లిచేసుకున్న కాంచనకూడా కడకు తెలుగువాడికి పుట్టినబిడ్డగానే చూపబడుతుంది!

అప్పరాల్ జవానువుద్యోగం చేస్తున్న కృష్ణ అచ్చం పెర్లిన్‌దుస్తులే ధరిస్తుంటాడు. సిగరెట్టుకూడా తెగకాల్చేస్తుంటాడు. చంద్రమోహన్ తన చెల్లెలుమీద పుట్లో అపవాదు వచ్చిందని భరించలేక ఆత్మహత్య చేసుకునేందుకు అమృతసర్‌కు పారి

—కొరవ 10వ పేజీలో

ముఖ్యప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, నా భర్తగారైన కొప్పోలు వెంకయ్యగారుకు మొదలగు దురలవాట్లకులోనై డబ్బు వృథా చేయుచున్నట్లు తెలియుచున్నది మాకు ఆరుగురు పిల్లలున్నారు. కనుక నాభర్తగారికి యెవరైనా అప్పులు యిచ్చినా ఆస్తిని పరాధీనము చేయించుకున్నా చెల్లనేరవనియిందు మూలముగా అందరికీ తెలపడమైనది.

ఇట్లు,
కొప్పోలు ప్రభావతమ్మ,
వరిణిగ్రామము, కోవూరు తాలూకా,
నెల్లూరుజిల్లా.

ప్రకటన

కోవూరు కాపురస్తుడు శ్రీ యేనేటి నాగయ్య తన బాలాకు యావదాస్తులను గురించి 1-4-67 తేదిన సెటిల్‌మెంట్ పత్రం వ్రాయించి రిజిష్టరుచేసి తన తదనంతరం మాలో 1-వవారికి జీవిత హక్కున్నూ 2-వ వారికి సంపూర్ణ హక్కులున్నూ కలుగచేసివున్నాడు. అయనద్వారా మరెవ్వరైనా యేలాటి పరాధీనములుపొందినను అవి చెల్లనేరవు.

1. యేనేటి మల్ప్రమ్మ,
2. పర్వతాల నారాయణమ్మ,
నెల్లూరు.

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 50 of 1967

అబ్దుల్ వహబ్‌ఖాన్, అనంతపురం —వాది.

I Abdul Azeeg (son of Ebrahim Sab) Instructor, Industrial trainning institute, Chittoor. —ప్రతివాది.

పై నెంబరులో వాది పేరటికి ప్రతివాది వ్రాసియిచ్చిన ప్రోనోటు బాపతు రూ 274 లకు దావాదాఖలు చేయబడినది. 26-8-67 తేది పగలు 11 గంటలకుహాజరై ఆక్షేపణ యున్న తెలుపుకొనవలయునని యిందువల్ల తెలుపడమైనది.

యం. సత్యనారాయణరావు.
వాది వకీలు.

నర్సాపురం మునసబ్ మేజిస్ట్రేటు కోర్టులో

E.P, 124 of 67 O.S. 404 of 66

వనన దాలమ్మ — వాది (డి. హో.)
తగ్గుమిల్లి లక్ష్మమ్మ —ప్రతివాది (జె డి.)

ఈదిగువ నుదహరించినఆస్తి 28-9-67 తేది పైకోర్టువారివల్ల వేలం వేయబడును.

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తా॥ పాలకొల్లు సబ్ డి॥లో చేరిన పాలకొల్లు గ్రామం తా॥ ప్రతివాదికి హక్కుకర్తములు కల వేలంకావలసిన తనఖా ఆస్తి వివరం:

పాలకొల్లు కొత్తపేటలోని మునిసిపల్ లెక్కదాఖలా నె 2/393, 2/394 ర్లుగల డాబా భవంతి బావియాకుల యిల్లు స్థలముకు హద్దులు కొలతలు [తూ] పులి పుల్లమ్మ స్థలములోనుండి వాడకానికి వదలిన సందుమార్గము ఆ 46-1 అం. [ప] గందం సుబ్బమ్మ లక్కు వెంకటరత్నంగారి యిల్లు స్థలం ఆ 46-1 అం. రా ఆ పి ఎ ఆ 20 లు [ఉ] పులి వెంకటరత్నం వగైరాల యిల్లు స్థలం ఆ. 20 లు యీ హద్దులు మధ్య చతురం గజములు ఆ. 102 లు స్థలమున్ను సదరు స్థలములోని డాబా భవంతి బావియాకుల యిల్లు తలుపులు ద్వారబంధములు పై కప్పు నానావిధ వృక్షములున్నూ సహా.

—కంచుకూరి సూర్యప్రకాశరావు.
వాది తరపు అడ్వకేటు

ఎద్దాటు-గేయాలు

ఫ్రిబెర్స్‌లో ప్రైవేట్ రిపోర్టు

ధర్మరాజుల తిరునాళ్లు

శ్రీ బండి నాగరాజు

★

దీన్నే 'హీరోవర్షిప్' అన్నాడు సిమందొర!
'పెద్దల సేవింపుటొకటె'
యొఱుంగుదుము మనము!
'ఇంగ్లీషో(స్గ)ది'మాపే నద్భింది మనకు.

మనవులుగా వుట్టిన ధర్మజాదులంతా
మహారాజులుగానో, మాన్యులుగానో చచ్చి,
మన తిరుజాటునమయాల్లోవన్నా మనం
వుణ్యం నంపాయించుకునే నదితం,
తిరునాళ్లచెయ్యడగ్గ దేవతలుగా రూపొంది,
గుళ్లలోకూర్చుని గోడారతున్నారు-
వూజలోనం!

పావం! మనవులం మనం చెయ్యగపోతే,
వాళ్లగతి యేం కాను?
మన దేశవాళి దేవతలంతా
ఈ తరహా మనుష్యులే ఐనా,
ఇలాంటి వీరవూజలచేసి,
హీరోలమనిపించుకునేందుకు
ఇదొక గొప్పఅవకాశం నుడీ!

ధర్మరాజులవంశంవాళ్ళు మొదలుకొని,
ధర్మాత్ములదాకా వైసాలకు వుణ్యం
కొనుక్కొనితిన్నారు!
నెలరోజులు నిద్రలేకుండాచేశారు!!

హరిదానుల మొదలు వాడ వదినలదాకా
వాళ్లవాళ్ల వోదాకుదగ్గట్టు
పొట్టపోసుకున్నారు వుణ్యాల వణ్యాలతో!

ఎక్కడెక్కడి కుంటి, కురూపి, ముష్టు,
"బొల్లి-వ్యాధుల" వ్యాపార విక్రుకులంతా,
భారతదేశసౌభాగ్య ప్రదర్శకులైవచ్చివాలి,
వానకు తడిసిన నేలను వచ్చివ్రణంచేశారు!

బుద్ధుపట్టుకుని
బాల్‌రూం డాన్సులా మరిగిన మనుషులు,
ధర్మరాజులముందు
రంభురాళ్ళాల రాసిక్యంలో
మురిసిపోవడం వచ్చి అమాయకం!

ధర్మరాజులకు స్కిల్ గేమ్సు నేర్పించారు
మా స్కూల్ స్టూడెంట్సు!

ఎక్కడబట్టినా పాపిత్రులే;
ఎందుబాదినా Empty-Drama రావులే;
పీవర్కగన్నా ఆక్కినేనివారే!
అంతా 'వాటు-సినిమాదంగం'
అయిపోయింది గూడూరు.

గూడూరు-ఓడూరు ఒక్కచైంది
"వూజ్య-భక్తు"లతో!

వందలూ వేలూ తగలెట్టి
గుడ్డాముదొక్కారు రంకబబద్ధులు!
వాళ్ళ నవ్వానికి
ధర్మరాజాదులు హర్షాత్రువులురాల్చి
ఆ గుడ్డాం కాస్తా అర్పించేసి,
ఆనందం దిగదింగుకొన్నారు, పావం!

పబ్లైనిమిదేళ్ళతర్వాత గూడూరుతరవున
ఇంత వ్రసాదం లభిస్తుంటే
ఎవరు హర్షించరు?

బ్రోవది వాళ్ళో (సినిమాబ్రోవదికాదండో!
నిష్టం కాతివిగ్రహం) నివ్వులపోతారు-
(మామూలుగా నెత్తిన నివ్వులపోస్తాడు!)
అమె వొడి కాలలేదు, మహత్యం!

(అది వబికసిళ్ళలో ముందినగుడ్డ
అన్నారు గిట్టనివాళ్లు!)

వచ్చికుండలో నిళ్లు-
దాని అంచుమీద నిలబెట్టారట
నితారుగా వటాకత్తి;
అది గాలిలో మహత్తుగా నిలబడిందట!
హోళ్-వర్య-ము!!

ఇది వొక్తిదేనన్నారు
కళ్లారామాదిన "విభక్తులు"గూడా!
పాపాత్ములకట్టా కనిపించిందేమో?

నేనూ చూద్దామనే బయల్దేరాను-
మనం, పి (పావ/వుణ్య) అన్నులమో
తెలుసుకోవడం మంచిదేగదా?

దీకబిగొంలో నాకేమి కనిపించలేదుగాని
'ఉన్నత వృత్త స్తన భార మంధర
మరున్నారీ పరిరంభ సంభృత రోమాంచ
నమందితాంగు'డనై పెక్కు సెకర్లు....
దావుదప్పి కన్ను లొట్టబోయి,
బతికి బైటబడి
మన్నాడు న్యూలకు వేళకువెళ్లగలిగాను!

మరి యిది వుణ్యవిశేషమో,
పావఫలమో తెలిసినపెద్దలు చెప్పాలి!!

స్వగతాలు

శ్రీ నేతి శివరామశర్మ

★

రోద్దకు పోయినబోటవేస్తున్నారు మాదికలు
అవి డబ్బుకోసం వేస్తున్న పాదికలు.

కాన్సుకోసం బండిలోపోతున్న చూలింత
గతుకుల్లోబడ్డ కుదుపుకు బాలింతఅయింది.

తోడుగాపోతున్న అమ్మమ్మకల
అవిడగారి తర్రగారి బట్టతలకు తగిలింది.

ఎక్కడో హిందీసినిమాలో చూదినదృశ్యం
జ్ఞాపకానికివచ్చిన చూలింత చెల్లెలు
వక్కునుంది-
అదిచూదిన మునలిదంవతులూ
నొక్కుకున్నారు బుగ్గలు.

దొక్కలెండిపోయి బొక్కెడుగడ్డికి
నోచుకోని బక్కదిక్కిన గుఱ్ఱం
గతుకుల్లోబడ్డ బండిని
లాగలేక-ముందుకు వూగలేక
వాలుగడుగులు ముందుకేస్తే,
అరడుగులు వెనక్కువేస్తూంది- గుఱ్ఱం.

అరిపోతూ, వెలుగుతున్న
దీపాల వెలుగుల్లో రోద్దు-
జారిపోతున్న తన అందాన్ని
చూచుకుని మురిసిపోతూంది.

ద్వెయినేజిగోతుల్లో పడ్డది-
బ్రేకులులేని గుమాస్తాగాడి సైకిలు.
ద్వెయిజా డెబ్భయినందానికి
కనవడని భగవంతుడికి
వందనాలర్పించుకున్నాడు,
చందనతాంబూలాలిస్తానన్నాడు.

వంటకా వదిండికి
తంటాలువడి వడుగెత్తుతున్న
కాన్వెంటు అమ్మాయికి
కాలుజారింది.

ఏదో పెద్ద ఆఫీసరుకోసం
వేసుకున్న లేసుజాకెట్టు
ఖరీద వులుముకుంది, అమ్మాయి
కండ్లు నులువుకుంది.

కన్నీరు మున్నీరు గాకేదుగాని
రాకేదనకుండా కద్దనిండా
నింపుకుంది అక్రుతకాలు.

రోద్దు దిగజారుతున్న తన
అందాన్నిచూది
మునలితనం దగ్గరౌతున్న
వెలయాలి మనస్తత్వంలా
వెలవెలబోయింది.

ఎర్కడో తారిపోతున్న ధైర్యాన్ని
వుంజుకోమంటూ
ధైర్యాన్నిచ్చింది-ఒకమూల
నిలబడివున్న రోద్దుకోలరు.

మందిరోజులు వస్తాయనేధైర్యం
కంటికి కనిపించకపోయినా
ఒకనాటికైనా వినిపించదా
అన్నధైర్యం, మొండిధైర్యం
రోద్దుశెండుకోకల్గింది,
విదారంగా మూల్గింది.



(4 వ పేజీకొరవ)

అందివచ్చిన అదృష్టాన్ని కాలరాచిన అందాలరాణి

రీటాహరియా నిరుడు ప్రపంచసుందరి అయింది. అంతకుముందు తనను ప్రేమించినవాణ్ణి త్రోసిరాజన్నది. ప్రభుత్వం వద్దన్నా, వినక బాబ్ హోప్‌తో కలిసి వియత్నాం షికారువెళ్ళింది. మొత్తానికి రాజకీయంగానూ సందాలనం కలిగించింది. లండన్‌లో ఓసింగ్‌వెంట తిరిగింది.

చివరకు విసిగిపోయి, తన 'అందాల రాణి' పదవికి రాజీనామాచేసింది. ప్రపంచసుందరిఅయి ఇప్పటికి 168 వేలు సంపాదించింది.అందులో ప్రైజ్‌మొత్తం 52వేలు. 'ఆఫ్టరాల్' అంటుంది ఇప్పుడు.

బహుశా భారతదేశం తిరిగిరాదు అమెరికాలో ఎవరినో ప్రేమించిందట. అక్కడే వుండిపోతానంటుంది. హాలీవుడ్ కార అవుతుందేమో చూదాం!!

మూసీకినారే

వేనవి రెండునెలల మారిద్యం తర్వాత హైదరాబాదులో బంట స్టుడియోలు కళకళలాడుతున్నాయి. కొత్త స్టుడియోల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించదల దిన స్థలసేకరణకు నమాదారమంత్రి శ్రీ బాపూజీ ఉత్సాహంగా కృషిచేస్తున్నారు. ఒక చారిత్రకచిత్రం నిర్మించడానికి ఇక్కడ గల అవకాశాలను వరిశీలించేందుకు బొంబాయి నుండి కె. అసిఫ్ వచ్చారు. థియేటర్ ఉద్యోగుల ప్రథమ నమావేశం జరిగింది ఈ సందర్భంలో.

మూడు నంవత్సరాలక్రితం ప్రభుత్వం మాటయిచ్చింది నామమాత్రంధరకే స్టుడియోల నిర్మాణానికి స్థలం యిస్తామని. అమాట నిలబెట్టుకుంటున్న ది ఆంధ్ర ప్రభుత్వం.

హైదరాబాదు-విజయవాడరోడ్‌లో 8వ మైలు నమీపంలో అటవీశాఖ క్రిందవున్న అరువందల ఎకరాలు సినిమానగరానికి కేటాయించారు. ఇదీ హిమాయత్‌నగర్ నమీపంలోనేవుంది. ఇక్కడ స్టుడియోలు, ఇతర సినిమా వరిశ్రమలు, కాలనీలు, నెలకొంటాయి.

కొత్త స్టుడియోలకుగాను శ్రీ ఎల్. వి. ప్రసాద్‌కు, శ్రీ ఎన్. టి. రామారావుకు స్థలాలు యివ్వాలన్న నిర్ణయం జరిగింది. శ్రీ ప్రసాద్‌వద్ద మంది స్టుడియో సినిమా వరికరాలు వున్నాయి. దాదావు లక్షన్నర రూపాయలు విలువచేసే వరికరాలు జర్మనీ నుండి తెప్పించి నిద్ధంగా వుంచుతున్నారు శ్రీ రామారావు. కొద్ది రోజుల్లో స్థలాలు యివ్వడం, ఓ పిడాదిలోగా నిర్మాణం ప్రారంభం కావడం జాయం.

1958లో శ్రీ రామకృష్ణవసాద్ నిర్మించిన సారదిస్టుడియో ప్రభుత్వం యిచ్చిన రెండున్నర లక్షల యిజారాన్ని వద్వియోగం చేసుకున్నది. అభివృద్ధి సాధించింది. ఉన్న మూడు ఫ్లోర్లుకాక, మరొక ఫ్లోర్ తయారైంది. మాగ్నెటిక్ రికార్డర్, ప్లేబాక్ యంత్రం, బూమ్ తెప్పించారు. క్రేజాకూడా పిర్చరచారు. రైట్లు నరఫరా కాగానే రెండవయూనిట్ వని ప్రారంభిస్తుంది. సెప్టెంబరువాటికి యిదీ వస్తాయి.

సారథిలో రెండు కొత్తచిత్రాలు

మధుపిక్చర్స్ వారి నాల్గవచిత్రం, ప్రసాద్‌అర్టు పిక్చర్స్‌వారి కొత్త చిత్రం సారథిలో ప్రారంభమైవాయి. మధువారు తెదిని 'గృహప్రవేశ'ని తెలుగులో నిర్మిస్తున్నారు. దీని తొలిదృశ్యాన్ని శ్రీ చక్రపాణి క్లాపర్ బాయ్‌గా వ్యవహరించారు. నవయుగ శ్రీనివాసరావు అతిదింకు స్వాగతం చెప్పారు.

పి. ఎ. పి. నుబ్బారావుగారు నిరాడంబరంగా తమ కొత్తచిత్రం ప్రారంభించారు. దర్శకుడు నవరాత్రి రామారావు, వాగేశ్వరరావు, జయలలిత, నాగభూషణం, బలం, ప్రభాకరరెడ్డి, రమాప్రభ వగైరా నటవర్గం.

మొరార్జీకి నివేదించుకున్న ఆవేదన

పారపాటున మొరార్జీకి పిలిం నిర్మాతలు నివేదించుకున్న విషయాలు 4 వ పేజీలో అశీర్షికక్రింద రాలేదు. ఇక్కడ ఇస్తున్నాము. దయచేసి దాని కొరవగా దీన్ని చదువుకోవలసిందిగా పాఠకులకు మనవి:-

థియేటర్ యజమానులను, మేజినబీ నటుల్ని మినహాయిస్తే మొత్తం మీద సినిమా వరిశ్రమ అధ్వాన్నస్థితిలోవుంది. పీజీకేటికి పడేనష్టం పెరుగుతూంది. గత అయిదేళ్ళలో నిర్మాతలు, పంపిణీదారులు 46 కోట్లు నష్టవడ్డారు. ఈ అయిదేళ్ళలో ప్రభుత్వం సినిమా వరిశ్రమవల్ల 130 కోట్లు నంపాదించింది. నిర్మాణమైన చిత్రాలలో పదిశాతంమాత్రమే లాభాలు నంపాదించాయి. 25 శాతం చిత్రాలకు పెట్టుబడి గిట్టింది. 65 శాతం చిత్రాలకు పెట్టుబడులలో పదినుండి 60 శాతంవరకు నష్టం వచ్చింది.

సినిమా చూడడానికి ప్రజలు చెల్లించే ప్రతిలక్షల పాయలలో 35 వేలు వినోదంవన్ను, 35 వేలు థియేటరు యజమానికి, మిగిలేలు డిస్ట్రిబ్యూటరుకుపోగా, నిర్మాతకువచ్చేది 20 వేలు. అంటే 20 లక్షలతో చిత్రంతీసిన నిర్మాతకు థియేటర్ కలెక్షన్ కోటిరూపాయలు అయితేగాని అతని పెట్టుబడిరాదు.

నిరుడు 350 చిత్రాలు తయారైనాయి. 26 కోట్లు ఖర్చయింది ప్రజలు 70 కోట్లు చెల్లించారు. నిర్మాతలకు వచ్చింది. 14 కోట్లు రాష్ట్రప్రభుత్వాలకు వినోదవువన్ను రూపంలో 25 కోట్లు వచ్చింది అంటే నిర్మాతలకు 12 కోట్లు నష్టం, ప్రభుత్వానికి 25 కోట్లు ఆదాయం వచ్చిందన్నమాట.

హిందీలో రాజ్‌కపూర్, లేదా దిలీప్ నటించే చిత్రానికి 80 లక్షలవరకు అవుతుంది. తెలుగులోనూ మంచినటులతోతీసే చిత్రానికి కనీనం పదిలక్షలవరకూ అవుతుంది.

మరపురాని కథ

(4 వ పేజీ కొరవ)

పోయివచ్చి కృష్ణకు ప్రెండ్‌అయిపోతాడు. ఈ జీవాను కృష్ణే చంద్రమోహన్‌కు అరంపెసి అసిస్టెంటు మేనేజర్ వుద్యోగం యిప్పిస్తాడు.

ఒకరోజు కాంచన కృష్ణకు బెడ్‌కాఫీ తెస్తుంది. కృష్ణ పడకమీద యింకా నిగడదన్ని వడుకొనివుండాడు నిద్రలేవకుండా. కాంచన 'బెడ్‌కాఫీ' అని అరిస్తే నిద్రలేస్తారు. అన్యుడు అకస్మి నిద్రమొహంగా వుండదు.అర్యంబాయిలెట్ చేసుకున్నట్లుగా కడకు తల అన్యుడే అర్ధంముండు దువ్వుకొన్నట్లుగాకుండా వుంటుంది. అన్యుడే యిస్త్రీ చేసుకున్న పెర్‌ఫెక్ట్ ప్లాక్‌వర్సు వేసుకొనివుంటాడు! తెలుగు సినిమాల్లో దర్శకత్వం యింత పొర్యాగ్యంగావుంటుందని ఎవరనుకొంటారు? అర్మాదాబాబు!

ఇక డైలాగ్స్ మామూలుగా మాట్లాడుకున్నట్లుండవు. ఏదో వుస్తకాల్లో పాతలు మాట్లాడుకొన్నట్లే వుంటాయి. పీనన్ని వేశంకూడా దృశ్యవరమైన ధ్వన్యాత్మకంగా వుండదు. అంతా వాద్యంగానే సాగిపోతుంటుంది. కథను అర్థం వర్థం లేకుండా పాడుదార్లన్ని త్రిప్పకాడు. 7,8, మంది మదిందిన మదవుపేమగుల వంటిలేదాగడ్డెలగుర్రాలవంటి,శేదాపావలా రంపెసినరుకులా గోవరించే అమ్మాయిలతో వాణిశ్రీ పెద్‌లో డ్యాన్సు సీను పెట్టాడు డ్యాన్సుపేరుతో ఐదునిముషాలు గంతులేసి గావుకేకలేసి వాణిశ్రీని వార్నంతా వదిలిపెట్టేసి వెళ్ళిపోయినట్లు చూపి, ఆతర్వాత విలన్ వాగభూషణంతో పికారవు ఇంటర్వ్యూసీన్ వొకటి పెట్టి వూళ్లో అనుమానాల్ని రేకెత్తిస్తాడు.

నరే యిక యీ కరువురోజుల్లో యీ 3 గంటల సినిమాలో లోబడాలు, వంటకాలస్సుకింద అర్ధగంటదాకా వేస్టు చేస్తాడు ఓ డర్టీఫార్స్!

ఇట్టాంటి పొర్యాగ్యవు చిత్రంలో మహాకవి 'గురుడాడ' డ్రీమ్‌సీన్ ఎందుకోమరి! అమాత్రం బడియా వచ్చినందుకుమాత్రం అభినందిందాలి! యాక్టర్లందర్నీ దవటల్ని చేసిపారేశాడు దర్శకుడు. వాళ్ళదగ్గర్నుండీ నరియైన యాక్టన్సును పిండలేక పోయాడు. వాణిశ్రీ యాక్టన్ వొకమోస్తరుగానే వుండిందిగాని, ఆ పాత్రము వోవర్‌డోన్‌లో నడిపించాడు, వానాపిచ్చి చేష్టలు చేయించి త్రిప్తు వట్టించాడు. నిన్నగాక మొన్న పినిమాల్లో చేరిన వాణిశ్రీ యింతలోశేయింత యిబ్బంది గండులాగ తయారుకావడం ఆశ్చర్యంగానేవుంది. అదేం ఖర్మోగాని యిందులో వచ్చే వీవొక్కనటుడుగాసీ నటిగాసీ వొక్కనిముషంసేవు తెరిపారచూడలేనంత చండాలంగా వున్నారు.

కనీనం మామూలు స్థాయిలోనైనా సినిమాలు తీయలేనివార్ని నిలబెట్టి వరువు దీసే చట్టమేదైనా రానిదే యిట్టాంటి పొర్యాగ్యవు చిత్రాలు విడుదలగాకుండా వుండవు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరుకోర్టులో

కావలి నబ్‌కోర్టు ఐ. పి. నె 6/62 రు యేటూరు వెంకటనుబ్బారెడ్డి-తండ్రి రోశిరెడ్డి, చేవూరు, కందుకూరు తా॥ నెల్లూరు జిల్లా —యిజాపెట్టెంటు.

పై నెంబరు పిటిషనింగ్ క్రెడిటర్లు (1) కుంకాల రామిరెడ్డి, (2) నక్కల వెంకయ్య నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరుద్వారా కావలి నబ్‌కోర్టులో దాఖలుచేయబడియుండు విక్రయము రద్దు పిటిషన్ (Petition under section 53 of the Provincial Insolvency Act.) విచారణలోవుండగా నదరు పై పిటిషనింగ్ క్రెడిటర్లు తమకు యిక యేలాటి ప్రమేయము పై పిటిషన్‌తో లేదనిన్ని నదరు యిజాపై విక్రయము రద్దు పిటిషనును విచారణ చేయవలసినదిగా కోరేయెడల అట్టివారు యీ ఆఫీసులో 16-8-67 తేది వగల 2 గంటలలోగా తెలువవలెను.

—బి. విశ్వనాధం,
అఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

కర్షకలోక బాంధవుడు

స్వర్గీయ గూడూరు వెంకటచలం

స్మారకనిధి విరాళాలకై శ్రీ నార్ల విజ్ఞప్తి

డాక్టర్ గూడూరి వెంకటచలం స్మారక నిధినంఘం అధ్యక్షులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"డాక్టర్ గూడూరి వెంకటచలం మన వ్యవసాయ రంగానికి చేసినసేవ యావదాంధ్ర ప్రజానీకానికి, ముఖ్యంగా రైతులోకానికివిదితమే. మన రైతాంగానికి ఆధునిక వ్యవసాయ విధానాలతో పరిచయం కల్పించాలని, వారి వ్యవసాయ విధానాలలో విప్లవం తీసుకురావాలని ఆయన అహోరాత్రాలు శ్రమించారు. ఇంతేకాక దేశాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యా పరిష్కారానికి హెచ్చురాలుబడినిచ్చే కొత్త వరివంగడాలు అవసరమని భావించి, ఇందు నిమిత్తం మనిలానుండి "తైచుంగ్ నేటివ్-1" వరివంగడాన్ని మనదేశానికి తీసుకువచ్చి, ఎన్నో విమర్శలమధ్య దాన్ని మన దేశంలో సాగుచేయించి అత్యధికమైన గింజ రాలుబడిలో దాని కదే సాటి అని ఆయన నిరూపించారు.

ఇప్పుడుదేశంలోనిలక్షలాదిఎకరాలలో ఆ వరివంగడం సాగుచేయబడడానికి శ్రీ వెంకటచలంగారికృషే కారణమనిఅందరికీ తెలిసిందే. అలాగే టాంగానియా మొదలైన దేశాలకువెళ్ళి కొత్త విత్తనాలను, మొక్కలను మన దేశానికి తీసుకరావడానికి ఆయన కృషిచేశారు. మన వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలకు ప్రశంసా సూచకంగానే కేంద్రప్రభుత్వం ఆయనకు "పద్మశ్రీ" బిరుదు ప్రదానం చేసింది.

ఒకప్రక్క ఆరోగ్యం దెబ్బతింటున్నా, విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు హెచ్చరిస్తున్నా వినకుండా ఈ మహత్తర కృషిలోనే ఆయన శాశ్వతంగా కన్నుమూశారు.

శ్రీ వెంకటచలంగారిది పెద్దకుటుంబం. దాన్ని ఆయన దాదాపు నిరాధారంగానే వదలి వెళ్ళిపోయారు. అందువల్లనే స్మారక నిధినంఘం ఏర్పడింది. అలాంటి కర్షక లోకబాంధవుని స్మారకనిధికి విరివిగా విరాళాలివ్వడం ఆయన సేవలనుపొందిన ఆంధ్ర రైతాంగం కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని వారు పాలించగలరని ఆశిస్తున్నాము. విరాళాలను "డాక్టర్ సూరపనేని కృష్ణమూర్తి, కోశాధికారి, డాక్టర్ గూడూరి వెంకటచలం స్మారకనిధినంఘం, గవర్నర్‌పేట, విజయవాడ-2 కు పంప ప్రార్థన".

వారంవారం

(3 వ పేజీ కొరవ)

గగ్గ్ర బడోయిందో, మన రాజకీయార్థిక శరీరానికి రావలసిన రోగాలన్నీ వచ్చినవి. ఇదివరకు కాంగ్రెసును ఆశీర్వదించిన జనమే యెదురుతిరిగినారు. లేకుంటే చైనాతో అంత పెద్ద యుద్ధం జరిగినతర్వాత దేశంలో మార్క్సిస్టులు ముఖ్యమైన కొన్ని ప్రాంతాలలో బలపడిపోయి ఒకతావున ముఖ్యమంత్రి పదవినీ-మరొకతావున ఉప ముఖ్యమంత్రినీ పొందగలిగేవారా?

ఐతే కాంగ్రెస్‌నంస్థకు ప్రతిపక్షంగా ప్రజాస్వామికమైన ఒకపార్టీ బలీయంగా ఎందుకు ఏర్పడలేదంటే, ప్రజానీకం కేవలం కుడివారినీ లేక ఎడమవారినీ విశ్వసించదలచుకోలేదు. విద్యార్థులలో ఇటూ అటూ పక్షపాతాలేర్పడినవేగాని, వీరిలో ఎవరూ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా పొందగలిగినవారుగా లేకపోయినారు. ఇందుకు నమయం పట్టింది. ఈనాడు కాంగ్రెసులోకంటె సమర్థులైనవారు, దేశభక్తిగలవారు, మేధాశక్తిగలవారు, దీక్షగలవారు చాలమంది ప్రతిపక్షాలలోవున్న నంగతి విదితమే. ఐనా, కుడి-యెడమ ప్రతిపక్షాలేవీ కాంగ్రెస్ బదులుగ్గాప్రభుత్వం చేయగలశక్తిని నంపాదించలేకపోయినవి. అందువలన కుడి-ఎడమలు కలిసి ఒక ఒప్పందానికి రావలసియున్నది. ఆ ధోరణికి రాజాజీ ప్రోత్సాహం పాఠకులెరుగుదురు.

ఇప్పుడు లోహియా ప్రోత్సాహాన్ని వింటారా?: "పార్లమెంటులో శ్రీ అతుల్ బిహారి వాజపాయిని వింటూవుంటే, ఆయన శ్రీ డాంగే, శ్రీ గోపాలన్ నలలంగా ఒక ప్రభుత్వంలో పనిచేయగలరని తోచింది. (శ్రీ బలరాజ్ మధోక్, శ్రీ శ్రీకంఠన్నాయర్ వంటివారు కలిసిరావడానికి కొంతకాలం పడుతుంది). వీరు ప్రసంగించిన అంశంలో ప్రధానమంత్రి వీరివలెనే మాట్లాడింది. ప్రసంగాలలో చాల ఆర్భాటం కనిపించింది, చివరకేమైనది? పశ్చిమాసియా రంగానికి ఒక్క సైనికుణ్ణి పంపలేదు, ఒక వైద్యసహాయకబృందాన్నయినా పంపలేదు. ఏ పక్షానికైనా కావలసిన సాయం అందించే ప్రసక్తి రానేలేదు. తీరా చర్చ వద్దకు వచ్చేసరికి పతిఒక్కరు తటస్థులు, అలీనులు."

ఇంకా వినండి: "ప్రతిపక్షాలన్నీ, ఆ లెక్కన, విదేశీనీతిలో కలసి ఎందుకు రాకూడదు? రష్యా, అమెరికాలు భద్రతా మండలిలో మన పార్థసారథి సూచించిన దానికంటె తక్కువస్థాయిలోనే ఒకరితో ఒకరు ఒప్పందానికివచ్చిన ఘటననుచూచిననే కొంత ఆశ్చర్యపడ్డాను. మన రాజకీయవేత్తలు దీనిపై ఆలోచించవలెను. అమెరికా-రష్యాలు దగ్గరకు వస్తుంటే, వాటి అనుయాయులు పోట్లాడుకుంటూ వుంటారా?"- 'Mankind'(మాన్‌కైండ్-మానవజాతి) 1967 జులై నంచిక.

పైవ్యాక్యంలోని ఆఖరు వాక్యపు తాత్పర్యాన్ని కొన్నివారాలక్రితం రాజాజీ 'స్వరాజ్య' లో తన ధోరణిలో ప్రస్తావించారు.

ఈవిధంగా కాంగ్రెసేతరులు జాతీయ ప్రభుత్వంకోసం బాటను సుగమం చేస్తూవుంటే, వారికంటె సులభంగా దానిని ఏర్పరచగల కాంగ్రెస్ ఆ సూచనను తిరస్కరించడం శోచనీయం.

నెహ్రూనే గనక యిటువంటి పరిస్థితి ఎదుర్కొనివుంటే, తన ద్వారానే జాతీయ నిర్మాణం జరిపించి వుండేవాడు. అన్ని జాలాలను ఆలోచనబట్టి ఏయిజమును వర్జించనీయని మహానుభావునికి యిదొక లెక్కా!

' ' '

నెహ్రూ దేశానికిచ్చిపోయిన విమూడంశాలున్నవి: 1) పరిపాలనా విధానం, ప్రజాస్వామ్యం 2) విదేశీసాయంతో ప్లానింగ్ 3) అలీనమైన విదేశీనీతి.

ఎవరధికారంలోకి వచ్చినా (మిలిటరీవారుతప్ప) మొదటి అంశం, మూడవ అంశం గొప్ప మార్పులేకుండా కొనసాగుతవి. మార్పు వచ్చినా తెలియకుండా వస్తుంది-అంత స్వల్పంగా, సూక్ష్మంగా వుంటుందా మార్పు. పరిపాలన పరిష్కారం కానిది ప్రజలకు నమ్మకంకాదు.

రెండవ అంశంలో నిశ్చితమైన మార్పు వస్తే దేశానికెంతోలాభం. మనకిప్పుడున్న దాంద్యం, వుల్బణం వుండవు. చాల జాగ్రత్తగా జరిపి నడుస్తుంది. ఆవిధంగా నడిపించడానికి చాల ధైర్యం కావలెను. అట్టి ధీరుడు మన కు మహాత్ముడై వెలసి మనకు మహోపకారస్తి చార్జింది కాలధర్మం చెందెను.

ధైర్యంలో, సాహసంలో గాంధీని కొంతవరకు నమీపించగలవారు మనలో యిప్పుడొకరున్నారు. నర్వతంత్ర స్వతంత్ర ధోరణిలో ఆయన గావించే ప్రసంగాలందరికీ నచ్చవు. ఆయన కొరకరాని కొయ్య అని సాధారణమైన అభిప్రాయం. కాని ఆయన పలుకులు ఏ విషయంలోనైనా శ్రద్ధతో గమనించదగినవి. ఆయనకొక పేరున్నది-లోహియా.

విదేశీసాయం విషయమై ఆ ధీరుని వదనం వింటారా?: "ప్రభుత్వంవేసిన ప్లానులు స్వతంత్రమైన ఆర్థిక ఆలోచనను, ఉత్సాహాన్ని నాశనంచేసినవి. ఇతరదేశాలనుండి డబ్బుతేవడం, ఆదాయ-వ్యయాల లెక్కను నరిచేయడం, ఒకటి రెండు ఫ్యాక్టరీలను ఏదోవిధాన కట్టడం, ఇదీ వరస. ఈలోగా దేశంలో క్షామం ఎక్కడో ఒక చోట నడుస్తూనేవుంటుంది. మన పరాధీనస్థితిని గమనించండి. మొదటిప్లాను కొలంబోప్లానులో భాగం. రెండవది మసాచుసెట్స్ కెన్నా బీనంస్థ, హార్వర్డ్ విశ్వవిద్యాలయం సాయంతో తయారైనది...విదేశీ సాయాన్ని పూర్తిగా తిరస్కరించవలెను. దానిలో ఏమీ లాభంలేదు. మన మానసాలను నంపూర్ణంగా అది చెడగొట్టింది. ప్రతిపక్షాల చర్యలలో నిత్యం అది కన్పిస్తూనే వున్నది. విదేశీ సాయం మన అంతరంగాలను పాడుజేసింది... ఈ విదేశీసాయమే మనకుజరిగిన అపకారాలలోకల్లా గొప్పది. మన రాజకీయాలలో, మన ఆర్థిక వ్యవహారాలలో, మన పరిశ్రమలలో, మన వ్యవసాయంలో అది ప్రవేశించింది. భారత దేశం తన శరీరాన్ని మానసాన్నీ యితరులకు గోల్పోయినది...."

ఇంకా వినండి: "మనం రష్యావైఖరిని నరిగా అర్థం చేసుకోవలెను. చైనాను పోగొట్టుకున్న తర్వాత అమెరికాకు ఇండియావంటి ఆధారం కావలసివచ్చింది. స్టాలిన్ తర్వాత రష్యాకు అవలి చైనాకు విరుగుడుగా మరొకశక్తి అవసరమైనది. 1954 లో కృశ్చేవ్, మికోయాన్ భారత కమ్యూనిస్టు నాయకులను కలిపినారు. అది మొదలు కదలిక కలిగింది. 1955 జూన్‌లో పరస్పరం చర్చలు జరిగినవి. ఇండియా-రష్యా స్నేహం కుదిరింది. రష్యా-అమెరికాలకు రెంటికీ చైనాకు విరుద్ధంగా ఒక శక్తి కావలసివచ్చింది."

ఇంకా వినండి: మొదటిప్లానులో విదేశీ సాయం అయిదు పాయింట్ ఎనిమిది శాతం. రెండవదానిలో 21 వ శాతం. మూడవదానిలో 25 వ శాతం. ఈ విధంగా విదేశీసాయం భాగం వృద్ధి అవుతూవుంటుంది. ఆదాయం ఏమైనది? మొదటిప్లానులో సాలుకు 4 వ శాతం పెరిగింది, రెండవదానిలో సాలుకు 2 వ శాతం, మూడవశాతం రెండుపాయింట్ అయిదు. (లక్ష్యం అయిదుశాతం) ఈ అంకెలవల్ల తేలిందేమనగా విదేశీసాయం ఎక్కువైనది, ఆదాయం తగ్గినది. కావున ఈరకం విదేశీసాయాన్ని ఆపివేసి, మన జాతీయాదాయాన్ని పెంచుకోవడం అవసరం."

ఇంకా వినండి: "... మన రుణభారం విపరీతంగా పెరిగింది. .... మన అప్పులు 200 రెట్లు పెరిగినవి. మన ఆదాయం, పెట్టుబడి, పరిశ్రమ, వ్యవసాయం దానితో పాటు పెరిగితే మంచిదే... స్వయం నంపూర్ణ ప్రయత్నమే గొప్పది.... అమెరికా, రష్యాలకు (రష్యన్లు తమ పూర్వస్థితిని విస్మరించినారు) మనదేశంలో కావలసింది ఒకటే: ద్రవ్యం బాగా ఖర్చుపెట్టి, భోగాలన్నీ అనుభవించగల ఒకవర్గం. వారికి తమ అభిప్రాయాలర్థం కావలెను. వాటిని తాము ప్రచారం చేయవలెను. ఈ విషయంలో ఆ రెండు రాజ్యాలలో నంఘర్షణ లేనేలేదు."

వివరణ ఇంకా చాలావుంది. అదంతా ఏకరువుపెట్టి, పాఠకులను విసిగించను. ఆలోచనాపరులైన చదువరులకింతమాత్రం చాలునని మా విశ్వాసం.

—

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

ఒకరి సాయంతో తన స్థితిని భద్రపరచుకుని, మరొకరి (ఆ ఒకరి వైరి) మైత్రిని నంపాదించిన ఈ ఆపాజ చరిత్ర ఒక వింత దృశ్యం కాదా?

' ' '

ఏదైనా భయానికి అదంతా జరుగుతున్నదో, ఆ చైనాలో అంతరంగికంగా ఘోష తగ్గలేదు. తగ్గకున్నా, బర్మాతోపాటె ఇండోనేషియాతో మళ్ళీ చైనా పేచీపెట్టుకున్నది.

ఇన్ని గొడవలలో అది మనపైకిరాదని అజాగ్రత్తగా మనం వుండే వీల్లేదు. మన నరిహద్దులో దాని నమీకరణ దిట్టంగానే వున్నది.

పాక్ చర్యలు అట్లే వున్నవి. చైనా-పాక్ సీమలు తోడుదొంగలై మనకు అపకారం తలపెట్టవచ్చును. ఇజ్రాయిల్ వైమానిక చర్యలననుకరించి మన శత్రువులు అకస్మాత్తుగా ఏదైనా చేయగలరనే భీతి మన పార్లమెంట్‌లో వెల్లడియైనది. అది తమకు స్ఫురించిందనీ, అట్టి అవాంతరాన్ని ఎదుర్కొనేయత్నం జరుగుతున్నదనే మన ప్రభువులు పల్కినారు.

మనమీద పాక్ ప్రదర్శనాలన్నీ ద్వేషంతో కూడివున్నా మనతో స్నేహం కావలెనని అయూబ్‌ఖాన్ అన్నారు. ఇందిరాగాంధి లా-భసపాయంగా దానికి తగినట్లు నమాధానమిచ్చింది.

చైనావల్ల ప్రమాదంవస్తే మనకంటే ఎక్కువగా పాకిస్తాన్ అనుభవించబోతుంది. అది తథ్యం. ఈ నత్యాన్ని లీలగానైనా గ్రహించి అయూబ్‌ఖాన్ ప్రవర్తిస్తే భారత-పాక్ మైత్రిసాధ్యం కాదు.

—

కూనిరాగాలు

లోకబంధు

(5 వ పేజీకొరవ)

భాషకుచెందిన పదం ఒక్కటికూడాలేదు! మచ్చుకు ఒక్క హిందీపదంకూడాలేదు!

కేంద్రప్రభుత్వంక్రిందవుండే సెంట్రల్ డిపార్టుమెంటులోకూడా అరవ్వారు సొంతతెలివి వుపయోగిస్తున్నారు. అరవదేశంలో అరవభాషలో ముద్రిస్తే తెలుగుదేశంలో తెలుగుభాషలో ఎం. ఒ. ఫారాలు ముద్రింపమని అడిగేనాధుడేడీ? తెలుగు, ఇంగ్లీషు తప్ప మరో భాషావడాలుకేకుండా మనం మాత్రం ఎందుకు ముద్రించుకోగూడదు? మన తెలుగుభాష ఎంత దురదృష్టకరమైంది! దేశం మొత్తంమీద హిందీతర్వాత తెలుగుదే రెండోస్థానమైతే; యునెస్కోవారి 'కొరియర్' అనే అధికారిక పత్రికను అరవంలోకూడా అచ్చువేయించే ఏర్పాట్లు చేసుకున్నారు. యునెస్కోవారి డబ్బుతో అరవభాష అభివృద్ధి స్థాయిపెరిగిపోతున్నది! హిందీతర్వాత వొక్క అరవంలో తప్ప మరింకే భారతీయ భాషలోను ఆ పత్రిక వెలువడ్డంలేదు! ఆ దాన్నుకూడా అరవంకే దక్కింది! తెలుగుకు ఇన్నివుండి కూడా ఏవొక్కటీ దక్కడంలేదు.

—

Nellore Municipality

TENDER NOTICE

Sealed tenders will be received by the under Signed on 24-8-67 till 4-00 P.M. for supply of 6000 litres of Larvacidal Oil for every month appaoximately till march 1968, for Anti-Larval operations in the Nellore Municipality for the year 1967-68. With full particulars of the offer and time of guarentee. The intending tenderers should pay the Tender deposit of Rs. 1000/- into the Municipal Treasury, Nellore and enclose the challan with the tenders. The tender schedule form can be had at Municipal Office in all working days from 10-30 a.m, to 5-00 p.m., on payment of Rs. 2/- into the Municipal treasury.

The tenders will be opened at 4-30 p. m. on 24-8-67 in presence of the tenderers present at the time.

(Sd.) M. Gowrisankara Rao,
Municipal Health Officer &
Sec. & Special Officer incharge.

గొప్ప హస్తసాముద్రికం

దైవశక్తిచేత A వుల్లారెడ్డిగారు మనిషిని చూడగానే జ్యోతిష్యము హస్తసాముద్రికం అద్భుతముగా చెప్పగలరు. అవసరమున్నవారు ఈ క్రిందిఅడ్రసుకు వచ్చి తప్పక నంప్రదించండి.

అడ్రసు: ఏపర్చుకాలనీ,
తుమ్మలచర్ల రంగయ్య నగర్
లక్ష్మీపురం, స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు-2.

ప్రకటన

నెల్లూరు శిఖరంవారివీధిలో వార్డు నెం. 18/85-86-87 గల యిండ్లు అనుమానంలో వున్నవని వ్యవహారం జరుగుచున్నది. నేను, నా మైనరు తమ్ములు యిద్దరు అనుమానంలేదని; వుండి నా తమ్ములను బద్దగించదని మేము వాదన చేయుచున్నాము. నదరు పై హైకోర్టు వ్యవహారమునకుగాను రు 10,000 కావలెను. పైయిండ్లను అనుమానము పెట్టగలము. పూర్తి వివరములకు: గునుపాటి శెల్పపిళ్ల శిఖరంవారివీధి - నెల్లూరు.

బాపట్ల నబుకోర్టులో

S.C. 201/64 & E. P. 273/65

మువ్వా వెంకటేశ్వర్లు — డిక్రీహోల్డరు.

Vs.

పమిడి ధర్మారావు—జడ్జిమెంటుడెట్టార్.

గుంటూరు డి॥ బాపట్ల నబ్ డి॥ యిలాకా భట్లూరునుదుపాలెం గ్రామం కాపురస్తుడు ప్రతివాది కాపురుడు జప్తుచేసి వేలంకావలసిన స్థిరాస్తి వివరం:

(1) D. N. 146/1 యు 4-61 టు యిందులోని నమస్తిన ప్రతివాది నగం యు 2-30½ టు హెక్టార్లు 0-932 సీరిమెరక నర్కారుపాట రు 8000-00 లు.

(2) D. N. 113/1A యు 4-84 టులో ప్రతివాదికినమస్తిన నగం యు 2-42 టు-హెక్టార్లు 0-978 సీరిమెరక నర్కారు పాట రు 3000-00 లు. వేలంవాయిదా 4-9-67 తేది.

—పనుపులేటి కోటేశ్వరరావు,
వాది అడ్వోకేటు.

పల్లెలవార్తావళి

(5 వ పేజీ తరువాయి)

400 రూపాయలు జీతంలో వేసుకునే బి. డి. ఓ. కు ఉపాధ్యాయుల కడుపు మంట ఎట్లా తెలుస్తుంది? ఉపాధ్యాయులకు సంబంధించిన ఫైల్సు పాత బి. డి. ఓ. సుబ్రహ్మణ్యంగారు దగ్గ ఎక్కడున్నవో ఈనాడూ అక్కడే వున్నవి. వాటిమీద దుమ్ముతుడిచిన పాపానకూడా పోలేదు కొత్త బి. డి. ఓ. గారు".

ఇంకో ఉపాధ్యాయుడు "పాదలకూరు టీచర్ల యమయాతన" అని హెడ్డింగు పెట్టి ఇలా వ్రాస్తున్నారు:-

"జూన్, జులైనెలల జీతాలకు మేము ఇన్నటికి నోచుకోలేదు. రాధాకృష్ణమూర్తి గారు వచ్చిందిమొదలు ఒక్కనెలకుకూడా సకాలంలో జీతాలురాలేదు. ఒకనెలలో అలాట్‌మెంటులేదని, ఇంకోనెలలో చెక్కు పుస్తకంలేదని, మరోసారి గుమాస్తా సెలవులోవున్నాడని; గుమాస్తా చెక్కులువ్రాసి నప్పుడు బి. డి. ఓ. గారి సంతకం కాలేదని–ఈవిధంగా ప్రతినెలలో ఏదోఒక కారణంతో జీతాలు వెనుకబడిపోతున్నాయి. రెండునెలలు గడచినతర్వాత ఒక నెలకు, మూడోమాసంలజరున ఒకనెలకు, వారికి బుద్ధిపుట్టినప్పుడు, వారికి దయకలిగినపుడు ఇస్తున్నారు. దీనివల్ల మేము ఇవ్వవలసినవారికి మాటప్రకారం ఇవ్వలేక, పరపతి పోయింది. బియ్యపుగింజలు కూడా బదులు పుట్టక కుటుంబాలు కుటుంబాలు పస్తుమాడవలసివస్తున్నది.

"1966 ఏప్రెల్‌నాటి ఇంక్రిమెంట్లు కూడా ఈనాటికి పాస్‌కాలేదు. సమితి ఆఫీసు రెండుసార్లు ఇన్‌స్పెక్షన్ జరిగిందట. ఆ తనిఖీచేసిన పెద్దఅధికార్లకు ఈ లోపం కనిపించకపోవడం మా దురదృష్టమేనేమో!

"ప్రావిడెంటుఫండు లెక్కలు జిల్లా పరిషత్తునుండి నాలుగేళ్లనుండి రాలేదు. జి. ప. వారి నడిగితే సమితినుండి అకౌంట్సు రాలేదని జవాబు. పేద ఉపాధ్యాయులను ఈ విధంగా బాధలకు గురిచేయడంలో బి. డి. ఓ. గారి ఉద్దేశ్యమేమిటో వూహించలేకున్నాము. కలెక్టరు గారు, జిల్లా విద్యాశాఖాధికారిగారు, జి.ప. గారు మా మొరాలకించి, బి. డి. ఓ. గారిని కొన్ని వారిలోపెట్టి, మేము వస్తులతో పాఠశాలలకుపోయి పనిచేసే నికృష్టపు పరిస్థితిని తొలగించవలసిందిగా మరీ మరీ ప్రార్థిస్తున్నాము."

హృదయమున్నవారికి ఈగోడు చాలు. మళ్లీ మా వ్యాఖ్యలెందుకు!

రెండుస్కూళ్లు పొయ్యాయి-ఒకటి వచ్చింది!

ఆంధ్రప్రభుత్వం దివాలాతీయడంతో ఈ సంవత్సరం అన్ని 'కట్' లే. కొత్త స్కూళ్లులేదు; బకాయలకుకూడా పైసాలులేవు. అందువల్ల కొత్తస్కూళ్ల ప్రారంభోత్సవాల సందడి లేనేలేదు!

రాష్ట్రంలోని ఏజిల్లాలోకూడా ఈ సంవత్సరం కొత్త హైస్కూలు-టూ వచ్చినట్లు లేదు. అట్లాంటిది మన జి. ప. వాళ్ళు ఒక స్కూలును సాధించారు. నెల్లూరుతాలూకా సౌత్‌మోపూరులో ఒక హైస్కూలును ప్రభుత్వం మంజూరుచేయడం, జి. ప. ఏర్పాటు చేయడం జరిగిపోయింది. ఈస్కూలు సంపాదనలో డి. ఇ. ఓ. శ్రీ నాగభూషణరావుగారి కృషికూడా ఎక్కువగా వున్నది.

సౌత్‌మోపూరుకైతే కొత్తగా హైస్కూలు వచ్చిందికాని; రాపూరు తాలూకా దాగణం, వెంకటగిరి తాలూకా మోపూరు స్కూళ్లను దవుల్ గ్రేడుచేసి, అంటే దిగజార్చి, అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళుగామార్చి, వాటిని ఆయా సమితులకు అప్పగించారన్నమాట. అంటే వున్న రెండుస్కూళ్ళుపోయి, కొత్తగా ఒక స్కూలు వచ్చి చిన్నమాట. లెక్కచూస్తే ఇది నష్టమేగాని, లాభదాయకమైనది కాదు! —ఒ. బి

ఉలవపాడు టీచర్లు

కొత్తగా అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బత్తుల సుందరరామరెడ్డి పావులారికి దృష్టిలో మొదటి విజయాన్ని పొందారు. మానవతా దృష్టిలో వారు చేసింది మహోన్నతమైన సేవ అనుకోండి!

ప్రభుత్వం వారి పొదుపు చర్యలో భాగంగా బి. డి. ఓ. శ్రీ అభిషేకంగారు ఆగస్టు ఒకటోతేదినుండి ఇంటికిపోవలసిందిగా 38 మంది వుపాధ్యాయులకు శ్రీముఖాలిచ్చారు. అందుపై ఆ అభాగ్యులు తమతమ సర్పంచ్‌లను – గ్రామస్తులను వెంటబెట్టుకొనిపోయి, కొత్తఅధ్యక్షుడు శ్రీ సుందరరామరెడ్డిని కలుసుకొని–నిరుపేద వుపాధ్యాయుల పొట్టకొట్టవద్దని, వారి భార్యాపిల్లలను పస్తు మాడ్చవద్దని, ఆర్పిన దీపాలలో చమురుపోసి వెలిగించవలసిందని ప్రాధేయపడ్డారు. అందుపై శ్రీ సుందరయ్య బి. డి. ఓ. వుత్తరువులను నిలుపుదలచేస్తూ; ఎన్నికానంతరం జరిగినసభలో సర్పంచ్‌ల సహకారంతో బిచ్చమెత్తియైనా విద్యావద్దు లోటుపూడ్చి, వుపాధ్యాయులను కొనసాగించగలనని ప్రకటించారు. సుందరరామరెడ్డి సహృదయతకు, సాహసోపేతమైనచర్యకు అందరూ హర్షధ్వానాలు చేశారు.

ఇదిట్లావుంటే, బి. డి. ఓ. గారు అధ్యక్షుడిచర్యకు ఆగ్రహించి, ఉపాధ్యాయుల జీతాలు నిలిపివేస్తానని, హైదరాబాదుకు వ్రాస్తానని ఇంకా ఏమేమో అంటున్నారని తెలుస్తున్నది. జిల్లాలో ఎక్కడా వుపాధ్యాయులను తీసివేయలేదం, విద్యావద్దులను సర్దుబాటుచేసుకొని ఉలవపాడులోకూడా కోత పెట్టవద్దని జి. ప. ఛైర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, కొండపి సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభిగారలుకూడా బి. డి. ఓ. గారికి సలహాయిచ్చారట. కాని వుపాధ్యాయుల బ్రతుకులు బుగ్గిలుచేయడంలోనే వారికి ఆనందం వున్నట్లుంది! కలెక్టరు, ప్రభుత్వము బి. డి. ఓ. చర్యను సమర్థించరని, వుపాధ్యాయులను కనికరిస్తారని ఆశిస్తాము. —ఒక ఉపాధ్యాయుడు.

' ' '

6 తేది ఉలవపాడు సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం జరిగింది. శ్రీ పి. సి. బి. నరసింహం అధ్యక్షత వహించారు. శ్రీ టి. రామరెడ్డి నివేదిక చదివి ఆమోదం పొందారు.

రాబోవు సంవత్సరానికి బి. నరసింహం అధ్యక్షుడుగ, ఎస్. రాధాకృష్ణరావు ఉపాధ్యక్షుడుగ, డి. రామరెడ్డి కార్యదర్శిగ, ఎం. కోటయ్య సహాయకార్యదర్శిగ, బి. సి. కొండయ్య, పి. సి. బి. నరసింహం, కె. సుబ్బారావు, టి. నర్సురు మూర్తి, సిహెచ్. నారాయణ, సిహెచ్. కోటయ్య, టి. దీనమ్మ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొంటినారు.

సమితిలో 88 మంది టీచర్లను రెట్రెంచిమెంటు ప్రాతిపదికగా వేతనాలు ఆపుతున్నందుకు ఆందోళనచెందుతూ; కనీసం స్థాయిసంఘం ముందు వుంచకుండానే రెట్రెంచిమెంటు ఆర్డర్లువేసిన బి. డి. ఓ. వైఖరిని నిరసిస్తూ, రెట్రెంచిమెంటు రద్దుకు ప్రయత్నించిన అధ్యక్షుడు శ్రీ సుందరరామరెడ్డిని అభినందిస్తూ తీర్మానించారు. మరికొన్నితో క్కెలతో యింకా కొన్ని తీర్మానాలు కూడా చేశారు. — ఒ. బి.



కేరళ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ప్రధానాచార్యుడు డాక్టర్ పి. అబ్రహాం(ఎడమవైపు) లూక్‌హావెన్ నేషనల్ లేబొరేటరీ నుంచి వచ్చిన గ్రేడ్ఫ్ఛాంటియా మొక్కను పరిశీలిస్తున్నారు. ఈ విభాగం రీడర్ డాక్టర్ సి. ఏ. నైనాన్ ఆయన ప్రక్కనున్నారు.

సంక్షిప్తవార్తలు

కొండపి జిల్లాపరిషత్తు హైస్కూలు వుపాధ్యాయులు, విద్యార్థులు బీహారు క్షామనిధికి రూ 145 లు సేకరించి పంపారు. ఈ విషయంలో శ్రీ బి. మల్లికార్జునరావు కృషి అభినందనీయం.

' ' '

దర్శితాలూకా ఇండ్లచెరువు గ్రామాధికారి పేదవిద్యార్థుల సర్టిఫికేట్లకుకూడా చేయిచాపుతాడని ఒకరి పిర్యాదు. ఆయన ఎంత దయార్ద్రహృదయుడోగదా!

' ' '

బిరుపూరు పంచాయతీకున్న స్వీపరు, స్కావెంజరు గ్రామ పారిశుద్ధ్యానికి కాకుండ, అధ్యక్షుని సేద్యానికి వుపయోగపడుతున్నారని, సైడుకాలువలు మురికికూపంగా వున్నవని ఒకరు వ్రాస్తున్నారు. నాయకుల అధికారోత్పత్తినినాదాన్ని ఆ అధ్యక్షుడు అక్షరాలా పాటించదలచి వుంటాడు కాబోలు!

' ' '

బిరుపూరు హైస్కూలు సారస్వతసంఘానికి విద్యాశాఖాధికారి శ్రీ బి. స్వామిదాస్ ప్రారంభోత్సవం జరిపారు. హెడ్మాస్టరు శ్రీ బి. రాజగోపాలరావు ప్రభుత్వ సన్మానాన్నిపొందిన శ్రీ స్వామిదాస్‌ను అభినందిస్తూ మాట్లాడారు. సంగం మాజీ-ప్రస్తుత హెడ్మాస్టర్లు శ్రీ పి. చెన్నారాయుడు, సి. ఎస్. మాధవరావుగారలు కూడా వుపన్యసించారు. శ్రీ ఎస్. ఎ. రహిమాన్ వందనసమర్పణం చేశారు.

' ' '

వరికుంటపాడు హైస్కూలు విద్యార్థి నాయకుడుగ ఎం. ఎల్. ఎన్. ప్రసాద్; విద్యార్థి సంఘాధ్యక్షుడుగ కె. నాగయ్య, కార్యదర్శిగ బి. ఎస్. రంగనాయకులు; టి. గంగయ్య వ్యాయామ కార్యదర్శిగ ఎన్నుకోబడినారు.

' ' '

బాలిరెడ్డిపాలెంకు సాయంకాలంవచ్చే బస్సు మూడునెలలనాడు ఒల్చిపోయిందట. ప్రయాణీకులు ఘోషపెడుతున్నారు.

' ' '

ఉదయగిరిసమితి ప్రాథమికోపాధ్యాయసంఘానికి శ్రీ ఎస్. ఎ. ఖాదరు అధ్వర్యాన జరిగిన ఎన్నికలో; బి. బి. జ్ఞానసుందరం అధ్యక్షుడుగ; వి. రామసుబ్బారెడ్డి, టి. వెంకటేశం, బి. కృష్ణయ్య వుపాధ్యక్షులుగ; టి. వెంకటేశ్వర్లు కార్యదర్శిగ; వై. థియోఫ్లస్, బి. కొండారాం, కె. బ్రహ్మయ్య సహాయకార్యదర్శులుగ: పి. చంద్రయ్య, పి. గౌస్‌మొహిద్దీన్, షేక్‌ఖాదర్‌బాష, బి. చిన్నయ్య, బి. వెంకటసుబ్బయ్య, పి. రహంతుల్లాఖాన్, జి. బి. రంగారెడ్డి, కె. కోటిరెడ్డి, బి. రంగయ్య, ఎస్. మహమ్మదాలి, వి. మరియమ్మ కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడినారు.

సమితిలోని టీచర్లంతా కార్యవర్గంలోనే వున్నట్లున్నారే!

' ' '

అప్పర్‌ప్రయిమరీస్కూలు ఎల్లకాలం పశువులకొట్టంలో వుండవలసిందేనా? దాని గతి అంతేనా?–అంటాడు సర్వేపల్లి వాసి ఒకరు. ఆ గ్రామంలో ధనవంతులు ఎక్కువగావున్నారు కాబోలు!

ఆత్మకూరు బి. డి. ఓ.

గతవారం ఒక బి. డి. ఓ. ను గూర్చి మందిమాట వినబడితే; ఈ వారం ఇంకో బి. డి. ఓ. ను గూర్చి పిర్యాదులు వస్తున్నవి. వాటిని ఏకరువుపెట్టడం ఎందుకుగాని; ఎప్పుడు ఎక్కడ వినిగావున్నా ఇలాంటి పిర్యాదులకు ఆస్కారమివ్వడం ఆయనకుమాత్రం వినివరువు? అయినా గ్రూపు రాజకీయాల్లో ఏ అధికారీ గౌరవంగా బయటపడేరోజులుకావు ఇవి!

నెల్లూరుముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

కవికోకిలగారి వైజ్ఞానిక బహుమతి

ఈ సంవత్సరం కవికోకిల స్వర్గీయ దువ్వూరి రామరెడ్డిగారి వైజ్ఞానిక బహుమానాన్ని ఢిల్లీలో నేషనల్ ఫిజికల్ లేబొరేటరీలో వున్నతోద్యోగంచేస్తూ తెలుగుపత్రికల్లో విరివిగా విజ్ఞానశాస్త్ర విషయంమీద విపులవ్యాసాలు వ్రాస్తున్న డాక్టర్ మహీధర నళినీమోహన్‌గారికి యివ్వమన్నట్లు కవికోకిల కుమారులు శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డిగారు తెలియజేస్తున్నారు.

అర్బన్‌బ్యాంకు

నెల్లూరు అర్బన్‌బ్యాంకుకు లెఫ్ట్-రైటు ఘర్షణతో ప్రత్యేక ప్రాధాన్యంవచ్చింది. అదివారమైనా బ్యాంకు పరిసర ప్రాంతం రోడ్డు సందడిగానే వుండినది. పాపం, ఒక్క నాగిరెడ్డిగారు తప్ప, లెఫ్టువారే వాళ్ళందరూ ఓడిపోయారు. వీరేగాక ఈ ఎన్నికలలో సింహాలు పులులు అయిన శ్రీ కొట్రా అదిశేషయ్యాదులుకూడా గెల్వలేదు.

గెలుపొందినవారు: ఆర్. ఎల్. రెడ్డి (మన మాజీపార్లమెంటు సభ్యుడుకాదు), డి. గురునాథం, కె. బి. రమణయ్య, పి. రాధాకృష్ణారెడ్డి, ఎస్. బి. శర్మ, ఏ. సుబ్బరామయ్య, సి. బి. సుబ్బరామయ్య, బి. సుబ్రహ్మణ్యం, పుట్టా నాగిరెడ్డి.

ఇందులో ఆర్. ఎల్. రెడ్డిగారు అధ్యక్షుడుగా ఎన్నికైనారట. బిల్డింగు సొసైటీలో అనుభవంగల శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అర్బన్‌బ్యాంకునుకూడా చక్కగా పాలించగలడని ఆశించవచ్చు.

సాంబమూర్తిగారి సంగీత భిక్షాటన

మళ్లీ మన హరికథాబ్రహ్మ శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తిగారు సంగీతం పాడుతూ ఫిడేలు, మద్దెల, తాళగాళ్ల సపరివారంగా నెల్లూరు వీధుల్లో ముష్టెత్తుతున్నారు. ముష్టెత్తి అయినా వొకమంచి కార్యం చేయమన్నారు మనపెద్దలు! అట్టి మంచికార్యంచేసేదానికి ముష్టెత్తవల్సి రావడం యీ దేశ దౌర్భాగ్యం.

అమధ్య ఆరునెల్లక్రితం, నెల్లూరులో త్యాగరాజ స్మరణసంగీతోత్సవాలను యేర్పాటుచేసి పత్సంకల్పంతోనే వారి వనకిడిగారు. వీధివీధితిరిగి భిక్షాటనచేసి 5 వేలు కాలోలు వసూలుచేసి సెమ్మంగుడి వంటి గొప్ప సంగీతవిద్వాంసుల్ని పిలిపించి టౌన్‌హాల్లో మూడురోజులపాటు సంగీతోత్సవాలు పెట్టించారు.

వరసగా ఐదునెల్లపాటు వారానికొక్క రోజు వొప్పున నెల్లూరులో వొక్కొక్కవీధి తిరిగి సంగీత భిక్షాటనచేసి వచ్చే జనవరిలో కాబోలు ఇటు దక్షిణాది, అటువుత్తరాది సంగీత విద్వాంసుల్ని రప్పించి భారీఎత్తున సంగీతోత్సవాన్ని నెల్లూరులో జరిపించాలని శ్రీ సాంబమూర్తిగారి సంకల్పం.

ఆయన భిక్షాటనా సంగీతం వింటుంటేనే వళ్లు పులకరిస్తున్నది. చెవుంతుప్ప వదిలిపోతున్నది. అదృశ్యం చూస్తుంటేనే-సంగీతం వొక మహాయోగం వంటిదని అనిపిస్తున్నది. ఆయన సంకల్పబలం అంతటిది! బిచ్చమెత్తి అయినా నెల్లూరులో సంగీతానికి ప్రాణప్రతిష్ఠ చేయాలని సాంబమూర్తిగారి వుద్యమద్యేయం. సాంబమూర్తిగారూ! మీరుచేస్తున్నపని గొప్పది; నిజంగా చాలగొప్పది! మీచేత బిచ్చమెత్తింపచేస్తున్న నెల్లూరు రసికత్వంతమే దౌర్భాగ్యమైంది!

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)